ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

**సోమవారం, సెప్టెంబర్ 01, 2014,**

**ఇరవై ఒకటవ సమావేశము, సంపుటము–2, నంబరు–10,**

**జయనామ సంవత్సరం, భాద్రపదం–10.**

**MONDAY, THE 1ST DAY OF SEPTEMBER, 2014,**

**TWENTY FIRST SESSION, VOLUME - 2, NO.10,**

**10TH BHADRAPADAM, 1936 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
**సోమవారం, సెప్టెంబర్ 01, 2014.**

## అధికార నివేదిక

---

విషయ సూచిక

---


(1) సభా కార్యక్రమం – స్వర్గీయ బాపు మృతిపట్ల సంతాప తీర్మానం

(2) నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు.

(3) అర్జీల సమర్పణ.

(4) నియమము.70, అత్యవసర ప్రజా ప్రాముఖ్యంగల విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చుట – మహిళలపై అత్యాచారాలపై చర్చ.

(5) నియమము.70, అత్యవసర ప్రజా ప్రాముఖ్యంగల విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చుట – తిరుపతిలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని స్విమ్స్‌కు అప్పగించుటపైచర్చ.


---

**ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL**
**MONDAY, THE 1ST DAY OF SEPTEMBER, 2014**

(THE HOUSE ASSEMBLED AT 10.00 A.M.)
(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

## సభా కార్యక్రమం

## స్వర్గీయ బాపు మృతిపట్ల సంతాప తీర్మానం

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (శాసనసభ నియోజకవర్గం) ః అధ్యక్షా, బాపూగారు ప్రసిద్ధిగాంచినటువంటి ఒక రచయిత, చిత్రకారులు, సినీ దర్శకులు, నిర్మాత. వారిగురించి మాట్లాడడానికి అవకాశమివ్వాలని కోరుతున్నాను. సంతాప తీర్మానాలు ప్రతిపాదించాలి.

మిస్టర్ ఛైర్మన్ ః మాట్లాడడమంటే అందరూ మాట్లాడతారు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ఉపాధ్యాయ నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు మరియు చిత్తూరు)ః సంతాప తీర్మానం మాత్రం కౌన్సిల్‌లో ఆమోదించాలని కోరుతున్నాము. తెలుగుభాష చాలా అందమైందనీ మనం అనుకుంటాము. అంత అందమైన భాషకి అంతకంటే అందమైన లిపిని రూపొందించినటువంటి శిల్పి బాపు. ఖచ్చితంగా ఆయనకి నివాళి అర్పించాలి. మీడియా చాలా పెద్ద ఎత్తున బాపూకి నివాళి అర్పించిందని కూడా మనం దృష్టిలో పెట్టుకుంటే దీనిని ప్రవేశపెట్టడం మన ప్రధాన కర్తవ్యంగా భావిస్తున్నాను. ఆ దృష్టిలో కూడా ఆలోచించి మీరు సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతున్నాము.

శ్రీ సి.రామచంద్రయ్య (శాసనసభ నియోజకవర్గం)ః సార్, బాపూగారి గొప్పతనాన్ని గురించి మీరు నాలుగు మాటలు చెప్పండి. తరువాత అజెండా దృష్టిలో పెట్టుకుని నలుగురికి అవకాశమిస్తారా? లేకుంటే మీరే మాట్లాడి క్లోజ్ చేస్తారా అనేది మీరే నిర్ణయించండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః సార్, ఒక్కొక్కసారి ఒక్కో ప్రశ్నని మనం పోస్టుపోన్ చేయడం జరుగుతోంది. అలాగే ఒకే ప్రశ్నమీద చాలాసేపు మాట్లాడుతున్నాము. అయితే బాపూగారు చాలా ముఖ్యమైన వ్యక్తి, అందరి హృదయాలలో నలిచిన వ్యక్తి, చిరంజీవిగా ఉన్నటువంటి వ్యక్తి. కనుక వారిగురించి ఒక్కొక్కరు రెండు నిమిషాలు చెప్తే సరిపోతుంది. ఆయనేమీ రాజకీయ నాయకుడు కాదు. ఆయన గొప్పతనాన్ని గురించి చెప్పడానికి రెండు నిమిషాలు చాలు. ఒక ఏడెనిమిది మందికి అవకాశమిచ్చినా పదిహేను నిముషాలలో అయిపోతుంది. ఒక్క ప్రశ్నని పోస్టుపోన్ చేయండి సార్.

MR CHAIRMAN: But, we will close the Question Hour by 11 a.m.

శ్రీ మహ్మద్ జానీ(శాసనసభ నియోజకవర్గం)ః ఛైర్మన్‌గా మీరు చెప్పండి సరిపోతుంది. క్వశ్చన్ అవర్ పూర్తిగా జరగాలి.

శ్రీ బి.చంగల్ రాయుడు (శాసనసభ నియోజకవర్గం): బాపూ గారికి సంతాపం తెలియజేయాల్సిందే. ఏదో మీరు రెండు, మూడు మాటలు చెప్పండి సార్. ఎంత టైము మీరు బాపూగారికి కేటాయిస్తారో అంత టైము క్వశ్చన్ అవర్‌ని పెంచండి. It is the privilege of the Members.

శ్రీ సి.రామచంద్రయ్య : మిగతా కాల్ అటెన్షన్స్ కానీ, షార్ట్ డిస్కషన్స్ కానీ డిలే చేసుకోవచ్చు కానీ క్వశ్చన్ అవర్ మాత్రం వాయిదా వేయకూడదు. ఎందుకంటే Question hour is such an important thing in House management because that is the period where we can not only make the Government accountable, but also that we can get the maximum information to the public through the Government. చాలా ముఖ్యమైనది క్వశ్చన్ అవర్. ప్రజా విషయాలమీద మంత్రులను కమిట్ చేయించేటటువంటి అవకాశం కూడా ఉంటుంది. కాబట్టి నా అభిప్రాయమేమంటే క్వశ్చన్ అవర్‌ను అప్పటికి క్లోస్ చేస్తే, తరువాతైనా మిగతా ప్రశ్నలను తీసుకోవడం మంచిది. లేదా క్వశ్చన్ అవర్ పూర్తిగా అయిపోయిన తరువాతనే మిగతా బిజినెస్ టేకప్ చేయాలి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అందరూ ఒక పదినిమిషాలే మాట్లాడతారు. తొందరగానే అయిపోతుంది.

మిస్టర్ ఛైర్మన్ : సభ తరఫున నేను మాట్లాడమంటే మాట్లాడతాను. బాపూగారంటే అందరి అభిప్రాయం ఒక్కటే కదా?

శ్రీ బి.చంగల్ రాయుడు : సార్, మీరు మాట్లాడితే అందరూ మాట్లాడినట్లే.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : సార్, సుబ్రహ్మణ్యంగారు చెప్పినట్లు మీడియా కూడా బాపూగారికి చాలా ప్రాముఖ్యాన్నిచ్చింది.

మిస్టర్ ఛైర్మన్ : అందువల్లనే సభ తరఫున సంతాప తీర్మానం ప్రవేశపెట్టి నాలుగు మాటలు చెప్పి క్లోస్ చేస్తే బాగుంటుంది. సభ్యులందరూ మాట్లాడతామంటారు. ఎందుకంటే ప్రసిద్ధమైనంటువంటి వ్యక్తి. అందరికీ కావలసినటువంటి వ్యక్తి.

## సంతాప తీర్మానం

బాపూ ఆకస్మిక మరణం తెలుగుజాతిని విభ్రాంతికి, ఆవేదనకు గురి చేసింది. తెలుగు అక్షరం విలపించింది. తనదైన గీతలతో ప్రాణం పోసిన ముమ్మర గీతా బ్రహ్మ. ప్రతిభావంతుడైన దర్శకుడు. పౌరాణిక చిత్రాలకేగాక సాంఘిక సందేశ చిత్రాలకూ దర్శకత్వం వహించారు. ముళ్ళపూడి రమణగారికి చిరకాల మిత్రులు. వారిద్దరూ కలిసి మద్రాసు కేసరి హైస్కూల్, ట్రిప్లికేన్‌లో చదివి సినిమా రంగమున ప్రవేశించి సినిమాలకే గాక తెలుగుజాతికి ఘనకీర్తిని సాధించారు. వారి మరణానికి ఈ సభ సంతాపం తెలుపుతూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలపడమైనది. వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని ఆ సర్వేశ్వరుడ్ని ప్రార్థిస్తున్నాను.

సభ ఏకగ్రీవంగా ఈ తీర్మానం చేయడమైనది.

(సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది)

ఉ. 10.10 ని

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు.

శ్రీ గంటా శ్రీనివాసరావు ః అధ్యక్షా, ఈ ప్రశ్నకు సమాధానం ఇచ్చేముందు, మీకు చిన్న విన్నపం. ఈ రోజు వరుసగా 4 ప్రశ్నలకు సమాధానం ఇవ్వవలసి ఉంది. ఈ నాలుగు ప్రశ్నలు కూడా ఒకే మంత్రిగారికి సంబంధించినది. ఒకే రోజు 4 ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం కష్టం కాబట్టి దీనికి ఒక ప్రొసిజర్ పెడితే బాగుంటుందేమో ఆలోచించండి.

మిస్టర్ ఛైర్మన్ ః దీనిగురించి ఇంతకు ముందే అధికారులతో మాట్లాడాము. దాన్ని We sort out. ఒకేసారి ఆన్సర్ చేసుకుంటూ పోతారు. మళ్లీ లాస్ట్‌లో ఇస్తే లాస్ట్ వరకు ఉండాలి. మనకు ప్రశ్నలు లిమిటెడ్ గా వచ్చాయి. లాటరీ వేస్తే అలా వచ్చాయి. దానిని sort out చేస్తాము. I can understand the difficulty.

శ్రీ గంటా శ్రీనివాసరావు ః అంటే మినిస్టర్‌కి ప్రశ్నల నంబరు ఎక్కువగా వస్తున్నాయి. అలాగే ఒకే మంత్రికి ఎక్కువగా వస్తున్నాయి. అవి అందరికీ డిస్ట్రిబ్యూట్ అయ్యేలా చూడండి సార్. దాని గురించి కూడా కొంచెం ఆలోచించండి.

శ్రీ సి. రామచంద్రయ్య ః చాంబర్‌లో కూడా ఛైర్మన్ గారి దృష్టికి తీసుకువచ్చాము. ఎక్కువ ప్రశ్నలు వీరిపైన ఉన్నాయి. మిగతా మినిస్టర్స్ మీద ప్రశ్నలు తక్కువగా ఉన్నాయి.

శ్రీ గంటా శ్రీనివాసరావు ః సార్ ప్రతీరోజు అంటే ఇబ్బంది లేదు. కానీ ఒకేరోజు నాలుగు ప్రశ్నలు ఉండేసరికి ఉదయం 7 గంటలకు మీటింగ్ పెట్టుకుంటే 9 గంటలకు అసెంబ్లీకి హాజరులకాలేకపోయాను. ఎన్ని ప్రశ్నలు ఉన్నా ఫరవాలేదు, కానీ రోజుకి రెండు చొప్పున పెట్టుకుంటే వీలుగా ఉంటుంది.

మిస్టర్ ఛైర్మన్ ః ఒకవైపు ఛైర్మన్ గారు వెళ్లి వాళ్లతో మాట్లాడతారు మరోవైపు ఇక్కడకు వచ్చి అడుగుతారు.

శ్రీ విటపు బాలసుబ్రమణ్యం ః శ్రీనివాసరావు గారికి ఎక్కువ ఉండడం కాదు, మిగతా వారికి లేవు. వేరే వారికి కేటాయించుదామన్నా అక్కడ ప్రశ్నలు లేవు.

## పాఠశాల భవనాల నిర్వహణ

ప్రశ్న నెం. 7556 (91)
శ్రీ కలిదిండి రవికిరణ్ వర్మ, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రెగ్యులర్ నిర్వహణ లేని కారణంగా అనేక పాఠశాలల భవనాలు శిధిలావస్థ స్థితిలో ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, వాటి రెగ్యులర్ నిర్వహణ కోసం తీసుకునే చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి గారు (శ్రీ గంటా శ్రీనివాసరావు):

అ) లేదండి. ప్రభుత్వ, మండల పరిషత్తు మరియు జిల్లా పరిషత్తుల ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల క్రింద ఉన్న 40,599 పాఠశాలలకు గాను 202 పాఠశాలలు మాత్రమే శిధిలావస్థ స్థితిలో ఉన్నాయి.

ఆ) 1) ప్రభుత్వ పాఠశాలల భవనాల నిర్వహణ కోసం 2014 – 15 సంవత్సర బడ్జెట్ అంచనాలలో రూ. 1130.43 లక్షల మొత్తాన్ని సమకూర్చడమయింది.

2) ముఖ్యమైన మరమ్మత్తులను చేపట్టడానికి ఆర్ఎంఎస్ఎ క్రింద గ్రాంట్లను సమకూర్చడమయింది.

3) ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలోని భవనాల నిర్వహణ కోసం ప్రతి సంవత్సరం ఒక్కొక్క పాఠశాలకు సర్వశిక్షాఅభియాన్ క్రింద రూ. 10,000 లను కూడా సమకూర్చడమయింది.

శ్రీ కలిదిండి రవికిరణ్ వర్మ (పట్టభద్రుల నియోజకవర్గం, తూర్పు – పశ్చిమ గోదావరి)ః అధ్యక్షా, నేను స్కూల్స్‌ని విజిట్ చేసినప్పుడు సరైన నిర్వహణ లేక, అంటే నేను కేవలం ప్రైమరీ స్కూల్స్ గురించే చెబుతున్నాను. అక్కడే పిల్లిలు కూడా ఎక్కువగా ఇబ్బంది పడేది. 10,15 సంవత్సరాల క్రితం నాటి పాత భవనాలు కూడా సరైన నిర్వహణ లేక, వర్షాకాలంలో ఇబ్బందిగా ఉంటోంది. దానివలన పిల్లల సంఖ్య కూడా తగ్గిపోతోంది. దానివల్ల ఉపాధ్యాయుల సంఖ్య కూడా తగ్గిపోతోంది. దీనివలన ప్రైమరీ స్కూల్స్ విషయంలో ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టినప్పటికీ కూడా, అక్కడ సరైన సదుపాయాలు లేక, పిల్లల్ని ప్రైవేటు స్కూల్స్‌కి పంపించి అక్కడ ఫీజులు కట్టలేక, తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారు. కొత్త భవనాలు బ్రహ్మాండంగా కడుతున్నారు, కానీ ఉన్న భవనాలను సరిగ్గా నిర్వహించి, ఉన్న నిధులు వృధా చేయకుండా ఉండగలిగితే జిల్లా స్థాయిలో మనం ఇంకా మంచి విద్యను వారికి అందించడానికి అవకాశం ఉంటుంది. ధన్యవాదాలు.

శ్రీ కె. ఎస్. లక్ష్మణరావు (ఉపాధ్యాయ నియోజకవర్గం, కృష్ణా మరియు గుంటూరు)ః అధ్యక్షా, జిల్లా పరిషత్తు పాఠశాలలు, జిల్లా పరిషత్తు ఆస్తి. అక్కడ కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న రూమ్స్, కూల్చడానికి అప్లికేషన్ పెట్టుకుంటే అక్కడ ఉన్న హెడ్‌మాస్టర్స్ గాని, స్కూలు యాజమాన్య కమిటి మెంబర్సుగాని సంవత్సరాల తరబడి పర్మిషన్ ఇవ్వడం లేదు. మీద్వారా గౌరవనీయులైన మంత్రిగారిని కోరేదేమిటంటే పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగారితో మాట్లాడి, అలా శిధిలావస్థలో ఉన్న రూమ్స్‌ని వెంటనే కూల్చడానికి ఒక ఉత్తర్వు ఇప్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః చాలా పాఠశాలల్లో మరుగుదొడ్లు లేకపోవడం చాలా ఇబ్బందిగా ఉంటోంది, అబ్బాయిల విషయంలో ఇబ్బంది లేదు కానీ, అమ్మాయిలకు చాలా ఇబ్బందిగా ఉంటోంది. అందుకని చాలా మంది అమ్మాయిలను స్కూళ్లకు పంపించడం లేదు.

మరుగుదొడ్లు లేకపోవడంతో కిడ్నీస్ కి సంబంధించి, యూరిన్ ఇన్‌ఫెక్షన్‌కి సంబంధించిన జబ్బులు వస్తాయని తేలింది. కాబట్టి వాటి గురించి చూడాలి. పాఠశాల గదులకే నిధులు లేవు, ఇంకా మరుగుదొడ్లు ఎలా అన్నట్లుగా మాట్లాడుతున్నారు. భవనాలు శిధిలావస్థలో ఎందుకు ఉంటున్నాయి అనే దానికి కారణం చెబుతాను. పెద్ద పెద్ద మర్రిచెట్లు, వేపచెట్లు గోడల మీద మొలుస్తున్నాయి. అది చిన్న మొక్కైనా, పెద్ద మొక్కైనా ఎవ్వరూ పట్టించుకోరు. పాఠశాల యాజమాన్యం కాని, అధికారులు కాని, గ్రామప్రజలు కాని ఎవ్వరూ పట్టించుకోరు. మన పిల్లలు ఇక్కడ చదువుకుంటున్నారు కాబట్టి వీటిని పీకేద్దాం అని ఎవ్వరూ అనుకోరు. ఆ మొక్కలు మొలవడం వల్ల గోడలకు బీటలు వారి త్వరగా కూలిపోవడానికి అవకాశం ఉంటోంది.

డా. ఎమ్. గేయానంద్ (పట్టభద్రుల నియోజకవర్గం, కడప, అనంతపురం మరియు కర్నూలు) : అధ్యక్షా, అనంతపూర్ లో పెద్దడుగూరు అనే మండలంలో ఒక ఏడాదిన్నర క్రితం భవనం కూలి ఒక బాలుడు చనిపోయాడు. ఆబిల్డింగుని మేము వాడుకోము, దానిని వెంటనే కూల్చివేయండి అని అనుమతి కోరినా కూడా, అనుమతి ఇవ్వలేదు. శ్రీ లక్ష్మణరావు గారు అడిగిన విషయమే నేను కూడా చెప్పదలచుకున్నది. వెంటనే శిధిలావస్థలో ఉన్న వాటిని కూల్చి కొత్తవి కట్టడానికి ప్రభుత్వం ఏర్పాటు చేయాలి.

శ్రీమతి టి. రత్నాబాయి (నామినేటెడ్) : అధ్యక్షా, ట్రైబల్ ఏరియాలోని భవనాలు ప్రారంభ దశలోనే మేము వెళ్లే సరికి లీకేజీలు ఉన్నాయి. 90 శాతం భవనాలు అదే పరిస్థితిలో ఉన్నాయి. దయచేసి మీరు ఒక్కసారి ఒక స్పెషల్‌డ్రైవ్ తీసుకుని, అటువంటి బిల్డింగ్స్‌ని, శిధిలావస్థలో ఉన్న బిల్డింగ్స్‌ని కూల్చడానికి అనుమతి ఇవ్వడం ఒకటి, అందువల్ల పిల్లలు రావడానికి తడిసిపోయి, చాలా ఇబ్బంది పడుతున్నారు. దయచేసి స్పెషల్ డ్రైవ్ తీసుకుని ట్రైబల్ ఏరియాలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి బలశాలి ఇందిర (నామినేటెడ్): అధ్యక్షా, ధవళేశ్వరం గ్రామంలో బాలుర హైస్కూలు ఒకటి చాలా పురాతన భవనంలో ఇప్పటివరకు నడిచింది. అయితే నేను రూ. 80 లక్షలు ఖర్చుపెట్టి ఆ బిల్డింగుని తిరిగి నిర్మించడం జరిగింది. ఆ పాఠశాలలో 5 ఎకరాల ఆటస్థలం ఉంది. దానిలో స్టేడియం కట్టడానికి కూడా మాకు నిధులు మంజూరయ్యాయి. అయితే పాత భవనాలను తొలగించకపోవడం వల్ల స్టేడియం నిర్మాణానికి ఆటంకం ఏర్పడుతోంది. కాబట్టి ఆ పాత భవనాలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని,అదేవిధంగా నిర్వహణ కోసం సంవత్సరానికి రూ. 10,000 ఇస్తున్నారు. కానీ ఆ నిధులు భవనాల నిర్వహణకుగాని, శానిటరీ నిర్వహణకు గాని ఏమాత్రం సరిపోవడం లేదు. అక్కడి విద్యార్థులు, ఉపాధ్యాయులు చాలా ఇబ్బంది పడుతున్నారు. పిల్లలు 100 మంది ఉన్నా రూ. 10,000 ఇస్తున్నారు, 1,000 మంది పిల్లలు ఉన్నా రూ.10,000 ఇస్తున్నారు. అలాగే అక్కడ బాలికల హాస్టల్ కూడా ఉంది. అందులో 1,100 మంది పిల్లలు ఉన్నారు. వారికి కూడా రూ. 10,000 మాత్రమే ఇస్తున్నారు. పిల్లల సంఖ్యకు తగినట్లు ఈ నిధులను పెంచినట్లయితే వారు అక్కడ శానిటరీ నిర్వహణకూడా చేయగలరని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రమణ్యం : అధ్యక్షా, ఈ ప్రశ్న గౌరవనీయులైన మంత్రిగారిది కాదు, ఈ భవనాలన్నీ కూడా మున్సిపాలిటీ ఆధీనంలోనో, లేకపోతే పంచాయితీ రాజ్ ఆధీనంలోనో ఉంటాయి. అది వాళ్ల ఆస్తి. సర్వశిక్షాఅభియాన్, ఆర్.వి. ఎమ్ నుంచి మనం నిర్మిస్తున్నాం కాని,

దానిని నిర్వహించవలసింది, పడగొట్టవలసింది, వాళ్లే. ఈ రెండిటికి సంబంధంలేదు. ఈ మధ్య కాలంలో జిల్లా పరిషత్తులకు, స్కూళ్ల మీద ఎటువంటి అధికారం లేకుండా పోయింది. టెక్నికల్ గా చూస్తే మాత్రం ఏ చిన్న పనిచేయాలన్నా వాళ్ల అనుమతి లేకుండా చేయలేకపోతున్నాం. A kind of co-ordination is required between the two Departments.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారి తరుపున శ్రీ బాల సుబ్రమణ్యంగారే సమాధానం ఇచ్చారు.

శ్రీమతి పమిడి శమంతకమణి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఈ విద్యా విషయంలో జిల్లా పరిషత్తు ఒకప్రక్క, పురపాలక సంఘం ఒకప్రక్క, ప్రభుత్వ పాఠశాలలు మరోప్రక్క ఉన్నాయి. ఈ మూడింటికి అవినాభావ సంబంధం లేకుండా వేటికి వాటికి విడివిడిగా ఉన్నాయి. ముఖ్యంగా అనంతపురం జిల్లా గార్లెదిండి మండలంలో నర్తాడ గ్రామం అనేది ఒక మేజర్ పంచాయితీ. అక్కడ ఒక జిల్లా పరిషత్తు హైస్కూలు ఉంది. ఏకంగా నాలుగు తరగతులు కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయి. అక్కడ ఉన్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అక్కడున్న నాయకులు చాలా సార్లు ప్రభుత్వానికి నివేదికలు సమర్పించారు.

ఉ.10.20

అయినా కూడా ఈరోజుకు కూడా దాని మీద తగు చర్యలు తీసుకోలేదు. దీనికి సంబంధించి ఎవరికి సంబంధం ఉందనే దాని గురించి తెలియని పరిస్థితిలో ఉంది. ఏకంగా ఆరు గదులు కూడా ఒకే రోలో ఉన్నందున చాలా కష్టమవుతుంది. అక్కడ చదువుతున్న విద్యార్థులకు కూడా కష్టంగా ఉంది కాబట్టి దాని మీద తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు : అధ్యక్షా, సభ్యులు చాలా సప్లమెంటరీలు అడిగారు. వాటిల్లో చాలా వరకు న్యాయసమ్మతమైనవే. ముఖ్యంగా, పాఠశాలల్లో టాయ్‌లెట్స్‌కు సంబంధించి రాజకుమారి గారు చెప్పిన విషయం కానివ్వండి, రవి కిరణ్ వర్మ చెప్పిన సలహాలను తప్పకుండా తీసుకుంటాము.

అనంతపూర్ జిల్లాకు సంబంధించి గేయానంద్ గారు, శమంతకమణి గారు చెప్పిన వాటి గురించి నోట్ చేసుకోవడం జరిగింది. వాటి గురించి పరిశీలించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా, లక్ష్మణరావు గారు చెప్పినట్లు.. పాఠశాలల నిర్వహణకు సంబంధించి కో–ఆర్డినేషన్ కోసం పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌తో తప్పనిసరిగా త్వరలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## విశాఖపట్టణంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ

ప్రశ్న నెం. 7296 (92)

సర్వశ్రీ ఎం.వి.ఎస్. శర్మ, బొడ్డు నాగేశ్వర్ రావు, డా. ఎం. గేయానంద్, ఎం.ఎల్.సీలు.,

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి, మాధ్యమిక విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) పిపిపి పద్ధతిలో బిఓటి ప్రాతిపదిక క్రింద విశాఖపట్టణం, జిల్లా కేంద్ర గ్రంథాలయానికి సంబంధించిన స్థలం అభివృద్ధికి ఒప్పందం చేసుకున్నారా?

ఆ) అయితే, స్థలాన్ని విశాఖపట్టణం, జిల్లా గ్రంథాలయ సంస్థకు తిరిగి అప్పగించారా?

ఇ) సదరు స్థలంలో గ్రంథాలయం కొరకు భవనాన్ని నిర్మించడానికి విశాఖపట్టణం జిల్లా గ్రంథాలయ సంస్థ అనుమతిని కోరడమయిందా?

ఈ)అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు) ః

అధ్యక్షా, ఈ ప్రశ్నకు సమాధానం చెప్పేటప్పుడు నాకు కొద్దిగా embarrassing situation ఉంది. ఎందుకంటే, దీనికి సంబంధించి కొద్దిగా background చెప్పాల్సిన అవసరముంది. ఈ గ్రంథాలయానికి సంబంధించి వాస్తవంగా ఒక కంపెనీకి స్థలాన్ని అప్పగించినట్లుగా చెబుతున్నారో ఆ కంపెనీకి నేను గతంలో మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నాను. జనవరి 9, 2011 లో మంత్రిగా బాధ్యతలు చేపట్టడానికి ముందే అంటే వారం రోజులు ముందు ఆ కంపెనీ ఎం.డీగా రాజీనామా చేయడం జరిగినందువల్ల ఆ కంపెనీకి, నాకు ఎటువంటి సంబంధాలు లేదనే విషయాన్ని సభ దృష్టికి తీసుకుస్తూ, ఈ ప్రశ్నకు ఆన్సర్ చేస్తున్నాను.

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) అవునండీ.

ఈ) జిల్లా గ్రంథాలయ సంస్థ యొక్క సర్వ సభ్యుల ఆమోదం పొందిన తర్వాత దాని సొంత నిధులతో జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనాన్ని నిర్మించడానికి అనుమతి కొరకు పౌర గ్రంథాలయాల శాఖ డైరెక్టరుకు విశాఖపట్టణం, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ప్రతిపాదనలను సమర్పించారు. 04-07-2013 తేదీన జరిగిన దాని యొక్క సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్తు ముందు దానిని ఉంచడమయింది. తీర్మానం నెం.3 క్రింద జిల్లా గ్రంథాలయ సంస్థ నిధులలో నుండి జిల్లా కేంద్ర గ్రంథాలయం కొరకు భవనాన్ని నిర్మించాలని తీర్మానించడమయింది.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ (పట్టభద్రుల నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్టణం)ః అధ్యక్షా, ఒప్పందాన్ని రద్దు చేస్తూ నోటీసు ఇచ్చారు. ఆ స్థలాన్ని గ్రంథాలయ సంస్థ తిరిగి handover చేసుకోవడానికి ప్రభుత్వం వైపు నుండి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

రెండవది, సొంత భవనం నిర్మాణం కొరకు గ్రంథాలయ సంస్థ రాష్ట్ర పరిషత్తు తీర్మానించిన దానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వవలసి ఉంటుంది కాబట్టి దానిని ఎప్పుడు ఇస్తారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు : అధ్యక్షా, దీనికి సంబంధించి chronologicalగా చిన్న sequence కూడా చెప్పాలి. వాస్తవంగా, అప్పట్లో ప్రభుత్వం ఒక విధాన పరమైన నిర్ణయాన్ని తీసుకొని విశాఖ పట్టణంలో ఉన్న జిల్లా గ్రంథాలయ సంస్థను బివోటీ పద్దతిన అభివృద్ధి చేయాలని ప్రతిపాదనలను తయారు చేయడం, దానికి INCAP అనే ప్రభుత్వరంగ సంస్థను కన్సల్టెంట్‌గా పెట్టి ప్రొసీజర్ ప్రకారం టెండర్లను పిలిచిన తరువాత దానిని ప్రత్యూషా అనే కంపెనీకి ఇవ్వడం జరిగింది. 24 నెలల్లో భవన నిర్మాణం పూర్తి చేయాలనే నిబంధనను పెట్టి ఆ స్థలాన్ని ఆ కంపెనీకి handover చేయడం జరిగింది. ఆ కంపెనీకి స్థలాన్ని అప్పగించిన తరువాత అంతకు ముందు ఆమోదించబడిన డిజైన్‌ను మారుస్తూ revised planను ప్రభుత్వ ఆమోదం కోసం సమర్పించారు. వాళ్లు ప్రభుత్వానికి రివైజ్డ్ ప్లాన్‌ను సబ్మిట్ చేసిన తరువాత యాక్సెప్ట్ చేయాలా, వద్దా, లేదా పాత డిజైన్ ప్రకారమే కట్టుకోవాలా, వద్దా అనే దానిపై ఒక నిర్ణయాన్ని తీసుకోకుండా 2 సంవత్సరాలుపాటు ప్రభుత్వం దగ్గర పెండింగ్ ఉండి పోయింది. ఈ లోపు స్థానికంగా రెసిస్టెన్స్ రావడం, స్థానికంగా ఒక ఉద్యమాన్ని తీసుకువచ్చే విధంగా మూవ్‌మెంట్ రావడంతో కంపెనీ కూడా follow-up చేయకుండా ఉండడం, చివరిగా రాష్ట్ర విభజన సమయంలో గవర్నర్‌గారి పాలన వచ్చిన సందర్భంగా ఆ ఒప్పందాన్ని రద్దు చేయడం జరిగింది. ఈలోపు జిల్లా గ్రంథాలయ సంస్థకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ఉన్న పరిషత్తు దానిని మేము సొంతగా కట్టుకుంటే బాగుంటుందనే ఒక ప్రతిపాదనను పెట్టడం జరిగినందున వీలైనంత తొందరలోనే ఆ స్థలాన్ని ఆ కంపెనీ నుండి తిరిగి తీసుకోవడం జరుగుతుంది. సంబంధిత మంత్రిగా నా ఉద్దేశ్యం ఏమిటంటే ఆ స్థలం మంచి సెంటర్‌లో ఉంది. జిల్లా గ్రంథాలయ సంస్థకు వి.ఎం.సి నుండి సెస్సు క్రింద కలెక్ట్ చేసిన నిధులు కూడా ఉన్నాయి కాబట్టి ఒక మంచి ultra model సౌకర్యాలతో భవనాన్ని విశాఖ పట్టణం నగరంలో నిర్మించేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్న అతి కొద్ది ప్రాంతీయ గ్రంథాలయాలలో విశాఖ పట్టణంలో ఉన్న ప్రాంతీయ గ్రంథాలయం ఒకటి. దానిని స్థాపించి 30 సంవత్సరాలైనా సొంత భవనం కూడా లేదు. సొంత భవనం కోసం కలెక్టర్ గారికి విన్నవించుకుంటే కలెక్టర్ గారు ఒక స్థలాన్ని ప్రతిపాదించారు. మంత్రిగారు కొద్దిగా శ్రద్ధ తీసుకొని ఆ స్థలం కేటాయింపును కూడా పూర్తి చేసినట్లయితే విశాఖ పట్టణం జిల్లాలో ప్రాంతీయ గ్రంథాలయ భవనం నిర్మాణం కూడా మంత్రి గారి హయాంలో పూర్తయితే చాలా సంతోషిస్తాం.

శ్రీ గంటా శ్రీనివాసరావు : అధ్యక్షా, జిల్లా గ్రంథాలయానికి సంబంధించి దాదాపు 5 వేల గజాలకు పైగా స్థలం ఉంది కాబట్టి ప్రాంతీయ గ్రంథాలయం కోసం వేరే స్థలం అవసరం లేదు. రూ.60 కోట్ల వరకు కార్పొరేషన్‌లో సెస్సు క్రింద నిధులు కూడా ఉన్నాయి. కమీషనర్‌గారిని అడిగితే సెస్సు క్రింద గ్రాంటు ఉంది కాబట్టి ఇద్దామని చెప్పారు. దానిని తీసుకొని ఈ భవన నిర్మాణం పూర్తి చేసుకోవచ్చు. రాష్ట్రం విడిపోయిన తరువాత విశాఖ పట్టణం పెద్ద నగరం కాబట్టి శర్మ గారు చెప్పినట్లు ప్రాంతీయ గ్రంథాలయాన్ని కూడా అక్కడే నిర్మించుకునేందుకు ప్లాన్ చేసుకుందామని తెలియజేస్తున్నాను.

శ్రీ కె.యస్. లక్ష్మణరావు : అధ్యక్షా, హైదరాబాద్‌లోని అఫ్జల్‌గంజ్‌లో ఉన్న గ్రంథాలయం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 23 జిల్లాలకు సెంట్రల్ లైబ్రరీగా ఉంది. రాష్ట్ర విభజన నేపథ్యంలో మన 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్‌కు ఒక సెంట్రల్ లైబ్రరీ అవసరం. గుంటూరులో నూరు సంవత్సరాల చరిత్ర

కలిగిన ప్రాంతీయ గ్రంథాలయముంది. దానికి పెద్ద బిల్డింగు ఉంది. దానిని సెంట్రల్ లైబ్రరీగా చేయడానికి ఆలోచన చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు : అధ్యక్షా, లక్ష్మణరావు గారు చెప్పిన దానికి possibility ఉంటే తప్పకుండా పరిశీలించి అక్కడ సెంట్రల్ లైబ్రరీని ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## విద్యా మండళ్లు

ప్రశ్న నెం. 7279(93)
శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో ఉన్నత విద్యను సమీక్షించడానికి ఉన్నత విద్యా మండలిని నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) ప్రాథమిక, మాధ్యమిక విద్యను సమీక్షించడానికి మాధ్యమిక విద్యామండలిని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా?
ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు) :

అ) అవునండీ.
ఆ) లేదండీ, అటువంటి ప్రతిపాదన ఏదీలేదు.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు (ఉపాధ్యాయ నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్టణం): అధ్యక్షా, ఉన్నత విద్యకు సంబంధించి ఎటువంటి విధానపరమైన మార్పులు తీసుకురావాలన్నా, విశ్వవిద్యాలయాలకు సంబంధించి కాని, ఇంజనీరింగ్ కాలేజీలకు సంబంధించి కాని ఉన్నత విద్యామండలి కొన్ని విధాన పరమైన నిర్ణయాలు తీసుకుంటూ ప్రభుత్వానికి మార్గదర్శకత్వంగా ఉంటుంది. కాని, సెకండరీ ఎడ్యుకేషన్‌లో చూసుకుంటే అటువంటిది ఏదీ లేకపోవడం వల్ల ఉద్యోగులకు, ప్రజలకు కాని చాలా inconvenientగా ఉండడం వల్ల వేలాది బీ.ఈ.డీ కాలేజీలు, డైట్‌లలో లోపాలు ఉండడం వల్ల అనుకున్న క్వాలిటీ రావడం లేదు. టీచర్ల శిక్షణకు సంబంధించి కాని, ఇతర కార్యక్రమాలు కాని, లేకపోతే సిలబస్‌లో ఏమైనా మార్పులు తీసుకురావాలన్నా ఇబ్బందిగా ఉంది కాబట్టి మారుతున్న పరిస్థితుల దృష్ట్యా మంచి కార్యక్రమాలు చేయడం కోసం ఉన్నత విద్యామండలి మాదిరిగానే సెకండరీ ఎడ్యుకేషన్‌లో కూడా పర్యవేక్షించడం కోసం ఒక మండలిని ఏర్పాటు చేసినట్లయితే మంచి ఫలితాలు వస్తాయి కాబట్టి దానిని పరిశీలించవలసిందిగా కోరుతూ, అవకాశం ఉంటే దానిని ఏర్పాటు చేయడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు : అధ్యక్షా, గాదె శ్రీనివాసులు నాయుడు గారు చెప్పిన సలహా అయితే బాగానే ఉంది. కాని, దానిని ఏర్పాటు చేయాలంటే సమస్య ఏమిటంటే.. As per RTE Act ప్రకారం కొన్ని గైడ్‌లైన్స్‌ను, నార్మ్స్‌ను ఫిక్స్ చేశారు. వాటి ప్రకారం మనం State Level Advisory కమిటీ ఒక దానిని constitute చేసుకోవాలని చెప్పారు. దానిలో మంత్రి ఒక మెంబర్‌గాను, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల నుండి, అలాగే Handicapped నుండి కూడా ఒక్కొక్కరి చొప్పున మెంబర్లుగా తీసుకుంటూ ఒక కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. దానితోపాటు మనకు State Commission for Protection of Child Rights (SCPCR) అనే సంస్థ ఉంది. ఇది సభ్యులు చెప్పిన విధంగా అన్ని కవర్ చేసే విధంగా ఉంది. అయినా, ఉన్నత విద్యా మండలి మాదిరిగా సెకండరీ ఎడ్యుకేషన్‌కు సంబంధించి కూడా ఏదైనా మండలి కావాలంటే దానికి తగిన కాంక్రీట్ ప్రతిపాదనలు సమర్పిస్తే దానిపై చర్చించి RTE ప్రకారం permissible అయితే తప్పకుండా ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## గ్రీన్ ఫీల్డ్ పాఠశాలలో అంధ విద్యార్థులను వేధించుట

ప్రశ్న నెం.7373(94)
శ్రీ జూపూడి ప్రభాకర్ రావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన మానవవనరుల అభివృద్ధి, మాధ్యమిక విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) తూర్పు గోదావరి జిల్లాలోని కాకినాడ గ్రామీణ మండలంలోగల అచెంపేట గ్రీన్ ఫీల్డ్ అంధ పాఠశాలలో అంధ విద్యార్థులను క్రూరంగా కొట్టినందుకు కరస్పాండెంట్‌పై, ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకున్నారా?
ఆ) అట్టి అమానుష చర్యలను అరికట్టడానికి తీసుకునే చర్యలేమిటి?
ఇ) అట్టి పాఠశాలలను నిర్వహించడానికి అనుసరించిన విధివిధానాలేమిటి?

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు) :

అ) సంఘటన జరిగిన తరువాత కాకినాడ గ్రామీణ మండల విద్యాశాఖాధికారి, తహసీల్దారు తిమ్మాపురం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదును దాఖలు చేశారు. తిమ్మాపురంలో స్టేషన్ హౌస్ అధికారి కరస్పాండెంట్‌ను, ప్రిన్సిపాల్‌ను నిర్బంధంలోకి తీసుకున్నారు. సిఆర్.పి.సి. 324 సెక్షన్ క్రింద కేసు నెం.77/2014 ద్వారా ఒక కేసును నమోదు చేయడమయింది. కేసు దర్యాప్తులో ఉంది.
ఆ) 01-01-1994 తేదీ గల జి.ఓ.ఎం.ఎస్. నెం.01 లోని నియమం (10)లో గల ఉప-నియమం 10 ప్రకారంగా పాఠశాలలలో విద్యార్థులకు శారీరక శిక్షలను నిషేధించడమయింది.

2009, ఆర్‌టిఇ చట్టంలోని 17వ విభాగం ప్రకారం :

1) ఏ విద్యార్థిని శారీరక శిక్ష లేదా మానసిక వేధింపుకు గురి చేయరాదు.

2) ఉప-విభాగం (1)లోని నిబంధనలను ఎవరైతే ఉల్లంఘిస్తారో అట్టి వ్యక్తికి వర్తించదగు సర్వీసు నియమావళి క్రింద క్రమశిక్షణా చర్యకు అర్హుడవుతాడు.

ఇ) ఇది ఒక అనధికార పాఠశాల, దర్యాప్తు కొనసాగుతున్నది. కాకినాడ, తూర్పు గోదావరి, జిల్లా కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేటు సూచనల ప్రకారం వారికి సమీప పాఠశాలలలో వసతిని కల్పించేంత వరకు విద్యార్థుల సంరక్షణను చేపట్టడానికి ఇద్దరు పాఠశాల సహాయకులను డెప్యూట్ చేస్తూ మధ్యంతర ఏర్పాట్లను చేయడమయింది.

శ్రీ జూపూడి ప్రభాకర రావు (నామినేటెడ్)ః అధ్యక్షా, గ్రీన్‌ఫీల్డ్, కాకినాడలో జరిగిన సంఘటన సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా ఉంది. ఆరోజు అక్కడ జరిగిన ఘటనను ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి టి.వీ ఛానల్స్ ప్రసారం చేయడంకన్నా ముందుగానే సిఎన్‌ఎన్, ఎన్డీటీవీ, బిబీసీ ప్రసారం చేయడం వల్ల ఇది ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. మన దగ్గర రూల్స్ ఉన్నాయి. మంత్రి గారు రూల్సును మొత్తం సెక్షన్లతో సహా చదివారు. సంతోషం. కాని, అనధికారంగా ఈ స్కూల్ ఎలా నడుస్తోంది? నాకున్న సమాచారం ప్రకారం.. గ్రీన్‌ఫీల్డ్ పాఠశాలలో దాదాపు 55 మంది అంధ విద్యార్థులు మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. వీరంతా చూపులేనటువంటి వాళ్లు. Most probably వాళ్ల అనాథలుగా ఉండవచ్చు. ఈ పాఠశాలకు foreign aid కూడా వస్తున్నట్లు కనపడుతోంది. టీ.విలో చూసిన ప్రకారం ఈ పాఠశాల కరెస్పాండెంట్ కూడా blind అని తెలుస్తోంది. కళ్ల అద్దాలు పెట్టుకొని ఉన్నాడు. ఆయనకు సహాయకుడిగా ఉన్నటువంటి శ్రీనివాసరావు అనే వ్యక్తి ఈ పసి పిల్లలను క్రూరంగా ఇక జీవితంలో అల్లరి చేయం అనే విధంగా, అల్లరి చేస్తే తట్టుకోలేనంత విధంగా, క్రూరంగా జంతువులను బాదినట్లు పసిపిల్లలను కొట్టడమనేది చాలా అమానుషం. మంత్రి గారు చెప్పినట్లు.. శిక్ష వేశాం, లేకపోతే సస్పెండ్ చేశాం, వాళ్ల మీద విచారణ జరిపిస్తున్నాం అనే వాటికన్నా ఇది మానవతా హృదయంతో ఆలోచించి మాట్లాడవలసిన పెద్ద సబ్జెక్ట్. మంత్రి గారి సమాధానంలో ఇక్కడ ఆ స్కూల్ ఉన్నట్లుగా కూడా తెలియదని చెప్పడం జరిగింది. దీనికి ఫారిన్ ఏయిడ్ వస్తోంది. అది ఎంత అనే దాని కన్నా, పారిన్ ఏయిడ్ వచ్చే ఒక ఇనిస్టిట్యూషన్ ప్రభుత్వ దృష్టికి రాకుండా ఎలా ఉంటుందనేది ఫండమెంటల్ క్వశ్చన్. ఈ సంఘటన జరిగిన తరువాత అనేక సంఘాలు, ఎన్జీఓలు, స్థానిక రిప్రజెంటేటీవ్స్, ఎం.ఎల్.ఏలు కూడా వెళ్లి చూశారు. వాళ్లంతా అక్కడకు వెళ్లడమనేది చాలా సంతోషం. సంఘటనకు బాధ్యులైన వారిని పోలీస్ స్టేషన్‌కు ఈడ్చారు. మాట్లాడారు. శిక్ష వేస్తారు. అదంతా జరుగుతుంది. కాని, పసి పిల్లల మీద, అంధ విద్యార్థుల మీద ఇటువంటి inhuman attitude ఎవరైతే చూపిస్తున్నారో వాళ్లందరిని చాలా కఠినంగా శిక్షించే విధంగా చర్య తీసుకుంటామని మంత్రి గారి నోటి వెంట రావాలని నేను మీ ద్వారా కోరుతున్నాను. మనం శిక్ష వేయలేము కాని, దీని మీద పెద్ద డిబేట్ జరగాల్సిన అవసరం ఉంది. దీనితోపాటు, మూడవది, అక్కడున్నవంటి పాఠశాలను ప్రభుత్వం వెంటనే handover చేసుకొని ఆ మేనేజ్‌మెంట్‌ను disqualify చేయాల్సిన అవసరం కూడా ఉంది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, ఆ సంఘటన జరిగిన రోజు పేపర్లలోనూ, టి.వీ ఛానల్స్‌లోనూ వచ్చిన సంఘటనను మీరు కూడా చూసే ఉంటారు.

మిస్టర్ ఛైర్మన్ : నేను కూడా టీ.వీలో చూశాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, టీ.వీలోనే కాదు. పత్రికలలో కూడా వచ్చింది. కొట్టడమే కాదు, పిల్లలను విసిరి వేశారు. వారి తలలు పగిలితే ఏమయ్యేది? తగలరాని చోట తగిలితే ఏమయ్యేది? బాదడం చూస్తే చాలా కోపం వచ్చింది. ఎలా అంటే హృదయం ద్రవించుకుపోయే విధంగా సదరు వ్యక్తి మీద కోపం వచ్చింది. అందులో అంధ విద్యార్థులను ఆ విధంగా బాదడమంటే ఎంత సిగ్గు ఉండాలి. అతనిని కూడా బాదాలా లేక ఉరి శిక్ష వేయాలా అన్నంత కోపం వచ్చింది. దీని మీద ప్రజా సంఘాలన్నీ ఆగ్రహాన్ని వ్యక్తం చేశాయి కాబట్టి వెలుగులోకి వచ్చింది. వెలుగులోకి రాని సంఘటనలు అప్పుడప్పుడు జరుగుతున్నాయి. అమెరికాలోని చట్టాల ప్రకారమైతే తల్లిదండ్రులే పిల్లలను కొట్టకూడదు, తిట్టకూడదు. ఇక్కడ మన దేశంలో, మన రాష్ట్రంలో ఈ విధంగా జరుగుతున్నప్పుడు కచ్చితంగా ఆ స్కూల్ యాజమాన్యాన్ని వెంటనే సస్పెండ్ చేసి వారికి కారాగార శిక్ష వేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ఆ బిడ్డలకు వైద్యం జరిగిందా? లేదా? అనేది చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఎందుకంటే.. ఒక్కొక్క విద్యార్థిని 20, 30 సార్లు కొట్టడం వల్ల ఆ పసి పిల్లల ఒళ్లంతా వాతలు తేలిపోయినట్లు మనం టీ.వీలలో చూశాం. వాళ్ల గురించి పట్టించుకున్నారా? లేదా? వారి ఆరోగ్యం ఏమైంది? ఈ అంశాన్ని చాలా సీరియస్‌గా తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : (మంత్రి గారిని ఉద్దేశించి) ఇది జరిగి చాలా రోజులైంది. కేసు ఇంకా దర్యాప్తులో ఉందని అంటున్నారు. అది ఎప్పటికి పూర్తవుతుంది?

శ్రీ గంటా శ్రీనివాసరావు : అధ్యక్షా, సభ్యులు చెప్పినట్లు నిజంగా అది చాలా సీరియస్ ఇష్యూ. అందరూ కూడా బాధ పడినటువంటి సంఘటన అది. అయితే నేను ఇక్కడ చెప్పిన ఆన్సర్‌ను ప్రభాకరరావు గారు వేరే విధంగా అర్థం చేసుకున్నట్లు కనపడుతోంది. ఆ సంఘటన ప్రభుత్వ దృష్టికి రాలేదని చెప్పలేదు. అది unrecongnised పాఠశాల అని మాత్రమే చెప్పడం జరిగింది. అటువంటివి రాష్ట్రంలో ఇంకా చాలా ఉన్నాయి కాబట్టి వాటి మీద కచ్చితంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. నేను చెప్పింది ఏమిటంటే ఆ స్కూల్ ప్రభుత్వం గుర్తించనటువంటి పాఠశాల. ఇంకొక ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఎవరైతే ఈ సంఘటనకు కారకుడయ్యాడో అతను విశాఖ పట్టణంలో ఒక టీచర్‌గా పని చేస్తున్నాడు, అది పెద్ద violation. అక్కడ టీచర్‌గా పనిచేస్తూ ఇక్కడ అంధుల పాఠశాలను రన్ చేస్తున్నాడు. జూపూడి ప్రభాకరరావు గారు చెప్పినట్లుగా ఇది అందరిని బాధ కలిగించే అంశం కాబట్టి ఏదైనా చేస్తే బాగుంటుందని అన్నారు. ప్రభుత్వ చట్టాలకు లోబడి మనం ఏ చర్యను అయినా తీసుకోవాల్సి ఉంటుంది. ఆ సంఘటన జరిగిన వెంటనే కలెక్టర్ గారి చేత దర్యాప్తు చేయించాం. వారు దర్యాప్తు చేసి అతనిని కస్టడీలోకి తీసుకున్నారు.

తరువాత పిల్లలకు సంబంధించి ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రక్కనున్న స్కూళ్ళల్లో 10 మంది చొప్పున పెట్టడం జరిగింది. పిల్లలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నాం. కాని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ఏమి చేద్దామనే దాని మీద సభ్యులు కూడా ఏవైనా సలహాలు ఇస్తే వాటిని అమలు పరచడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎందుకంటే మనకు ఒక చట్టం ఉంది. కొట్టినటువంటి వాళ్లను మనం తిరిగి కొట్టలేము. వెంటనే సదరు వ్యక్తి మీద చర్య తీసుకున్నారు, అరెస్ట్ చేశారు. తరువాత కోర్టు మరల బెయిల్ ఇచ్చింది, అదీ పరిస్థితి.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, అతను విశాఖలో పని చేస్తున్న చోట కూడా సస్పెండ్ చేశారు. కాని, అతను టీచర్‌గా పని చేయకూడదు.

శ్రీ గంటా శ్రీనివాసరావు : సస్పెండ్ చేయడం జరిగింది.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, సస్పెండ్ చేయడం కాదు కావలసింది. సస్పెండ్ పీరియడ్‌కు కూడా అతను మరల జీతం తీసుకుంటాడు.

మిస్టర్ ఛైర్మన్ : పెండింగ్ ఫైనల్ Enquiry అని అంటున్నారు . అందుకే దానిని స్పీడ్ అప్ చేయమని అండటున్నాం.

శ్రీ సి. రామచంద్రయ్య : దానికి చాలా ప్రొసీజర్ ఉంటుంది. అటువంటి వాళ్లను ఏమి చేయాలంటే, మన చట్టాలు సరిపోవు. They should be hanged in the nearest lamp post, అది ప్రజలు చేయాలి.

శ్రీ గంటా శ్రీనివాసరావు: దానికి సమాజం ఒప్పుకుంటుందా? హ్యూమన్ రైట్స్ అంటారు. ప్రజా సంఘాలు అంటారు.

శ్రీ సి. రామచంద్రయ్య : లేకపోతే ఎవరో ఒకరిని ఇన్‌ఫ్లూయన్స్ చేసి బయటకు వస్తారు. మనలాంటి రాజకీయవేత్తలు అక్కడా ఉంటారు, ఇక్కడా ఉంటారు, Influence చేస్తారు. He will go scot free. అతను ఒక శాడిస్టు మాదిరిగా బిహేవ్ చేశాడు.

మిస్టర్ ఛైర్మన్ : ఒక దానికి ఒకటి లింక్ అయితేనే సమాజం అవుతుంది. one sided గా పోకుండా బ్యాలెన్డ్‌గా మంత్రి గారు చెప్పారు.

శ్రీ జూపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడుతూ, అతనికి కోర్టు బెయిల్ ఇచ్చిందని చెప్పారు. ఒకవేళ ప్రభుత్వం వైపు నుండి లాయర్ గట్టిగా ఉన్నట్లయితే, how he will get bail ?

శ్రీ గంటా శ్రీనివాసరావు: అధ్యక్షా, బెయిల్‌కు, గవర్నమెంట్‌కు సంబంధం లేదు. న్యాయవ్యవస్థ ప్రత్యేకంగా ఉంటుంది.

## కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ

ప్రశ్న నెం.7325 (95)
సర్వశ్రీ ఆదిరెడ్డి అప్పారావు, రుద్రరాజు పద్మరాజు, బొడ్డు నాగేశ్వరరావు, ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉదోగుల జిల్లా, శాఖ వారీ వివరాలేమిటి?

ఆ) కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసులను ఎప్పటిలోగా క్రమబద్ధీకరించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఇ) అయితే, ఆ విషయాన్ని ఎప్పటిలోగా చేపట్టడమవుతుంది?

గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు):

అ) జాబితాను సభా సమక్షంలో ఉంచడమయింది. మెంబర్స్ కూడా సర్క్యులేట్ అవుతోంది.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

## ప్రభుత్వంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల శాఖ వారీ వివరాలు

| వరుస సంఖ్య | శాఖ | మొత్తం |
|---|---|---|
| 1. | వ్యవసాయ, సహకార, సచివాలయం శాఖ | 5 |
| 2. | వ్యవసాయం శాఖ, హెచ్ఓడి | 56 |
| 3. | ఉద్యానవనాలు, హెచ్ఓడి | 1 |
| 4. | పశు సంవర్ధక, హెచ్ఓడి | 18 |
| 5. | వెనుకబడిన తరగతుల సంక్షేమం, హెచ్ఓడి | 2 |
| 6. | అటవీశాఖ ముఖ్య ప్రధాన సంరక్షణాధికారి, హెచ్ఓడి | 70 |
| 7. | సాంకేతిక విద్య, హెచ్ఓడి | 412 |
| 8. | కళాశాల విద్య, హెచ్ఓడి | 667 |
| 9. | ఇంటర్మీడియట్ విద్య, హెచ్ఓడి | 5757 |
| 10. | సెకండరీ విద్య, సచివాలయం శాఖ | 20 |
| 11. | పాఠశాల విద్య, హెచ్ఓడి | 714 |
| 12. | వయోజన విద్య, హెచ్ఓడి | 1 |
| 13. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారు వివాదాల పరిష్కార కమీషన్ | 39 |
| 14. | ప్రధాన పరిపాలన, సచివాలయం శాఖ | 3 |
| 15. | సమాచార, పౌర సంబంధాలు, హెచ్ఓడి | 1 |
| 16. | ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ, సచివాలయం శాఖ | 185 |
| 17. | వైద్య విద్యా శాఖ డైరెక్టరు, హెచ్ఓడి | 155 |
| 18. | ప్రజా ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టరు, హెచ్ఓడి | 2,473 |
| 19. | ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్, హెచ్ఓడి | 228 |
| 20. | ఆయుర్వేద, యోగ, యునాని, సిద్ధ, హోమియోపతి (ఎవైయుఎస్‌హెచ్) శాఖ, హెచ్ఓడి | 51 |
| 21. | పోలీసు డైరెక్టరు జనరల్, ఇన్‌స్పెక్టరు జనరల్, హెచ్ఓడి | 96 |
| 22. | జైళ్ళ డైరెక్టర్ జనరల్. ఇన్‌స్పెక్టరు జనరల్, హెచ్ఓడి | 1 |
| 23. | భూగర్భ జలాల శాఖ డైరెక్టరు, హెచ్ఓడి | 5 |
| 24. | ఇంజనీరింగ్-ఇన్-చీఫ్ (పరిపాలన), హెచ్ఓడి | 15 |

| | | |
|---|---|---|
| 25. | ఇంజనీరింగ్-ఇన్-చీఫ్, భారీ సాగునీరు, వరద నియంత్రణ మరియు మురుగుకాలవ శాఖ, హెచ్ఓడి | 2 |
| 26. | చీఫ్ ఇంజనీర్, చిన్నతరహా సాగునీరు, హెచ్ఓడి | 9 |
| 27. | చేనేత, జౌళి శాఖ, హెచ్ఓడి | 4 |
| 28. | ఉపాధి కల్పన, శిక్షణ, హెచ్ఓడి | 445 |
| 29. | భీమా వైద్య సేవలు, హెచ్ఓడి | 5 |
| 30. | హైకోర్టు రిజిస్ట్రార్ | 18 |
| 31. | ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడమీ | 1 |
| 32. | పురపాలన, హెచ్ఓడి 732 | |
| 33. | అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం, హెచ్ఓడి | 3 |
| 34. | వర్క్స్ అకౌంట్ల డైరెక్టరు, హెచ్ఓడి | 2 |
| 35. | పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, సచివాలయం శాఖ | 7 |
| 36. | పంచాయతీరాజ్, హెచ్ఓడి | 823 |
| 37. | ఇంజనీరింగ్-ఇన్-చీఫ్ (సాధారణ & పంచాయతీరాజ్) | 52 |
| 38. | చీఫ్ ఇంజనీర్, గ్రామీణ నీటి సరఫరా | 107 |
| 39. | ఎపిఎఆర్డి | 1 |
| 40. | భూపరిపాలన, హెచ్ఓడి | 1 |
| 41. | ఆబ్కారీ, హెచ్ఓడి | 1 |
| 42. | దేవాదాయం, హెచ్ఓడి | 8 |
| 43. | సాంఘిక సంక్షేమం, హెచ్ఓడి | 9 |
| 44. | గిరిజన సంక్షేమం, హెచ్ఓడి | 132 |
| 45. | మహిళాభ్యుదయ, శిశు సంక్షేమం, హెచ్ఓడి | 319 |
| 46. | బాల నేరస్తుల సంక్షేమం, హెచ్ఓడి | 5 |
| 47. | సాంస్కృతిక వ్యవహారాలు | 10 |
| | మొత్తం ఉద్యోగుల సంఖ్య | 13,671 |

..3

-3-

ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల జిల్లా వారీ వివరాలు

| వరుస సంఖ్య | జిల్లా | కాంట్రాక్టు పై పనిచేస్తున్న ఉద్యోగుల సంఖ్య |
|---|---|---|
| 1. | శ్రీకాకుళం | 1321 |
| 2. | విజయనగరం | 762 |
| 3. | విశాఖపట్టణం | 631 |
| 4. | తూర్పు గోదావరి | 1012 |
| 5. | పశ్చిమ గోదావరి | 1297 |
| 6. | కృష్ణ | 442 |
| 7. | గుంటూరు | 803 |
| 8. | ప్రకాశం | 1043 |
| 9. | నెల్లూరు | 555 |
| 10. | చిత్తూరు | 1925 |
| 11. | వైఎస్ఆర్ కడప | 949 |
| 12. | అనంతపురము | 1613 |
| 13. | కర్నూలు | 1318 |
| | మొత్తం | 13,671 |

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, క్రమబద్ధీకరణ విషయంలో ఎటువంటి ప్రతిపాదనలు లేవని మంత్రి గారు చెప్పడం జరిగింది. అయితే, క్రమబద్ధీకరణను చేపట్టకపోవడం వల్ల కొన్ని డిపార్ట్మెంట్లలో చాలా దారుణమైన పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది. ముఖ్యంగా, విద్యా సంస్థలకు సంబంధించి ఏయిడెడ్ కాలేజీల్లో పనిచేస్తున్న లెక్చరర్ పదవీ విరమణ చేస్తున్నప్పుడు వారి స్థానంలో కాంట్రాక్టు పద్ధతిలో మరొక లెక్చరర్‌ను నియమించుకోవడం వల్ల, కాలేజీ యాజమాన్యాలు సరైన జీతాలు ఇవ్వలేకపోవడం వల్ల నాణ్యమైన విద్యను అందించలేకపోవడంతో కళాశాలలు దీనావస్థకు రావడమనేది జరుగుతోంది.

ఉ.10.40

అధ్యక్షా, ముఖ్యంగా రాజమండ్రిలో 1931 లో ఆంధ్రా యువతీ సంస్కృత కళాశాల పేరుతో 5 సంవత్సరాల బిఏ ఓరియంటల్ ల్యాంగ్వేజీ సిలబస్‌తో కళాశాల నడుస్తోంది. ఇక్కడ తెలుగు, సంస్కృతం బోధించడంతోబాటు, ఒకటి నుండి పదవ తరగతి వరకు క్లాసులు నడుపుతున్నారు. నాటి నుండి నేటి వరకు సుమారు ఆరేడు వందల మంది విద్యార్థులతో ఆ కాలేజీ నడుస్తోంటే, గతంలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కి ప్రభుత్వం జీతాలు చెల్లించేది. ఈనాడు గ్రాంట్ ఇన్ ఎయిడ్ లేక, సిబ్బందిని కాంట్రాక్టు పద్ధతిలో తీసుకుంటున్నారు. అలాగే, ఈ కళాశాలకు ఎటువంటి ఆస్తులు గాని, నిధులు గానీ లేవు. ఫక్తు దాతలిచ్చినటువంటి డబ్బులతోనే ఇన్నాళ్లూ నడిచింది. అటువంటి కళాశాల నుంచి అష్టావధానం, శతావధానం, గంటావధానం చేసేటటువంటి అనేక మంది కవులు కూడా బయటకు వచ్చారు.

శ్రీ గంటా శ్రీనివాసరావుః అష్టావధానం, శతావధానం గురించి విన్నాం. గంటావధానం కూడా ఉందా?

శ్రీ ఆదిరెడ్డి అప్పారావుః మీ పేరుతో ఉంది. అందువల్ల ఇటువంటి కవులు ఆ కళాశాల నుండి వచ్చిన ఘనత దానికుంది. ఈ రోజున అక్కడి హాస్టల్‌లో సుమారు 200 మంది ఉన్నారు. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలను కలిపితే ఫక్తు మహిళల కోసం పెట్టిన 5 సంవత్సరాల ల్యాంగ్వేజీ ఓరియంటల్ కళాశాల ఇది. మహిళల కోసమే ఏర్పాటైన ఓరియంటల్ ల్యాంగ్వేజీ కళాశాల ఇదొక్కటే. అలాగే, ఇటువంటి కళాశాలలు ఈ 5 జిల్లాల్లో కలిపి సుమారు 6 వరకు ఉన్నాయి. అయితే, ప్రస్తుతం అవి చాలా దీనమైన పరిస్థితుల్లో ఉన్నాయి.

శ్రీ గంటా శ్రీనివాసరావుః ఇవన్నీ గవర్నమెంటు కళాశాలలా?

శ్రీ ఆదిరెడ్డి అప్పారావుః కాదండీ. ఇవన్నీ గవర్నమెంట్ ఎయిడెడ్ కళాశాలలు. అయితే, రోశయ్య గారు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు, టిటిదే ద్వారా రెండు సంవత్సరాలు ఆ కళాశాలకు ఫీడింగ్ ఇచ్చారు. ఇప్పుడు అక్కడి పిల్లలకు భోజనాలు పెట్టడానికి గానీ, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి జీతాలివ్వడానికి కూడా డబ్బుల్లేక చాలా దీనావస్థలో ఆ కాలేజీ నడవలేకపోతోంది. అలాంటి దశలో ఫైనాన్స్ మినిస్టర్ రోశయ్య గారు రెండు సంవత్సరాలు ఏదైతే టిటిడి ద్వారా సాయం అందించారో, అలాగే సాయమందించడానికి ఏమన్నా అవకాశముంటుందా? అసలు ఇలాంటి కాలేజీలకు జీ.ఓ.నెం.35 వల్లనే ఈ దుస్థితి వచ్చింది.

అధ్యక్షా, వీరేశలింగం పంతులు గారి చేత స్థాపించబడిన హితకారిణీ సమాజం పరిధిలో 5 కళాశాలలున్నాయి. అవి కూడా ఎయిడ్ లేక, ఈ కాంట్రాక్టు స్టాఫ్ సరిగ్గా పని చేయక, ఉమెన్స్ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, ఎస్‌కెబిటి డిగ్రీ కాలేజీ, జూనియర్ కాలేజీ ఇలా రెండూ ఉన్నాయి. ఆ రోజు ఆ మహానుభావుడు, సంఘసంస్కర్త అయిన వీరేశలింగం పంతులు గారు స్థాపించినటువంటి కళాశాలలన్నీ ఇవాళ నిరాదారణకు గురై, అక్కడి హైస్కూల్లో గానీ, కళాశాలలో గానీ సీట్లు అడిగే వాళ్లు కూడా లేక మొత్తం భవనాలన్నీ అలాగే పడున్నాయి. ఈ జీఓ నెం.35 ద్వారా ఎవరైతే రిటైరయ్యారో

వాళ్ల స్థానంలో కాంట్రాక్టు లెక్చరర్లనో, ఎవరెవర్నో నియమించుకోవడం వల్ల వచ్చిన దౌర్భాగ్యం ఇదంతా. కాబట్టి, దీనిపై పునరాలోచన చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బొడ్డు నాగేశ్వర రావు (పట్టభద్రుల నియోజకవర్గం, కృష్ణా మరియు గుంటూరు)ః అధ్యక్షా, ఈ కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించి గతంలోనే మంత్రి గారు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, 33,000 మంది కాంట్రాక్టు ఉద్యోగులు వివిధ శాఖల్లో ఉన్నారని చెప్పారు. ఈ రోజు వరకు 13,671 మంది పనిచేస్తున్నారన్నారు. అంటే ఈ రెండు నెలల వ్యవధిలో వాళ్లనేమన్నా ఉద్యోగాల్లో నుండి తీసేశారా? లేక ఉన్నారా? ఈ లెక్క కరెక్టు కాదనేది మా అభిప్రాయం.

అలాగే, రెండవది కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించి ప్రభుత్వం దశలవారీగా వారిని కూడా క్రమబద్ధీకరిస్తామని చెప్పింది. ఆ విషయాన్ని ఇంతకుముందు మండలిలో ఒక ప్రశ్నకిచ్చిన సమాధానంలో మంత్రి గారే చెప్పారు. కానీ, ప్రస్తుతం ఆ రకమైన ఆలోచన లేదండీ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని చెప్పి సమాధానమివ్వడం మాత్రం శోచనీయం. ఇది చాలా దారుణం. ఇలా ఒక ప్రశ్నకే రెండు, మూడు రకాల సమాధానాలివ్వడం కరెక్టు కాదని నా అభిప్రాయం.

శ్రీ రుద్రరాజు పద్మరాజు (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, రాష్ట్రంలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న అనేకమంది ఉద్యోగులు చాలా దయనీయమైన పరిస్థితిలో ఉన్నారు. వారు కాంట్రాక్టు లెక్చరర్లు కావొచ్చు, డిపార్టుమెంట్లలో పని చేస్తున్న వారు కావొచ్చు. గౌరవ ఆర్థిక శాఖామాత్యులు వారిచ్చిన స్టేట్‌మెంట్లోని ఫిగర్స్ ప్రకారం చూస్తే, 13671 మంది కాంట్రాక్టు ఉద్యోగులున్నారని చెప్పారు. కానీ, ఈ మధ్యనే కార్మిక శాఖామంత్రి గారు సభలో ఉన్నప్పుడు మూడు, నాలుగు రోజుల ముందు సభలో ఒక సున్నితమైన చర్చ జరిగింది. Why this discrepancy between the two Departments? Which is correct? కాంట్రాక్టు ఉద్యోగులను ఎప్పుడు పర్మినెంట్ చేస్తారన్న దానికి సమాధానం రాలేదు. అనేక సందర్భాల్లో ప్రభుత్వం వారు కాంట్రాక్టు లెక్చరర్లను కూడా వీలైనంత వరకు క్రమబద్ధీకరిస్తామని చెప్పడం జరిగింది. దయచేసి, వారిని కూడా మంచి మనస్సుతో రెగ్యులరైజ్ చేయాలని తమ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ వై. శ్రీనివాసులు రెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు మరియు చిత్తూరు)ః అధ్యక్షా, ఆర్థిక శాఖామంత్రి గారు ప్రకటించిన ఫిగర్ కూడా చాలా తక్కువ. వాస్తవంగా లక్షల సంఖ్యలో కాంట్రాక్టు ఉద్యోగులు పని చేస్తున్నారు. చాలా డిపార్టుమెంట్లు ఇందులో పేర్కొనకుండా, కొన్ని శాఖల వివరాలను పొందుపరిచారు. ఈ అంశాన్ని తెలుగుదేశం పార్టీ ఎలక్షన్ మ్యానిఫెస్టోలో ప్రధాన అజెండాగా రూపొందించడం జరిగింది. కాబట్టి, ఖచ్చితంగా మళ్లీ ఈ కాంట్రాక్టు ఉద్యోగుల సంఖ్యను డిపార్టుమెంట్ల వారీగా వెరిఫై చేయాలి. వారందరూ కూడా 10,15 సంవత్సరాల పాటు డిపార్టుమెంటుకు సేవ చేశారు. కాబట్టి, వారందర్నీ కూడా రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరం ఖచ్చితంగా ఉందని మీ ద్వారా మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ సి.రామచంద్రయ్యః అధ్యక్షా, డేటా ఏదన్నా అడిగినప్పుడు, మినిస్టర్లు ప్రజెంట్ చేస్తారు. ఆఫీసర్లు ఇన్ఫర్మేషన్ ప్రొక్యూర్ చేసి సమాధానాన్ని తయారు చేస్తారు. But, ultimately it will be authenticated by the Minister and the Minister concerned is responsible to this House. ఈ మధ్య ఇదొక్కటే కాదు. మరో విషయాన్ని కూడా నేను ఫైనాన్స్ మినిస్టర్ గారి దృష్టికి

తేదల్చుకున్నాను. బడ్జెట్ ప్రజెంటేషన్‌లో ఉండే డేటా, మీరు సబ్మిట్ చేసిన ఎకనామిక్ సర్వేలో ఉండే డేటాకు పొంతన లేదు. మొత్తం కూడికలు, తీసివేతలు చేసి, ప్రతి డిపార్టుమెంటు నుండి ఇన్ఫర్మేషన్ కలెక్ట్ చేసి చెప్పే పరిస్థితి మంత్రులకు ఉండదు. I know that. But, ultimately you will be held responsible. ఇందుకింత callous attitude డిపార్టుమెంట్లలో ఉంది? మీరు ఈ విషయాలన్నీ కొద్దిగా సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరముంది. ఎందుకంటే, దానిపైనే మంత్రిగారి నిర్ణయాలు ఆధారపడి ఉంటాయి. రాంగ్ డేటా ఉన్నప్పుడు, రాంగ్ డెసిషన్స్ జరుగుతాయి. రెండవదేమంటే – ఇది ఒక క్రానిక్ సమస్య. చాలా ప్రభుత్వాలు ఎదుర్కొంటున్న సమస్య. ప్రభుత్వ ఆలోచన దీనిపైన ఏమిటి? ఏదన్నా ఒక పాలసీ అడాప్ట్ చేయబోతున్నారా? Government constraints are there. నేను కాదనడం లేదు. ఎడ్యుకేషన్ మినిస్టర్ గారు కూడా పక్కనే ఉన్నారు. 50 శాతానికి పైగా ఆయన డిపార్టుమెంట్లోనే ఈ కాంట్రాక్టు ఉద్యోగులు ఉంటారు. కాబట్టి, మీ ఆలోచన విధానం ఏమిటనేది కూడా హౌస్‌లో చెబితే బాగుంటుంది.

ఉ.10.50

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు (శాసనసభ నియోజకవర్గం): వివిధ శాఖల మంత్రులు మాట్లాడిన ప్రతిసారి కాంట్రాక్టు ఉద్యోగులయొక్క సంఖ్యలో తేడా రావడమనేది యాదృచ్ఛికమా లేక ఈ విషయంలో సీరియస్‌నెస్ లేకపోవడమా అనేది చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. శాశ్వతమైనటువంటి పనిస్వభావం కలిగిన చోట శాశ్వతమైన ఉద్యోగులతో పనిచేయించుకోవడమనేది భారతదేశ లేబర్ పాలసీలోని ప్రాథమిక సూత్రం. దానిని గౌరవిస్తామని తెలుగుదేశం పార్టీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పింది. దానిని ఉల్లంఘించదలచారా అని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. సుధాకర బాబు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, గతంలో ఇదే సభలో ఈ చర్చ వచ్చింది. నేను కర్నూలు వెళ్లినప్పుడు గృహనిర్మాణ శాఖలో పనిచేసే ఉద్యోగులు వచ్చి నన్ను కలిసి 60 శాతం మందిని ఉద్యోగులను తీసివేయమని, 40 శాతంమందిని మాత్రమే పెట్టుకోవాలని ఆర్డర్స్ వచ్చాయని చెప్పారు. కాబట్టి, ఆ విధంగా ఆర్డర్స్ ఇచ్చి అందరినీ ఇబ్బంది పెట్టవద్దని కోరుతున్నాను. అందరినీ క్రమబద్ధీకరిస్తామని ఇదే కౌన్సిల్‌లో చెప్పారు. దయచేసి వారిని తీసివేయకుండా ప్రభుత్వం ఇచ్చినమాట ప్రకారం అందరినీ క్రమబద్ధీకరించవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పటికీ 12మంది మాట్లాడారు. రామచంద్రయ్యగారు ఈ పాయింట్‌ని నోట్ చేసుకోండి. ఇంతమందిని అలౌ చేయాలంటే ఎలా?

శ్రీమతి అంగూరి లక్ష్మీ శివకుమారి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, అడిగినప్రశ్నకు గౌరవ మంత్రివర్యులు కొన్ని వివరాలు అందించారు. ఈ రాష్ట్రంలో చాలాకాలంనుండి ఐకెపి ఉద్యోగులు అన్ని పనులలోనూ నిమగ్నులై అన్ని పనులు చేస్తున్నారు. రాష్ట్రం మొత్తంమీద కేవలం నాలుగువేల మంది మాత్రమే ఉన్న ఐకెపి ఉద్యోగుల గురించి ఈ సమాధానంలో లేనే లేదు. ఇది చాలా బాధాకరమైన విషయం. వారి గురించి ఆలోచించవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. బచల పుల్లయ్య (ఉపాధ్యాయ నియోజకవర్గం, కడప, అనంతపురం మరియు కర్నూలు) ః అధ్యక్షా, దాదాపు 10, 11, 12సంవత్సరాలుగా ఒక విద్యాశాఖలోనే కాకుండా అనేక శాఖలలో కాంట్రాక్టు పద్ధతిలో అనేకమంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. మానిఫెస్టోలో కూడా వారిని రెగ్యులరైజ్ చేస్తామని చెప్పడం జరిగింది. వారిని రెగ్యులరైజ్ చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని తమద్వారా మంత్రిగారిని నేను కోరుతున్నాను. అదే విధంగా తెలంగాణా రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగస్తులందరినీ కూడా రెగ్యులరైజ్ చేస్తామని మాటివ్వడం, ప్రొసీజర్ కూడా మొదలయిందని చెప్పడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకుని ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించే విషయంలో త్వరగా ఒక నిర్ణయం తీసుకోవాలని మంత్రిగారిని నేను కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, శ్రీ ఆదిరెడ్డి అప్పారావుగారు మొదలుపెట్టిన అవధానంలో తరువాత సభ్యులు చాలా ప్రశ్నలు వేయడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్ ః నాకు తెలిసి అష్టావధానం, శతావధానం, సహస్రావధానం ఉన్నాయి. ఇప్పుడు ఇది గంటావధానం అయింది.

శ్రీ సి. రామచంద్రయ్య ః మొదటి నాలుగు ప్రశ్నలు గంటావధానమే కదా సార్.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః అయితే, ఇందులో అప్రస్తుత ప్రసంగం ఏమీ లేదండీ.

శ్రీ యనమల రామకృష్ణుడుః శ్రీ సి. రామచంద్రయ్యగారు ఈ సమస్యని ఆర్థికశాఖామంత్రి గారు పరిష్కరించాలని అన్నారు. రెండునెలల క్రితం వరకూ బహుశః ఆర్థికశాఖామంత్రిగారి పక్కనే రామచంద్రయ్యగారు కూర్చునేవారు. అప్పుడే చేసి ఉండవలసింది, బర్డెన్ అంతా నా మీద పెట్టారు.

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా, మంత్రిగారు నేను చెప్పినదానిని పొరపాటుగా అర్థం చేసుకున్నారేమో. ఇది chronic problem. చాలా ప్రభుత్వాలు ఎదుర్కొన్నాయి. ప్రస్తుత ప్రభుత్వ ఆలోచన ఏమిటని అడిగాను. The Government should stop this type of searching the scapegoats. ఏ మంత్రిగారు మాట్లాడినా గత ప్రభుత్వం అని మొదలుపెడతారు. ఆ ప్రభుత్వం ఫెయిల్ అయింది కాబట్టే మేము ఇక్కడ కూర్చున్నాము, తెలుగుదేశం పార్టీ అటువైపు కూర్చుంది. వారు ఇటు వస్తామంటే రమ్మనండి అధ్యక్షా. మాకేమీ అభ్యంతరం లేదు. With due respect to the Finance Minister, in the process of searching scapegoats, you are making the people sacrificial goats. Don't commit that mistake.

SRI YANAMALA RAMAKRISHNUDU: We are not making the previous Governments scapegoats. I will answer. వాళ్ల బాధ్యత చేయలేకపోయారు కాబట్టే, మేము అధికారంలోకి వచ్చాము. మేము చేసి చూపిస్తాము. We will be permanently in the Government. అందులో ఏమీ సందేహం లేదు. కాంట్రాక్టు ఉద్యోగులు వేరు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు వేరు. నాకు గుర్తున్నంతవరకూ క్రిందటిసారి ఔట్‌సోర్సింగ్ గురించి అడిగారు. అప్పుడు ఔట్‌సోర్సింగ్ గురించి చాలా స్పెసిఫిక్‌గా పరిశీలిస్తామని చెప్పాము. ఔట్‌సోర్సింగ్ దాదాపు 33,000

ఉన్నారని చెప్పడం జరిగింది. అందులో ఏమీ అనుమానం లే దు. కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించి 13,671మంది ఉన్నారని  చెప్పడం జరిగింది. రెగ్యులరైజ్ చేసే అంశాన్ని మేము కూడా పరిశీలిస్తున్నాము. ఈ విషయాన్ని మా నాయకులు మానిఫెస్టోలో కూడా స్పష్టంగా చెప్పడం జరిగింది.  వీలైనంతవరకూ వారిని ప్రభుత్వంలోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తాము.  ఆ ప్రయత్నంలో భాగంగానే క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ విషయంలో ఒక క్యాబినెట్ సబ్ కమిటీ వేసి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఎగ్జామిన్ చేసి ఒక పాలసీని రూపొందించి దాని ప్రకారం ఎంతవరకూ చేయగలమనేదానిని చూడవలసిన అవసరం ఉన్నది. కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎక్కువగా విద్యా, ఆరోగ్య శాఖలలో ఉన్నారు. మిగతా శాఖలలో కూడా ఉన్నారు. ఈ 13,671మంది ఎవరెవరు ఎప్పుడు, ఎక్కడ, ఏ విధంగా రిక్రూట్ అయ్యారు, ఎంతవరకూ అవసరమనే విషయాలను ఎగ్జామిన్ చేయడానికి, ఒక పాలసీని ఎవాల్వ్ చేయడానికి కూడా త్వరలోనే  క్యాబినెట్ సబ్ కమిటీని వేయబోతున్నాము. ఆ సబ్ కమిటీ వేయగానే  గౌరవ సభ్యులు చెప్పిన అంశాలను కమిటీ ముందు ఉంచడం జరుగుతుంది. ఉన్నవారందరినీ కూడా వారికున్న విద్యార్హతలు, వయసును బట్టి ఖాళీలలో అబ్‌జార్బ్ చేయడానికే ప్రభుత్వం పనిచేస్తుంది. రెగ్యులరైజేషన్‌కి సంబంధించినంతవరకూ సుప్రీంకోర్టులో ఒక డెసిషన్ కూడా ఉంది. రెగ్యులరైజేషన్ అనేటటువంటిది చేయడానికి వీలులేదని ఏదో కేసు సందర్భంగా  ఇచ్చారు. వాటిని కూడా మేము పరిశీలిస్తున్నాము.  సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇవి ఎంతవరకూ కాంట్రాక్టు ఎంప్లాయిస్‌కి అప్లయ్ అవుతాయనేది చూడాలి.  ఆ జడ్జిమెంటును కూడా పరిశీలించమని  కేబినెట్ సబ్ కమిటీకి అప్పచెప్పడం జరుగుతుంది.

ఇక హౌసింగ్ ఎంప్లాయిస్‌కి సంబంధించి ఈ ప్రశ్న దానికి వర్తించదు.  హౌసింగ్ ఎంప్లాయిస్‌కి సంబంధించి అందులో చాలా అవకతవకలు జరిగాయనేటటువంటి రిపోర్టు కూడా ఒకటి ఉంది.  ఇందులో చాలామంది ఎంప్లాయిస్ అవకతవకలకు పాల్పడ్డారనే నివేదికలు గత ప్రభుత్వంలోనే వచ్చింది.  ఈ ప్రభుత్వంలో కూడా ఆ నివేదికలను ఎగ్జామిన్ చేస్తున్నాము.  ఏం జరుగుతుందనేది వేచి చూడవలసి ఉంది.  అందుకనే, ఆ ఎంప్లాయిస్‌కి, ఈ ప్రశ్నకు సంబంధం లేదు అధ్యక్షా.  అదేవిధంగా,  ఐకెపి ఎంప్లాయిస్ గురించి కూడా చెప్పారు, ఆ అంశం డ్వాక్రాకి సంబంధించినటువంటిది.  ఆ ప్రశ్నను సెపరేట్‌గా వేస్తే, సంబంధిత మంత్రిగారు దానికి సమాధానం ఇస్తారు.  కాంట్రాక్టు ఎంప్లాయిస్‌కి, ఈ ప్రశ్నకు సంబంధం లేదు.

వేకెన్సీలకు సంబంధించి గతంలో రెగ్యులరైజేషన్‌కి సంబంధించిన దానిమీద ఒకవిధంగా సుప్రీంకోర్టు నుంచి నెగెటివ్‌గా జడ్జిమెంటు వచ్చినప్పటికీ, వీలైనంతవరకూ వేకెన్సీలు ఏవైతే ఉన్నాయో, వాటిని చూసుకునే ఫైనాన్స్ డిపార్టుమెంటు వారు కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌ని రిక్రూట్ చేసుకోవడానికి  అనుమతిస్తున్నారు. గత కాలంలో కూడా అదే జరిగింది. ఇప్పుడు కూడా అదే చేస్తున్నాము. అయితే ఈ వేకెన్సీలను నోటిఫై చేసినప్పుడు కాంట్రాక్ట్ ఉద్యోగులకు వెయిటేజీ ఇచ్చి వీలైనంతవరకూ ఆ ఖాళీలలో వారిని అబ్‌జార్బ్ చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఏదేమైనప్పటికీ, త్వరలోనే క్యాబినెట్ సబ్‌కమిటీ వేయబోతున్నారు.  ఆ కమిటీని వేసిన తరువాత గౌరవ సభ్యులు చెప్పిన అంశాలను రిఫర్ చేస్తాము. వీలైనంతవరకూ మా మానిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం వీరందరికీ న్యాయం చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

(ఈ దశలో సభ్యులు సర్వ శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం, కె.యస్. లక్ష్మణరావు, వై.శ్రీనివాసులు రెడ్డి, డా. ఎం. గేయానంద్, బొడ్డు నాగేశ్వర రావు తమతమ స్థానాలలో లేచి నిలబడి మంత్రిగారు ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదని అనసాగారు.)

డా. ఎమ్. గేయానంద్ : ఈ రోజు ప్రభుత్వం వాళ్లవల్లే నడుస్తోంది సార్. వాళ్లకు న్యాయం చేయండి. మ్యానిఫెస్టోలో స్పష్టంగా వాగ్దానం చేశారు. దానిని అమలు చేస్తామని చెప్పడానికేమయింది? ఈ ప్రభుత్వం వచ్చి వంద రోజులైంది.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : సాంఘికసంక్షేమ శాఖలో 9 మంది మాత్రమే ఉన్నారని లిస్టులో ఇచ్చారు కానీ, కొన్ని వందలమంది అక్కడ పనిచేస్తున్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో 1300మంది ఉన్నారు. వారందరినీ ఏం చేశారు? ఈ లిస్టు తయారుచేయడానికి క్రైటీరియా ఏమిటో చెబితే మేము అర్థం చేసుకుంటాము.

ఉ11.00

శ్రీ యనమల రామకృష్ణుడు : సభ్యులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. రెగ్యులరైజేషన్ గురించి సుప్రీంకోర్టులో డిసైడ్ చేశారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వంగా మా మానిఫెస్టోకి మేము కట్టుబడి వున్నాము. సుప్రీంకోర్టు జడ్జిమెంటు ప్రకారం ఎంతవరకు రెగ్యులరైజ్ చేయగలమో స్టడీ చేస్తాము. మేము చెయ్యమని అనడంలేదు. రెండవది వేకన్సీస్ వున్న చోట టీచర్స్, డాక్టర్స్, పారామెడికల్, సోషల్ వెల్ఫేర్‌మొదలైన వాటిలో త్వరలోనే మేము నోటిఫికేషన్స్ వేసి, ఏజ్ లిమిట్ దాటినప్పటికి కూడా సింపతిటిక్‌గా వారికి ప్రాధాన్యత ఇస్తాము.

మిస్టర్ ఛైర్మన్: మీ ఐదుగురు ఒకేసారి మాట్లాడవద్దు.

శ్రీ కె. ఎస్. లక్ష్మణరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు రెగ్యులరైజేషన్ గురించి చెప్పారు. మేము సంఖ్య గురించి మాట్లాడుతున్నాము. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు లక్షల మంది వున్నారు. దాని గురించి మేము మాట్లాడటం లేదు. కాని కాంట్రాక్టు ఉద్యోగులు 13వేల మంది అంటున్నారు. కాని అన్ని శాఖల నుంచి 30 వేల వరకు వున్నారు, దయచేసి ఒకసారి మంత్రి గారు సరిచూచుకోవాలని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. సంఖ్య గురించి మేము మాట్లాడుతున్నాము, ఔట్‌సోర్సింగ్‌లో అయితే కొన్ని లక్షల మంది పనిచేస్తున్నారు. దయచేసి మంత్రి గారు అన్ని శాఖల నుండి మరొకసారి కాంట్రాక్టు ఉద్యోగుల సంఖ్య తెప్పించుకోవాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: I am not allowing anybody. Nothing will go on record.

శ్రీ వి. బాలసుబ్రమణ్యం: అధ్యక్షా, రెగ్యులరైజ్ చేయడమనేది ఒక సంప్రదాయంగా వున్న డిపార్ట్‌మెంట్‌లు కూడా వున్నాయి. ఉదాహరణకు సోషల్ వెల్ఫేర్, ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మొదలైనవి ప్రతి ఐదేళ్ల కొకసారి రెగ్యులరైజ్ చేస్తూనే వున్నాయి. ఇప్పుడు ప్రభుత్వం వారు కమిటీ వేసి ఆలోచిస్తామనే వరకు, రెగ్యులరైజేషన్ వరకు వచ్చినవి ఆగిపోయే పరిస్థితి వుంది.

మంత్రి గారి ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ సంస్థ నిర్వహిస్తున్న స్కూల్స్‌లో కాంట్రాక్టు లెక్చరర్స్ వున్నారు. వారిని రెగ్యులరైజేషన్ చేయడము, ప్రతిసారి జరుగుతూనే వుంది, దాని ఫైల్ కూడా రెడీ అయ్యి, ముఖ్యమంత్రిగారు సంతకం పెట్టడం కూడా జరిగింది. కానీ, యిప్పుడు కమిటీ వేసి చూస్తానని చెప్పడం వల్ల ఆ ప్రాసెస్ మొత్తం ఆగిపోయే పరిస్థితి వుంది. అంతే కాకుండా, వారి పేర్లు ఇక్కడ లెక్కలోకి కూడా రాలేదు. ఈ రోజు సోషల్‌వెల్ఫేర్ డిపార్ట్‌మెంటులు తొమ్మిది చెప్పారు, కానీ ఒక్క సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లోవందల మంది వున్నారు. దాదాపుగా 500 మంది దాకా వున్నారు. వాళ్లందరూ లెక్కలోకి రాలేదు. వాళ్లు ఎలా లెక్కలోకి రాలేదో మాకు అర్థం కావడం లేదు. వారిని రెగ్యులరైజ్ చేయడము సంప్రదాయంగా వస్తున్న అంశం. అది కొత్త కాదు. చేసేస్తామనే మాట చెబితే సరిపోతుంది.

MR. CHAIRMAN: I am not allowing anybody.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావుః మేము అడిగిన దానికి సమాధానం చెప్పలేదు. 60% తీసేయమని ఆర్డరు వచ్చింది.

శ్రీ యనమల రామకృష్ణుడు ః మీరు కోరినట్టు సమాధానాలు వుండవు.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావుః న్యాయమైన సమాధానం వుండాలి.

మిస్టర్ ఛైర్మన్ః మంత్రి గారు I am not allowing anybody. సమయం దాటి పోయింది.

శ్రీ యనమల రామకృష్ణుడు ః అధ్యక్షా, నేను ఇచ్చిన లిస్ట్‌లో ప్రభుత్వానికి సంబంధించి, క్వశ్చన్ కూడా చాలా స్పష్టంగా వుంది. ప్రభుత్వంలో వున్న కాంట్రాక్టు ఉద్యోగుల సంఖ్య ఎంతో చెప్పాను. సొసైటీస్ వేరు, కార్పోరేషన్స్ వేరు, అవి కూడా కావాలంటే మా సభ్యులని అడిగి సమాచారం చెబుతాను. కావాలంటే గౌరవ సభ్యులకు కూడా చూసుకోవడానికి ఇస్తాను. రెగ్యులరైజ్ చేయమని మేము చెప్పడంలేదు. సుప్రీంకోర్టు తీర్పును బట్టి, ఎలిజిబుల్ క్యాండిడేట్స్‌ను రెగ్యులరైజ్ చేయడం కాని, లేకపోతే వాళ్లకు కావాల్సిన వేకన్సీల్లో కానీ చేస్తామని చెబుతున్నామే కానీ, చెయ్యమని చెప్పడంలేదు. కావున గౌరవ సభ్యులు దాని గురించి ఆందోళన చెందవలసిన అవసరం లేదు. We will examine it in detail. అందుచేత రెగ్యులర్ గా చేస్తున్నారు, సుప్రీంకోర్టు జడ్జిమెంటు అడ్డురాదంటే, ఇంతకు ముందు ఏం జరిగిందో మేము అదే చేయడం జరుగుతుంది. ఏదిఏమైనప్పటికీ, we are so much interested, అందువల్లనే క్యాబినెట్ సబ్ కమిటీ వేసి, ఒకనిర్ణయం తీసుకోవాలను కోవడం జరిగింది.

MR. CHAIRMAN: Now, Question Hour is completed.

శ్రీ సి.రామచంద్రయ్యః అధ్యక్షా, సభ మొత్తము 50 నుంచి 70 దినాలు జరుగుతుంది. దానికి మించి ఎక్కువ జరుగడంలేదు. పీపుల్స్ రిప్రజెంటేటివ్‌గా రోజుకు 3 గంటలకంటే ఎక్కువ పని చేయడం లేదు. ప్రభుత్వానికి వేరే యాక్టివిటీస్ వున్నాయి. ఇప్పుడు క్వశ్చన్ అవర్‌లో పదేపదే చెబుతున్నాను. ఇది చాలా crucial time in the legislative history. ఈ సమయంలో

 మాక్సిమమ్ ఇన్ఫర్మేషన్ ప్రభుత్వం దగ్గర నుంచి ప్రజలకు చేరాలి. తరువాత జన బాహుళ్యానికి సంబంధించిన విషయాలమీద సప్లిమెంటరీస్ ఎక్కువగా వుంటాయి. కాబట్టి......అడిగిన ప్రశ్నలకు సమాధానం చె ప్పకపోతే, ఇక సప్లిమెంటరీస్ అనవసరం . మంత్రిగారు దేనికైనా సమాధానం చెప్తానంటున్నారు.

మిస్టర్ ఛైర్మన్ః మంత్రి గారు రెగ్యులరైజేషన్ గురించి సబ్ కమిటీ వేసి చెబుతామన్నారు.

శ్రీ సి.రామచంద్రయ్యః అధ్యక్షా, సభ్యుడు సుప్రీంకోర్టు జడ్జిమెంటు వున్నాకూడా, గతంలో రెగ్యులరైజేషన్ చేసిన దానినిగురించి, సమాధానం రావడం లేదని ఆందోళన పడుతున్నారు. ఎవరికి ఎన్ని సప్లిమెంటరీస్ అనేది judicious గా మీరు డిసైడ్ చేయండి.

MR. CHAIRMAN: It is already 11-10 a.m. I have to adjust the time.

SRI C. RAMACHANDRAIAH: Chairman Sir, the Government should build up proper mechanism.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఎల్ఒపి గారు అడిగినట్లుగా సభ్యులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాను. రెగ్యులరైజేషన్ వేరే డిపార్టుమెంటులో చేశారంటే అది కూడా తెప్పించుకుని చూస్తాం . అయితే అప్పటికి సుప్రీంకోర్టు జడ్జిమెంటు వచ్చిందా లేదా అని కూడా చూస్తాం. అదే విధంగా మీ ఐకెపి కూడా సెపరేట్ క్వశ్చన్. అదికూడా వేస్తే చూస్తాము. రెండోది మన ఎల్.ఒ.పి గారు చెప్పినట్టు మన పార్లమెంటరీ ప్రాక్టీస్ ప్రకారంగా ఆయన కూడా యం . పి గా వున్నారు. వన్ అవర్ క్వశ్చన్ అవర్ అంటే వన్ అవరే వుంటుంది. ఆ వన్ అవర్‌లోనే ప్రశ్నలన్నీ ముగించుకోవాలి.

MR. CHAIRMAN: In Parliament by 11-00 a.m the Question Hour will be closed.

SRI C. RAMACHANDRAIAH: Sir, one hour time is not sufficient for the Question Hour. Let us increase the Question Hour duration. I think, minimum one and half hour should be spared for the Question Hour.

MR. CHAIRMAN: Anyhow, tomorrow we will be having Rules Committee meeting. We will discuss it in the meeting.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, క్వశ్చన్ అవర్ అనేది ముఖ్యమైనది.కాకపోతే మనకు ఒక ప్రొసీసర్ కూడా వుంది. క్వశ్చన్ అవర్‌లో కాకపోతే ఇంకో ఫార్మాట్‌లో కూడా చర్చించవచ్చు. ఎప్పుడైనా ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధంగా వుంది. కాని బిజినెస్‌ని అడ్జస్ట్ చేసుకోవాల్సిన అవసరం కూడా వుంది. క్యాబినెట్ సబ్ కమిటీ ముందు ఈ ప్రశ్నలన్నీ చర్చించి, సభ్యులకు సహాయం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది.

శ్రీ యం.సుధాకర్ బాబుః అధ్యక్షా, ప్రభుత్వం అనుకుంటె రెగ్యులరైజ్ చేయవచ్చు, గత కొన్నేళ్లుగా పంచాయితీరాజ్ సెక్రటరీస్ ఇదేవిధంగా పని చేస్తున్నారు కాబటి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పేపర్‌కి నోటిఫికేషన్ ఇచ్చి సుప్రీంకోర్టు ఉత్తర్వు ప్రకారం వారికి అప్లికేషన్ ఇప్పించి, వారి ఉద్యోగాలు వారికే ఇచ్చింది. దయచేసి మీరు కూడా ఆమార్గంలోనే వున్న వారిని రెగ్యులరైజ్ చేస్తామని చెప్పండి అంతేకాని కమిటి వేసి, చర్చించి చెపుతాం అనేది వద్దు.

మిస్టర్ ఛైర్మన్ః చెప్పిందే మరలచెబుతున్నారు.

శ్రీ యం.సుధాకర్ బాబుః ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేస్తామని హామి ఇవ్వమనండి

శ్రీ యనమల రామకృష్ణుడు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది దృష్టిలో పెట్టుకుంటాము.

MR. CHAIRMAN: It is already 11-10 a.m. Time allocated for Question Hour is completed. Now, I will postpone all the remaining Questions.

SRI MOHAMMAD JANI: Chairman Sir, Question Hour is the privilege of the Members. It is not good.

MR. CHAIRMAN: Today's Agenda is very heavy. Still there are two Call Attention matters are yet to be taken up. Okay, Mr. Jani, I will call only listed names and you should also stick to that and complete the Question Hour.

ఉ.11.10

## డెంగ్యూ వలన మరణాలు

ప్రశ్న నెం. 7428(96)

డా. ఎం. గేయానంద్, శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో డెంగ్యూ కారణంగా పిల్లలు మరణిస్తున్నారన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, వాటి వివరాలేమిటి?

ఇ) డెంగ్యూను నియంత్రించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా. కామినేని శ్రీనివాస్):

అ) రెండు మరణాలు సంభవించాయి.

ఆ) చిత్తూరు జిల్లాలో పుత్తూరు వద్ద ఒకటి, రెండవది విజయనగరం తోటపాలెం వద్ద మల్టిపుల్ ఆర్గాన్ ఫెయిల్యూర్ అండ్ బ్రాంకో న్యుమోనియాతో సహ సంబంధం గల డెంగ్యూ కారణంగా ఇద్దరు పిల్లలు మరణించారు.

ఇ) పట్టికను సభా సమక్షంలో ఉంచడమయింది.

**డా. ఎం. గేయానంద్, ఎంఎల్‌సి మరియు శ్రీ బాలసుబ్రహ్మణ్యం విటపు, ఎంఎల్‌సి గార్లు అడిగిన శాసనసభ పరిషత్తు ప్రశ్న నెం.7428 (ఎస్) (సి) ఖండానికి సమాధానం ః**

- 6329 గ్రామాలకు వర్తింపుచేస్తూ అన్ని జిల్లాలలో మొదటి విడత ఇండోర్ అవశేష స్ప్రేను పూర్తి చేయడమయింది. 2వ విడత స్ప్రే పురోగతిలో ఉంది.

- సంబంధిత స్థానిక సంస్థల సహకారంతో కేసులు నమోదు అయిన చోట ఫైత్రం స్పేస్ స్ప్రే, ఫాగింగ్ ఆపరేషన్లు, యాంటీ లార్వెల్ ఆపరేషన్లును చేపట్టడమయింది.
- సంక్రమణ కాలంలో ప్రభావితమైన గ్రామాలలో దోమలకు సంబంధించి వ్యాధుల నియంత్రణ కోసం జిల్లా మలేరియా అధికారులందరిని అప్రమత్తం చేయడమయింది.
- సముచిత యాంటీ మలేరియా డ్రగ్స్ పరిమాణాలు, దోమల నియంత్రణ రసాయనాలు మరియు పరికరాలు జిల్లా మలేరియా అధికారుల వద్ద లభ్యంగా ఉన్నాయి.
- సెంటినల్ సర్విలెన్సు ఆసుపత్రుల ల్యాబ్‌లన్నింటికి డెంగ్యూ, చికెన్ గున్యా, జెఇ కిట్స్‌లను సరఫరా చేయడమవుతున్నది.
- రాష్ట్రంలో ఐఇసి కార్యకలాపాలను ప్రత్యేకించి యాంటీ మలేరియా నెల అంటే జూన్‌లో, యాంటీ డెంగ్యూ నెల అంటే జూలై నెలలో తీవ్రం చేయడమయింది.
- నిర్ణీత సమయంలో శాశ్వత జల వనరులలో గుబూసియా చేపల విడుదలను చేపట్టడమయింది.
- మలేరియా, ఇతర రోగ వాహకం సంబంధించిన వ్యాధుల వ్యాధి నిర్ధారణ చికిత్సపై అన్ని శ్రేణుల సిబ్బందికి అన్ని గిరిజన ప్రాంతాలలో శిక్షణలను నిర్వహించడమయింది.
- వ్యాధి ప్రసరణ అధికంగా ఉన్న ప్రాంతాలలోను మరియు వైరల్ ఫీవర్ కేసులు నమోదు అయినపుడు రెగ్యులర్ వైద్య శిబిరాలను నిర్వహించడమవుతుంది.
- జిల్లాలలో అంటు వ్యాధుల నియంత్రణ బృందాలు పనిచేస్తున్నాయి.

డా. కామినేని శ్రీనివాస్
ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి

డా.ఎం.గేయానంద్: అధ్యక్షా, నేను వేసిన ప్రశ్న మానవత్వానికి సంబంధించిన ప్రశ్న. పిల్లలు ఎంతమంది చనిపోతున్నారు? దానిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారని నేను ప్రశ్న అడిగితే చాలా సత్యదూరమైన జవాబులు వస్తున్నాయి. ఒక్క అనంతపురం జిల్లాలోనే 42 మంది డెంగ్యూ మరియు సంబంధిత వ్యాధులతో చనిపోయారు. నిన్ననే అనంతపురంలో డెంగ్యూ వ్యాధితో మరో చిన్న బిడ్డ చనిపోవడం జరిగింది. డెంగ్యూ వాధితో ఆ బిడ్డ చనిపోతే జిల్లా కలెక్టరు ముందే ఒక పెద్ద గొడవ జరిగింది. ఆ తరువాత కలెక్టరు సంబంధిత జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారికి వార్నింగ్ ఇవ్వడం కూడా జరిగింది. ఇన్ని జరుగుతున్నా, అనంతపురంలో ఎవరూ చనిపోనట్టే ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ప్రభుత్వం దీనిపై విచారణను చేపట్టి వీటిని నిర్ధారణ చేయడానికి సిద్ధంగా ఉన్నదా? ఎందుకంటే, ఆ రకంగా చేయడం ద్వారా డిపార్టుమెంటును మరింత సమర్థవంతంగా పనిచేయించడానికి అవకాశముంది. సర్, ఏవిధంగా జరుగుతుందంటే, డెంగ్యూ మరణాలను కప్పిపుచ్చే పరిస్థితి కనిపిస్తోంది. మంత్రిగారే అటువంటి ధోరణిని తీసుకుంటే, క్షేత్రస్థాయికి ఎటువంటి సంకేతాలు పోతాయి? ఈ మరణాలు సంభవించాయని నేను నిరూపిస్తాను. కాబట్టి ఈ డెంగ్యూ మరణాలపై వారు విచారణ చేపడతారా?

డా. కామినేని శ్రీనివాస్: అధ్యక్షా, నా దృష్టికి వచ్చిన వాటిపై మేము చర్యలు తీసుకున్నాము. కానీ, వాటిని కప్పిపుచ్చాలనే ఉద్దేశ్యం మాకు లేదు. ఏదైనా ఉంటే విచారణ చేపడతాము. కావాలని ఈ సభను తప్పుదోవ పట్టించేది లేదని, ఏదైనా ఉంటే వాటిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని తమరి ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

డా.ఎం.గేయానంద్: అధ్యక్షా, అనంతపురంలో నిన్ననే ఒక డెంగ్యూ మరణం సంభవించింది. దానిపై విచారణ చేపట్టమనండి. ఆ 42 మరణాల గురించి కూడా విచారణ చేపట్టమనండి. ఎంక్వైరీ మెకానిజమ్ గురించి మాకు తెలియజేయమనండి.

డా. కామినేని శ్రీనివాస్: అధ్యక్షా, తప్పకుండా వాటిపై విచారణ చేపడతామని తమరి ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

డా.ఎం.గేయానంద్: అధ్యక్షా, చాలా ముఖ్యమైన విషయం. అనంతపురంలో డెంగ్యూ జ్వరానికి సంబంధించి వైద్యం చేసే 'కాంపోనెంట్ సెపరేటర్' అనే ప్లేట్‌లెట్‌ల పరికరం గత రెండు, మూడు సంవత్సరాలుగా ఖాళీగా పడి ఉంది. దానికి మరమ్మత్తులు చేసి దానిని పని చేయించడానికి నేను ఒక లెటర్‌ను కూడా మంత్రిగారికి ఇచ్చాను. అక్కడ ఉంటున్న ఒక టెక్నీషియన్‌ను అప్‌గ్రేడ్ చేసి అక్కడ నియమించడం మరియు వెంటనే ఆ 'కాంపోనెంట్ సెపరేటర్' పరికరాన్ని పనిచేయించడం కోసం ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుంది? ఒక టెక్నీషియన్ పోస్టును అప్‌గ్రేడ్ చేసి సీనియారిటీ ప్రకారం ఒక ఉద్యోగికి ప్రమోషన్ ఇచ్చి ఆ పరికరం పనిచేసేలా చూడాలి. నేను ఈ విషయాన్ని గత ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకువెళ్లాను. ఈ ప్రభుత్వం అయినా ఈ విషయంలో స్పందించి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. కామినేని శ్రీనివాస్: అధ్యక్షా, గౌరవసభ్యులు ఇచ్చిన ఉత్తరాన్ని తప్పకుండా కన్సిడర్ చేస్తాము.

## వైద్య కళాశాలలకు ప్రత్యేక సహాయం

ప్రశ్న నెం.7283(97)
శ్రీ బి. చంగల్ రాయుడు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) విజయవాడలోని సిద్దార్థ వైద్య కళాశాల, అనంతపురములోని ప్రభుత్వ వైద్య కళాశాలలను వాటి అభివృద్ధి కోసం ప్రత్యేక సహాయ కార్యక్రమం క్రింద కేంద్ర ప్రభుత్వం గుర్తించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన నగదు పరిమాణం, రాష్ట్రం యొక్క వాటా వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య & కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి (డా. కామినేని శ్రీనివాస్):

అ) అవునండీ.

ఆ) 150 కోట్లతో (దీనిలో 120 కోట్లు కేంద్రప్రభుత్వం, 30 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ వాటా) ప్రధానమంత్రి స్వస్థ్య సురక్ష యోజన (పిఎంఎస్ఎస్వై) పథకం క్రింద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఉద్దేశించడమయింది.

శ్రీ బి.చంగల్‌రాయుడు: అధ్యక్షా, ఈ రెండు కాలేజీలకు కలిపి రూ. 150 కోట్లు మొత్తమా? లేక ఒక్కొక్క కాలేజీకి రూ. 150 కోట్లా అనేది మంత్రిగారు తెలియజేయాలి.

రెండవది, కర్నూలు మెడికల్ కాలేజి, ఎస్.వి. మెడికల్ కాలేజి, ఆంధ్రా మెడికల్ కాలేజి, రంగరాయ మెడికల్ కాలేజి, కాకినాడకు కూడా ఇటువంటి వసతులను కల్పించడానికి ప్రభుత్వం పరిశీలిస్తున్నాదా? అధ్యక్షా, నేను తిరుపతిలోనే ఎక్కువగా ఉంటాను. శ్రీ ఎస్.వి. మెడికల్ కళాశాలలో పది వెంటిలేటర్లకు గానూ, తొమ్మిది వెంటిలేటర్లు పనిచేయడంలేదు. కేవలం ఒకే ఒక వెంటిలేటర్ పనిచేస్తున్నది. లైఫ్ సేవింగ్ మెషీన్లన్నీ పాడయిపోయిన స్థితిలో ఉన్నాయి. డయాలిసిస్ చేసే యంత్రాలు అయితే అసలు పనిచేయడంలేదు. మొన్ననే గౌరవసభ్యులు మాట్లాడుతూ, వైజాగ్‌లో ఉన్న ఆసుపత్రికి లిఫ్ట్ పనిచేయడం లేదని చెప్పారు. సభలోనే ఆర్థికశాఖామంత్రిగారు కూడా ఉన్నారు. ఇటువంటి సౌకర్యాలన్నీ ఆ ఆసుపత్రులకు కల్పించడానికి 15 శాతం నిధులనేవి ఎక్కువ కాదు. రూ. 150 కోట్లలో 20 శాతం పన్ను నిధులతో ఇవన్నీ కొనుగోలు చేయవచ్చు. ప్రభుత్వంపై భారం జీరో మాత్రమే. స్నేహపూరితమైన పార్టీలు ఇక్కడా, అక్కడా అధికారంలో ఉన్నాయి కాబట్టి మీ పలుకుబడిని ఉపయోగించి ప్రతి మెడికల్ కళాశాలకు రూ. 100 కోట్లు చొప్పున కేటాయించి ఇటువంటి వసతులను కల్పించవలసిందిగా తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వంపై ఒక్క రూపాయి కూడా భారం పడకుండా పన్నుల రూపంలో ఆ 20 శాతం నిధులు వస్తాయని మరొకసారి తమరిద్వారా ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నాను.

డా. కామినేని శ్రీనివాస్: అధ్యక్షా, విజయవాడ మరియు అనంతపురంలో ఉన్న ఒక్కొక్క సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి రూ. 150 కోట్లు మంజూరుచేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ పథకం క్రిందే తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజి, విశాఖపట్నంలోని కింగ్‌జార్జ్ ఆసుపత్రి, గుంటూరులోని ఆసుపత్రి, కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజి, మరియు కర్నూలులోని ఆసుపత్రి మరియు శ్రీకాకుళంలో ఉన్న ఆసుపత్రులను కూడా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులుగా నిర్మించడానికి కేంద్రప్రభుత్వానికి లెటర్ రాయడం జరిగింది. అలాగే, వెంటిలేటర్లు సరిగా పనిచేయడం లేదనే విషయం మాదృష్టికి వచ్చింది. వాటి స్థానంలో కొత్త వెంటిలేటర్లను కొనుగోలు చేయడానికి ఇప్పటికే ఆదేశాలివ్వడం జరిగింది.

## చిత్తూరు జిల్లాలో అనావృష్టి సహాయక చర్యలు

ప్రశ్న నెం.7413 (98)

శ్రీ రెడ్డివారి రెడ్డప్ప రెడ్డి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైె ఉప-ముఖ్యమంత్రి (రెవెన్యూ) మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) చిత్తూరు జిల్లాలోని పశ్చిమ భాగంలో కరువు పరిస్థితులు నెలకొని ఉన్న విషయం ప్రభుత్వానికి తెలుసా?

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి, హోం మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి (శ్రీ ఎన్. చినరాజప్ప):

అ) అవునండీ.

ఆ) చిత్తూరు జిల్లాలోని పశ్చిమ భాగ మండలాలలో ప్రతికూల కాలిక పరిస్థితులను తగ్గించే క్రమంలో ప్రభుత్వం ఈ క్రింది చర్యలను తీసుకుంటున్నది.

**చేపట్టిన చర్యలు ః**

1) **వ్యవసాయంః** రైతులకు పంచడానికి 3404 క్వింటాళ్ళ ఉలవలు, 1358 క్వింటాళ్ళ పశుగ్రాసం జొన్న, 1404 క్వింటాళ్ళ మొక్కజొన్న విత్తనాలను సిద్ధం చేయడమయింది. వేరుశనగ పంట, ఎండిపోయే పరిస్థితుల నుండి ఇటీవల వర్షాల కారణంగా ప్రస్తుతం కోలుకున్నది.

2) **ఉద్యానవనాలు ః** రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్.కె.వి.వై) పథకం క్రింద 90 శాతం సబ్సిడీపై 6000 కూరగాయల మిని కిట్‌లను, 50 శాతం సబ్సిడీతో సంకర జాతి కూరగాయల విత్తనాలను సరఫరా చేయడం జరుగుతున్నది. ఉద్యానవన ఏకీకృత అభివృద్ధి (ఎం.ఐ.డి.హెచ్) పథకం మిషన్ క్రింద 50 శాతం సబ్సిడీతో చిన్న పండ్ల తోటలలో కూర గాయల పంటలలో కుళ్ళిన గడ్డి వాడకాన్ని ప్రోత్సహించడం, నూటికి నూరు శాతం బిందు సేద్యంతో ఉద్యానవన పంటలను చేపట్టాలని రైతులకు సలహా ఇవ్వడమయింది.

3) **త్రాగునీరు ః** చిత్తూరు జిల్లాలోని పశ్చిమ భాగంలో త్రాగునీటి సమస్యను తగ్గించడానికి, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో త్రాగు నీటి పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తూ, తదనుసారంగా చర్యలు తీసుకోవడమయినది.

**గ్రామీణ త్రాగునీటి సరఫరా ః** 606 ఆవాసాలకు ప్రతి రోజు 801 ట్రిప్పులతో త్రాగునీటిని అందించడమయింది. 71 ఆవాసాలలో 7, ప్రైవేటు వనరులను అద్దెకు తీసుకోవడమయింది.

**పట్టణ త్రాగునీటి సరఫరా ః** మదనపల్లి పురపాలక సంఘంలో రోజుకు 520 ట్రి ప్పులు, పుంగనూరు పురపాలక సంఘంలో రోజుకు 110 ట్రిప్పులు, పలమనేరు పురపాలక సంఘంలో రోజుకు 53 ట్రిప్పులతో ట్యాంకర్‌ల ద్వారా త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతున్నది.

4) **75 శాతం సబ్సిడీపై పశుగ్రాసం విత్తనాలు సరఫరా-పశు సంవర్ధకం ః** అవసరమైన రైతులకు 478.56 మెట్రిక్ టన్నుల పశుగ్రాసం విత్తనాలను ఉచితంగా/ఆర్.కె.వి.వై పథకం కింద 75 శాతం సబ్సిడీపై సరఫరా

చేయడమయింది. పశుగ్రాసం వ్యర్థాన్ని నివారించడానికి 50 శాతం సబ్సిడీపై పాడి రైతులకు పశుగ్రాసం కోత యంత్రాలు పంపిణీ చేయడమయింది.

5) **ఇతరాలు :** రెవెన్యూ (విపత్తు నిర్వహణ) శాఖలో మరియు చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కరవు పర్యవేక్షణ కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

SRI R. REDDAPA REDDY (NOMINATED): Chairman Sir, the western part of Chittoor District is facing worst drought in the recent years. అక్కడ గ్రౌండ్ వాటర్ పూర్తిగా లేదు. ఆంధ్రప్రదేశ్‌లో పూర్తిగా గ్రౌండ్ వాటర్ లేని ప్రాంతమంటే అది వెస్టర్న్ పార్ట్. ప్రభుత్వం ఎన్ని విత్తనాలు సరఫరా చేసినా ఏమీ లాభంలేదు. దాదాపు వెయ్యి అడుగుల లోపలకు నీరు వెళ్లిపోయింది. అక్కడ త్రాగడానికి కూడా నీరులేదు. చిత్తూరు జిల్లా డైరీకి ప్రసిద్ధి చెందింది. కానీ, నేడు రైతులు పశువులన్నింటినీ అమ్మేసుకుని బెంగుళూరు లేదా తమిళనాడు రాష్ట్రాలకు వెళ్లిపోయే పరిస్థితి వచ్చింది. దీనికి తాత్కాలిక లేదా శాశ్వత పరిష్కారం ఒక్కటే. ఇతర జిల్లాల నుంచి, హంద్రీనీవా లేదా కండలేరు ప్రాజెక్టుల నుంచి నదీజలాలను చిత్తూరు జిల్లాకు తేవడానికి యుద్ధప్రాతిపదికన ప్రభుత్వం నిధులను కేటాయిస్తుందా? Can you give an assurance Sir?

ఉ.11.20

## నాగావళి నదినుండి ఇసుక అక్రమ రవాణా

ప్రశ్న నెం. 7475 (99)
శ్రీ పి.జె. చంద్రశేఖర రావు, ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) శ్రీకాకుళం జిల్లా పాలకొండ మండలంలోటట నాగావళి నది నుండి ఇసుక అక్రమ రవాణాను నియంత్రించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

ఆ) పాలకొండ మండలంలోని అంపెరి, అన్నవరం, గోపాలపురం గ్రామాల నుండి ఇసుక రవాణాను అనుమతిస్తున్న అధికారులపై తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు (శ్రీమతి పీతల సుజాత):

అ) వాల్టా చట్ట ప్రకారం, జిల్లా కలెక్టరు సర్క్యులర్ ఆదేశాల ప్రకారం జిల్లా వాల్తా అనధికారికంగా ఇసుకను తరలిస్తున్న 533 వాహ్నాలకు రెవెన్యూ, గనులు, భూగర్భ, ప్రాంతీయ, నిఘా & అమలు శాఖ వాణిజ్య పన్నులు, రవాణా శాఖ అధికారులు ఉమ్మడిగా జరిమానాను విధించారు 1966, ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా ఖనిజ రాయితీ నియమావళి క్రింద జారీ చేసిన 17-12-2013 తేదీగల పరిశ్రమలు, వాణిజ్యం (గనులు-1) శాఖ జి.ఓ.ఎం.ఎస్ నెం. 186లో 9 – క్యూ-(1) నియమం క్రింద జరిమానా నిమిత్తం రూ.71.06 లక్షల మొత్తాన్ని, ఆంధ్రప్రదేశ్ వాల్టా క్రింద రూ.2.40 లక్షల మొత్తాన్ని, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల చట్టం క్రింద రూ.3.63

లక్షల మొత్తాన్ని, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల చట్టం క్రింద రూ.3.63 లక్షల మొత్తాన్ని, ఆంధ్రప్రదేశ్ వ్యాట్ క్రింద రూ.0.62 లక్షల మొత్తాన్ని వసూలు చేయడం జరిగింది.

ఆ) జిల్లలోని నాగావళి, వంశధార నదీ గర్భాల నుండి ఏ ప్రభుత్వ శాఖ అధికారీ ఇసుక రవాణాను అనుమతించలేదు.

శ్రీ పి.జె చంద్రశేఖర రావు : సమాధానంలో ఎ, బి లు పరస్పరం విరుద్ధంగా ఉన్న విషయాన్ని గౌరవ మంత్రిగారు గుర్తించాలి. 'ఎ' సమాధానంలో అక్రమ ఇసుక రవాణా సందర్భంగా జరిమానాలు విధించి లక్షలాది రూపాయలు వసూలు చేయడం జరిగిందని, 'బి' సమాధానంలో ఏ అధికారికి అనుమతి ఇవ్వలేదని చెపుతున్నారు. అధికారులకు తెలియకుండా చేసేదాన్ని అక్రమ రవాణా అంటారు. ఈ అక్రమ రవాణా కావడానికి బాధ్యత వహిస్తున్న సంబంధిత అధికారులపై ఏ విధమైన చర్య తీసుకోవడానికి ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడంలేదో తెలియపరచాలని కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత : అధ్యక్షా, గతంలో శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం వరకు ఇసుక మాఫియా జరిగిన మాట వాస్తవమే. కానీ ప్రభుత్వంలోకి వచ్చిన గత రెండున్నర నెలలుగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న చోట్ల వెంటనే అరికట్టడం జరుగుతోంది. కలెక్టరుగారి ఆధ్వర్యంలో ఆర్డీఓలు ఎక్కడికక్కడ రైడ్లు చేయడం ద్వారా మేము పకడ్బందీగా ఇసుక అక్రమ రవాణాను అరికట్టడం జరుగుతోంది. సభ్యులు చెప్పినట్లుగా ఎవరైతే అధికారుల పాత్ర ఉందన్నారో వారి వివరాలు ఇచ్చినట్లయితే ప్రభుత్వ పరంగా వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

## వక్ఫ్‌బోర్డ్ ఏర్పాటు

ప్రశ్న నెం.7305 (100)
సర్వశ్రీ మహమ్మద్ జానీ, బి. చెంగల్ రాయుడు, ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, మైనారిటీల సంక్షేమ, సాధికారత శాఖ మంత్రగారు దయచేసి ఈ క్రింది సమాచం తెలియజేస్తారా?

అ) రాష్ట్ర విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డును స్థాపించేందుకు ప్రభుత్వం వద్ద ఏదైన ప్రతిపాదన ఉన్నదా?
ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోబోయే చర్యల వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, మైనారిటీల సంక్షేమ, సాధికారత శాఖ మంత్రగారు (శ్రీ పల్లె రఘునాథరెడ్డి)?

అ) అవునండీ. పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డును Xవ షెడ్యూలులో చేర్చడమయింది. పునర్వ్యవస్థీకరణ చట్టం, 1995 వక్ఫ్ చట్టంలోని నిబంధనల ప్రకారం ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డును కూడా విభజించి, తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకంగా ఒక వక్ఫ్ బోర్డును ఏర్పాటు చేయవలసివుంది.

ఆ) 1995 వక్ఫ్ చట్టంలోని 102వ విభాగం ప్రకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డును విభజించేందుకు చర్యలు తీసుకోవడమవుతున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు విభజన కోసం, తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక వక్ఫ్ బోర్డును ఏర్పాటు చేయడానికి విభజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపవలసి ఉంది. ఫైలు ప్రాసెస్‌లో ఉంది.

శ్రీ మహమ్మద్ జానీ : అధ్యక్షా, తెలంగాణాకు ప్రత్యేకంగా వక్ఫ్ బోర్ఢును ఏర్పాటు చేశారు, దానికి సిఈఓను, స్పెషల్ ఆఫీసరును కూడా ఏర్పాటు చేశారు. మన వక్ఫ్ బోర్డుకు సిఈఓ లేరు, స్పెషల్ ఆఫీసరు లేరు. ఈ లోపు ఆంధ్రప్రదేశ్ వక్ఫ్‌బోర్డు ఆస్తులు దాదాపు 22,000 ఎకరాల భూమి అన్యాక్రాంతం అయిపోయింది. 1995 వక్ఫ్ చట్టంలో ఇదివరకే ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు ఉంది, కానీ తెలంగాణా వక్ఫ్ బోర్డు లేదు. మరలా ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు కోసం ప్రపోజల్స్ అవసరం లేదు, దీన్ని వెంటనే రిమార్కు చేయమని అడుగుతున్నాను. మరొకవైపు ఆస్తులు అన్యాక్రాంతమైన విషయమై ఏమి సమాధానమిస్తారు?

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా మంత్రి గారు Xవ షెడ్యూలు గురించి సభ దృష్టికి తెచ్చారు. అయినా కూడా తెలంగాణా వక్ఫ్ బోర్డు పని జరుగుతున్నది. కానీ ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు ఫంక్షన్‌లో లేదు. Xవ షెడ్యూలు విభజన జరిగే వరకు ఏదోరకమైన ప్రత్యామ్నయ చర్యలు తీసుకొని తాత్కాలికంగా అయినా ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు పని చేసేట్లు చూడండి, లేదంటే ముస్లిం సోదరులకు చాలా అన్యాయం చేసిన వారమవుతాం, కాబట్టి దీన్ని సభ దృష్టికి, మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. దాన్ని తప్పనిసరిగా అతి త్వరలో తీసుకురావలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రెండవది వక్ఫ్ బోర్డు ఆస్తులు దురాక్రమనకు గురయ్యాయి. ఇంతవరకు ఎన్ని ఎకరాలు దురాక్రమనకు గురయ్యాయి? ఇది శ్రీ మహమ్మద్ జానీ గారి ప్రశ్నకు చిన్న అనుబంధం. దీనికి సంబంధించి జిల్లా స్థాయిలో కమిటీని ఇది వరకే నిర్మాణం చేశారు. అవి కూడా నిద్రావస్తలో ఉన్నాయి. అందులో ఆ యా జిల్లా లెజిస్లేటర్లను కూడా సభ్యులుగా చేసి పునరుద్ధరిస్తారా?

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : సార్, పెద్దలు మహ్మద్ జానీగారు అడిగిన దానికి సమాధానం చెపుతున్నాను. తెలంగాణా ప్రభుత్వం వక్ఫ్ బోర్డుకు స్పెషల్ ఆఫీసరును ఏర్పాటు చేసిన మాట వాస్తవమే. ఆంధ్రప్రదేశ్‌లో కూడా స్పెషల్ ఆఫీసరు అపాయింట్ చేసేందుకు ఫైలు ప్రాసెస్‌లో ఉంది, అది న్యాయశాఖ పరిశీలనలో ఉంది, తొందరగా ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు కూడా స్పెషల్ ఆఫీసరును ఏర్పాటు చేయడం జరుగుతుంది. సభ్యులు వక్ఫ్ బోర్డు ఆస్తులను గురించి అడిగారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 4,600 వక్ఫ్ సంస్థలున్నాయి. వాటిలో దర్గాలు, గ్రేవ్ యార్డ్స్, మాస్కులు, అషూర్ ఖానాలు, చిల్లాలు, టఖియాలు అన్ని కలిపి ఉన్నాయి. వీరి భూమి మొత్తం 67,973.87 ఎకరాలు. దురదృష్టమైన విషయమేమంటే, వీరి ఆస్తులు దాదాపు 24,000 ఎకరాల పైచిలుకు భూవి అన్యాక్రాంతమయింది. వ్యక్తి కంటే వ్యవస్థ యొక్క ఆస్తులు చాలా ముఖ్యము. కాబట్టి దాని

కోసమే ఒక కమిటీ వేశారు. జిల్లా కలెక్టరు గారి ఆధ్వర్యంలో, పోలీసులతో కలిసి ఒక కమిటీని గత ప్రభుత్వం వేసింది. దాన్ని బలోపేతం చేయడానికి ఇంటిగ్రేటెడ్ కమిటీ వేయడానికి ప్రతిపాదన ఉంది. తర్వలోనే దానికి సంబంధించిన జి.ఓ విడుదల చేస్తాం. వక్ఫ్ ఆస్తులకు సంబంధించి ఎటువంటివారైనా, ఎంతటి అధికారంలో ఉన్నా, పలుకుబడిలో ఉన్నా వక్ఫ్ ఆస్తులను పరిరక్షించడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ జానీ : కమిటీలను వెంటనే వేస్తే బాగుంటుంది.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అదే ప్రయత్నంలో ఉన్నాం, త్వరలోనే ఇంటిగ్రేటెడ్ కమిటీలను వేస్తాం.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, దాదాపు 24,000 ఎకరాల వక్ఫ్ ఆస్తులు కబంధ హస్తాల్లో ఉందని మంత్రిగారు సభకు అడ్మిట్ అయ్యారు. అది ఏ నాయకుడి కబంధ హస్తాల్లోకి, ఏ నాయకుడి కడుపులోకి పోయింది అనేది కూడా బయట పెట్టాలి. దీన్ని డీప్‌రూటెడ్‌గా స్టడీ చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయండి. ఆ కమిటీ మూడు నెలల్లో తన నివేదిను సభకు సమర్పించే విధంగా చర్యలు తీసుకొని దొరలుగా బ్రతుకుత్న గజదొంగలను అంతం చూడాలని కోరుతున్నాను. I request the Government to constitute a Committee.

ఉ 11.30

డాక్టర్ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, ఆక్రమణకు గురైన వక్ఫ్ భూములు తూర్పుగోదావరి జిల్లాలో 1427 ఎకరాలు, పశ్చిమగోదావరి జిల్లాలో 580 ఎకరాలు, గుంటూరులో 934 ఎకరాలు, కృష్ణా జిల్లాలో 2224 ఎకరాలు, ప్రకాశం జిల్లాలో 1961 ఎకరాలు, శ్రీకాకుళం 1338 ఎకరాలు, విశాఖపట్నం 7591.69 ఎకరాలు, విజయనగరం జిల్లాలో 0.85 ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 225.82 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో 5999.55 ఎకరాలు, అనంతపూర్ 1882.94 ఎకరాలు, కడప 321.51 ఎకరాలు, కర్నూలు 514.14 ఎకరాలు. మొత్తం 24,167.49 ఎకరాలు. ఈ భూములన్నీ కొన్ని ప్రభుత్వం లీజుతో తీసుకున్నారు. కొన్ని లీజులకు ఇచ్చారు. ఆక్రమణలకు గురయ్యాయి. తప్పకుండా సభ్యులు చెప్పినట్లు ఎటువంటి వారైనా చర్యలు తీసుకుంటాము. తప్పకుండా వక్ఫ్ ఆస్తులను కాపాడతాము.

MR. CHARIAMAN: Now, Tea Break for 15 minutes.

(Then, the House, adjourned at 11.31 a.m. for 15 Minutes Tea Break)

* * *

మ.12.00

**(AFTER TEA BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 12- 03 P.M.)**
**(HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

* * *

## అర్జీల సమర్పణ.

MR. CHAIRMAN: Now, presentation of Petition by Sri M.V.S. Sarma.

శ్రీ ఎమ్.వి.ఎస్ శర్మః అధ్యక్షా, మీ ద్వారా ఒక పిటిషన్ సమర్పిస్తున్నాను. ట్రైబల్ ఏరియాలో బ్యాక్‌లాగ్ పోస్టులను నింపడానికి ప్రత్యేకమైన డి.ఎస్.సి – 2000-01సంవత్సరంలో నిర్వహించారు. వాళ్లంతా untrained teachers. ఆ తరువాత training తీసుకున్నారు. ఈ training కాలానికి అంతకు ముందు చేసిన సర్వీసుని మిగతా అన్ని అంశాలకు పరిగణలోకి తీసుకుంటున్నారు. Notional increment ఇచ్చేటప్పుడు కూడా పరిగణలోకి తీసుకున్నారు. కానీ 6, 12, 18, 24 సంవత్సరాలకు వాళ్లకు Automatic advancement scheme క్రింద ఒక ఇంక్రిమెంటు రావాల్సి ఉంది. అప్పుడు ఈ సర్వీసుని లెక్కలోకి తీసుకోవడం లేదు. ఈ విషయాన్ని వాళ్లు ఎన్నిసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన, మీకు ఎలిజిబిలిటీ లేదంటున్నారు. ఇది న్యాయం కాదు, వాళ్లు ప్రత్యేకమైన సామాజిక వర్గానికి చెందిన వారు. ఆ ఉద్దేశంతోనే వారికి ప్రత్యేక డి.ఎస్.సి పెట్టారు. అన్నింటికీ వారి సర్వీసులను లెక్కలోకి తీసుకున్న తరువాత Automatic advancement scheme క్రింద తీసుకోకపోవడం న్యాయంకాదు కాబట్టి మీరు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని మీకు పిటిషన్ సమర్పించాను.

MR. CHAIRMAN: I will refer it to the Petition's Committee. Now, I will take-up Item No.II (1) Calling Attention to the matters of urgent public importance.

## రూల్.70, అత్యవసర ప్రజా ప్రాముఖ్యంగల విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చుట – మహిళలపై అత్యాచారాలపై చర్చ

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలపై నేరాలు, లైంగిక వేధింపులను పోలీసు శాఖ తీవ్రంగా తీసుకుంటున్నది. మహిళ పై నేరాలు, లైంగిక వేధింపులను నియంత్రించేందుకు పోలీసు శాఖ గట్టి చర్యలను తీసుకొంటున్నది. బాధితులను కాపాడి, పునరావాసం కల్పించడంలో పోలీసు శాఖతో కలిసి రెవెన్యూ శాఖ, వైద్య, ఆరోగ్య శాఖలు సహా మహిళా, శిశు సంక్షేమ శాఖ కూడా చర్యలను చేపడుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, మహిళల పై వివిధ నేరాల కింద, 2012 లో 12,916 కేసులు, 2013 లో 14,713 కేసులు, 2014 లో జూలై వరకు 8,317 కేసులు నమోదయినవి.

***** (para.3)

***** (para.4)

మహిళపై నేరాలు, లైంగిక వేధింపులను నిరోధించడానికి అంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది. కఠిన చర్యను తీసుకోవడమవుతున్నది.

అ) 100 సర్వీసు సౌకర్యంతో సహ, మహిళ హెల్ప్‌లైన్ విస్తృత ప్రచారంలోకి తీసుకురామడమయింది. ఎదైనా సమస్య లేదా ప్రమాదకర సమస్యను ఎదుర్కొంటున్న ఎవరైన బాలిక, మహిళ 1090కి ఫోన్ చేయవచ్చును. పోలీసు శాఖ వెంటనే స్పందిస్తుంది.

ఆ) అదనపు పోలీసు సూపరిండెంట్ బాధ్యుడిగా, ప్రతి జిల్లాలో ప్రత్యేక దళాలను ఏర్పాటు చేయాలని, హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ పోలీస్ డైరక్టర్ జనరల్ యూనిట్ అధికారులందరికీ ఆదేశాలు ఇచ్చారు.

ఇ) మహిళలపై నేరాలు, లైంగిక వేధింపులను సీనియర్ పోలీస్ అధికారులు నియత కాలంగా సమీక్షించి, సంచలనాత్మక కేసులలో నిందితుడిపై క్రిమినల్ చర్యతో సహా సహాయ, పునరావాసం గురించి ఆదేశాలను జారీ చేయడమవుతున్నది.

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, ఈ రోజు టీ.వి పెట్టగానే, లేదా దినపత్రికలు చదవగానే మొదట మనకు కనపడే అంశం మహిళలపై అత్యాచారం, లైంగికదాడులు ప్రముఖ వార్తలుగా మనం చూస్తున్నాము. ఒకప్రక్క మహిళలు ఎక్కడ గౌరవింపబడతారో అక్కడ ఉన్న ప్రజలు సుఖశాంతులతో జీవిస్తారు, ఆ ప్రాంతం సస్యశ్యామలంగా ఉంటుందని వేదాలు వల్లిస్తున్నాయి. కాని, కలియుగ ప్రభావమో, కాల మహిమో ఈ రోజు మహిళలు ఆటబొమ్మలుగా మారారు. ఈ రోజు మన హోం మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ చదివినప్పుడు ఇచ్చిన స్టేట్‌మెంట్‌కు జరుగుతున్న పరిస్థితులకు కొంచెం బాధాకరంగానే ఉంది. ఎందుకంటే లైంగికదాడులకు, అత్యాచారాలకు బలయిన మహిళలు, వారి కుటుంబసభ్యులు, వారి బంధుమిత్రాదులు ఏవిధం గా బాధపడుతున్నారో వాస్తవానికి ఈ సభసభ్యులందరూ రావాలని నేను మనవి చేస్తున్నాను.

***** para (3) and para (4) are expunged from records, as ordered by the Hon'ble Chairman vide C.No.02/expunction/council reporting/2014, dt.24-10-14.
Pl also see the Hon'ble Chairman's directions on the Floor of the House on 03-10-14 at 10.00 am.

అధ్యక్షా, 6 సంవత్సరాల బాలిక మొదలుకుని, 60 సంవత్సరాల వృద్ధురాలి వరకు ఈ లైంగిక దాడులకు బలి పశువులు అవుతున్నారు. అలాంటి వార్తలు టీవీల్లో విన్నప్పుడు గానీ, పత్రికల్లో చూసినప్పుడు గానీ ఈ సభ్య సమాజం సిగ్గుతో తలవంచుకోవాల్సిన పరిస్థితులు ఈ రోజున ఉన్నాయి. అధ్యక్షా, అనేక రకాల కేసుల్లో నేరస్థులను పట్టుకుంటున్నారు. ఈ రోజున ప్రపంచ జనాభాలో సగభాగమైన మేము అనేక రంగాల్లో ముందుకు వస్తున్నాము. విద్యా, ఉద్యోగ రంగాలతోబాటు, అంతరిక్షానికి ప్రయాణమయ్యే విషయంలోనూ మహిళలు పాలు పంచుకుంటున్నారు. గ్రామ సర్పంచ్ నుండి మొదలుకుని, పార్లమెంటు స్పీకర్ వరకు మహిళలే ఉంటున్నారు. కానీ లాభమేముంది అధ్యక్షా? ఎక్కడైనా చూడండి. మహిళలు లైంగిక దాడులకో, అత్యాచారాలకో గురౌతున్నారు. దీన్నిబట్టి చూస్తే, కాలక్రమేణా కలియుగ ప్రభావమో ఏమో గానీ వయస్సుతో బేధం లేదు, వావివరసలు లేవు. కామాంధుల కళ్లకు మహిళలు ఒక ఆటబొమ్మగా కనిపిస్తున్నారు. కాబట్టి, విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయిన ఈ మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని నేను కోరుతున్నాను. అధ్యక్షా, ఏదో కేసుల్లో దొరికినప్పుడు మేం కేసులు పెట్టామని, చట్టాలు చేస్తున్నామని చెబుతారు. చట్టానికి ఎవ్వరూ అతీతులు కారని అంటున్నారు. మరి ఈ చట్టాలన్నీ ఏం చేస్తున్నాయి?

అధ్యక్షా, గత డిసెంబరులో నిర్భయ కేసు ఢిల్లీలో జరిగింది. ఎంత దారుణం? భారత యువతంతా కలిసి పార్లమెంటునే ఆ కేసులో గజగజలాడించింది. దాని ఫలితంగానే నిర్భయ చట్టం ప్రవేశపెట్టడం జరిగింది. ఆ చట్టం ప్రవేశపెట్టినా ఇప్పటికీ ఎన్నో కేసులు మన దృష్టికి వస్తున్నాయి. అనేక రంగాల్లో చూస్తే, సాఫ్ట్‌వేర్ రంగంలో పని చేసే మహిళలున్నారు. కొంతమంది ఏమంటారంటే – అర్థరాత్రి పూట మహిళలు ఎందుకు బయటకు రావాలంటారు. సాఫ్ట్‌వేర్ రంగంలో వృత్తిరీత్యా వాళ్లు రాత్రిళ్లు కూడా పనిచేయాల్సిన పరిస్థితులుంటాయి. ఈ రోజు ఆడపిల్లలు అనేక రంగాల్లో పనిచేస్తున్నారు కాబట్టి, ఉద్యోగ రీత్యా ఇతర రాష్ట్రాలకు, పట్టణాలకు, విదేశాలకు కూడా వెళ్లడం జరుగుతోంది. అటువంటి పిల్లలకు తల్లిదండ్రుల, బంధువుల రక్షణ చాలా తక్కువగా ఉంటుంది. ఏదో అక్కడికి వెళ్లి అక్కడి పరిస్థితులకు అనుగుణంగా వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లలో వాళ్లు ఉండటం జరుగుతోంది.

(బెల్)

అధ్యక్షా, కొద్దిగా సమయమివ్వండి. మహిళలకు సంబంధించి మేమిచ్చిన కాల్ అటెన్షన్‌పై మాట్లాడుతుంటే, ఇక్కడ కూడా పురుషాధిక్యత అంటే కష్టం.

మిస్టర్ ఛైర్మన్: సభలో అయితే ఏదైనా మాట్లాడొచ్చు.

శ్రీమతి పి. శమంతకమణి: అధ్యక్షా సభలో మాత్రమే కాదు. ఒక మహిళగా నేను హోం మంత్రి గారిని అడుగుతున్నాను. మీరు చట్టాలను మార్చండి. మహిళల పట్ల జరుగుతున్న అన్యాయాలను మీ దృష్టికి తీసుకు వస్తున్నాము. చట్టాలను చేసేవారు ఇక్కడే ఉన్నారు. శాసన సభలో చట్టాలను తీసుకురావాల్సిందిగా నేను సభ్యులందర్నీ కోరుతున్నాను. ఈ బూజు పట్టిన చట్టాలను పక్కన పెట్టండి. అయ్యో పాపం అనేటటువంటి సానుభూతిని మహిళలు కోరడం లేదు. ఎక్కడికక్కడ బహిరంగంగా శిక్షిస్తే తప్ప, ఈ మానవ మృగాలకు బుద్ధి రాదు. ఇది ఎక్కడ జరుగుతోంది అధ్యక్షా?

అయ్యో పాపం అంటున్నారు. అంతా జరిగిన తరువాత, సినిమాల్లో చూపించినట్లుగా పోలీసులు విజిల్స్ వేసుకుంటూ వస్తారు. ఏం లాభం, సంఘటన జరిగినప్పుడు రావాలి గానీ. ఇప్పుడే హోం మంత్రి గారు చెప్పారు. అలాంటి వేధింపుల బారిన పడిన మహిళలు 1090కు ఫోన్ చేస్తే, వెంటనే కొత్త పోలీస్ వ్యవస్థ స్పందిస్తుందని అన్నారు. ఈ విషయం హర్షదాయకమైనది, మేం కూడా దీన్ని ఆహ్వానిస్తున్నాము. అమెరికాలో ఒక ప్రైవేటు సంస్థ ఏర్పాటు చేసిన విధంగా, మన డిజిపి జె.వి.రాముడు గారు కూడా అదే విధమైన వ్యవస్థని ఆంధ్రప్రదేశ్‌లోనూ అమలు చేస్తామని చెప్పడం జరిగింది. కాబట్టి, ఏది ఏమైనా ఇతర దేశాల్లో అమలు చేసినట్లుగా బహిరంగంగా కఠిన శిక్ష విధిస్తే తప్ప, ఈ క్రూర మృగాలకు సిగ్గు రాదు. ఎవరైనా అటువంటి శిక్షలు చూసినప్పుడు మొదట భయపడతారే తప్ప, వారిలో మార్పేమీ రావడం లేదు.

చిన్న పిల్లల్ని మొగ్గలోనే తుంచుతున్నారు. ఆరేళ్ల బాలికను పక్కింటి వాడు చాక్లెట్లు ఎరగా చూపించి లైంగిక దాడులకు పాల్పడుతున్నాడంటే, అత్యాచారాలకు పాల్పడుతున్నాడంటే, సమాజం ఎటువైపు పోతుందో ఒక్కసారి ఆలోచన చేయాల్సిందిగా కోరుతున్నాను. ఏదో జరిగింది కాబట్టి, ఈ పొద్దు చేస్తామంటే కాదు. నేను ఇటీవలే దృశ్యం అని ఒక సినిమా చూడటం జరిగింది. అందులో ఒక చిన్న సంఘటన జరిగింది. తన కూతుర్ని చెరబట్టబోయిన కామాంధుడికి అడ్డుపోయిన తల్లినే అతడు కోరుకున్న పరిస్థితిని చూశాము. ఆ సినిమా చూసినంత వరకు ప్రతి తల్లీతండ్రి, ప్రతి యువతీ కూడా వాస్తవానికి దగ్గరగా వెళ్లి ఒళ్లు గగుర్పొడిచిన సందర్భంగా ఆ దృశ్యం ఉండింది. అటువంటి చిత్రాలు ఈనాటి సమాజానికి అవసరం. కాబట్టి, కేవలం ఏదో ఒక చట్టం మేం పెట్టాం అనుకోవడం కాదు. మీరు ఏదన్నా చూడండి. మేం దర్యాప్తు చేస్తున్నాం. నేరస్థుల్ని రిమాండుకు పంపించాం అంటారు. వాళ్లని రిమాండుకు పంపుతూనే వాళ్లకి బెయిల్ వచ్చేస్తుంది. నేరం చేసిన వాడు హాయిగా, అత్యాచారం చేసిన పిల్ల తల్లిదండ్రుల ముందు, అన్యాయమైన ఆ ఆడ పిల్ల ముందు కాలర్ ఎత్తుకుని తిరుగుతున్నాడంటే, మనం ఏం చేస్తున్నాం అధ్యక్షా? ఏదో వస్తున్నాం, పోతున్నాం అనేది కాదు. ఈ వ్యవస్థలో, ఈ ప్రపంచంలో సగభాగమైన మాకు గౌరవం లభించనప్పుడు ఎప్పటికప్పుడు మాకు అనిపిస్తూ ఉంటుంది. మేం నిజంగా జనారణ్యంలో తిరుగుతున్నామా, సమాజంలో తిరుగుతున్నామా అన్న బేధమే లేకుండా పోయింది. ఏదన్నా అంటే కాలమహిమ అంటారు. ఏం కాలమహిమ అధ్యక్షా? తప్పతాగి, క్రమశిక్షణ లేకుండా జరిగే చర్యలివి. ఇలాంటి వాటికి పాల్పడే వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. బహిరంగంగా శిక్షలు విధించాలి. దుబాయ్ వంటి దేశాల్లో ఇలాంటి లైంగిక నేరాలకు శిక్ష చాలా కఠినంగా ఉంటుంది. ఏమంటే మన వాళ్లు సానుభూతి అంటారు. తమ బిడ్డలకు జరిగిన అన్యాయాల్ని గురించి తల్లిదండ్రులు చాలా కుటుంబాల్లో మా అమ్మాయికి ఈ అన్యాయం జరిగిందని చెప్పలేకపోతున్నారు. ఎంత జరిగినా న్యాయమనేది సరిగ్గా జరగడం లేదు.

నిర్భయ చట్టాన్ని సరైన పద్ధతిలో అమలుపర్చడం లేదు. నేరస్థుల్ని కఠినంగా శిక్షించడం లేదు. నేరస్థుల్ని రిమాండుకు పంపించే విషయంలో, దర్యాప్తులో కట్టలు కట్టలుగా పత్రాలుంటున్నాయి గానీ, ఏ ఒక్కరికీ కఠిన శిక్షలు పడటం లేదు. కాబట్టి, టైం బౌండ్ పెట్టుకోండి. ఇలాంటి కేసుల్లో ముఖ్యంగా లైంగికదాడులు, అత్యాచారాలు జరిగిన కేసుల్లో త్వరగా దర్యాప్తు పూర్తి చేసి, త్వరగా నేరస్థులను పట్టుకుని, వాడు ఎంత గొప్ప శ్రీమంతుడి కొడుకైనా, ఎంతటివాడైనా అతని మీద కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా నేను హోం శాఖా మంత్రి గారిని కోరుతున్నాను. లేకపోతే, మహిళగా పుట్టడమే శాపమా, ఆడపిల్ల పుట్టడమే తల్లిదండ్రులు చేసుకున్న పాపమా అన్న

భావన వాళ్ల మనస్సులో కలుగుతోంది. ఇక్కడే ఆరోగ్య శాఖామంత్రి గారు కూడా ఉన్నారు. మరి ఆడపిల్ల పుడుతోందంటే, చాలా అబార్షన్లు అవుతున్నాయి ఇవన్నీ చూసే బదులు మొగ్గలోనే తుంచేస్తే పోతుందనే కఠినమైన నిర్ణయాలకు వస్తున్నారు. కారణమేమంటే, ఆడ బిడ్డను పువ్వులా సాకి, ఒక ఉన్నతమైన స్థితికి తీసుకురావాలనుకున్నప్పుడు, వాళ్లను మొగ్గలోనే చిదిమేస్తున్న ఈ మానవ క్రూర మృగాల మధ్య తమ బిడ్డ బ్రతుకుతుందనే ఒకరకమైన నిరాశా, నిస్పృహలతో ఆడపిల్లల తల్లిదండ్రులున్నారు. కాబట్టి, నేను హోం శాఖామంత్రి గారికి చెబుతున్నాను. చెబుతున్నాం, చేస్తున్నాం, దర్యాప్తులో ఉందనేవన్నీ మాటలన్నీ మామూలే. ఇవన్నీ కాదు. టైం బౌండ్ పెట్టుకుని లైంగిక దాడుల కేసుల్లో వెంటనే దర్యాప్తు చేయాలి. వెంటనే నేరస్థులను పట్టుకోవాలి, కఠిన శిక్ష విధించాలని కోరుకుంటున్నాను.

మ.12.20

ప్రెస్‌వాళ్లు కూడా సరైన విధంగా స్పందించడం లేదు. నలుగురు వెళ్లి ప్రెస్‌లో మాట్లాడితే ఫొటో వేశారు. అలాకాకుండా మహిళల గురించి మాట్లాడేటప్పుడు ప్రెస్‌వారు కూడా స్పందించాలని కోరుతున్నాను. ఏదో నాలుగు వాక్యాలు మాట్లాడారు అని కాకుండా ఏ సబ్జెక్ట్ మీద మాట్లాడారు, వారు ఏం కోరారనేదానిమీద కూడా వార్తలు వస్తే సమాజంలో ఉన్న మహిళలు కూడా చదువుకుని సంతోషిస్తారని తెలియచేస్తున్నాను. హోంశాఖ మంత్రిగారు చాలా మెత్తని వారు. కానీ, ఈ విషయంలో మెత్తగా ఉండకుండా కఠిన హృదయంతో ఉండాలని, బూజుపట్టిన చట్టాలను పక్కనపెట్టి కఠిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : క్లారిఫికేషన్లంటే రెండు, మూడు అడగాలి. సబ్జెక్ట్ అందరికీ తెలుసు. చట్టాలున్నాయి, కానీ పనిచేయడం లేదని అంటున్నారు. మరి, ఆ చట్టాలు పనిచేయాలంటే ఈ విధంగా చేయమని సలహాలు ఇవ్వాలి. ప్రత్యేకమైన విభాగాలు పెట్టి, నిజాయితీగల అధికారులకు ఇన్సెంటివ్స్ ఇవ్వమని చెప్పండి. "యత్రనార్యస్తు పూజ్యంతే తత్ర రమన్తి దేవతాః", ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో, అక్కడ దేవతలు నివశిస్తారు అని అర్థం. అంటే, మనం ఏడుకొండలు నడవవలసిన పనిలేదు. ఆ మాట చెబితే చాలు. మిగతాది చెప్పక్కర్లేదు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, విత్తుముందా చెట్టుముందా అంటే ఎవరూ చెప్పలేరు. విత్తులేనిదే చెట్టు ఎక్కడినుండి వస్తుంది? చెట్టులేనిదే విత్తు ఎక్కడనుండి వస్తుంది? పురుషుడు ముందా స్త్రీ ముందా అంటే కూడా పురుషులు లేనిదే స్త్రీలు లేరు, స్త్రీ లేనిదే పురుషులు లేరు. నిజానికి స్త్రీ లేనిదే పురుషుడు లేడు. ఎవరినైనా నవమాసాలు మోసి, కని, పెంచేది తల్లి గానీ, తండ్రికాదు. తండ్రి, తల్లితో సుఖాన్ని మాత్రమే పంచుకుంటాడు. కానీ, గర్భందాల్చి ఒకసారి కాదు 15సార్లు పునర్జన్మనెత్తి బిడ్డలకి జన్మనిచ్చిన తల్లులు కూడా ఉన్నారు. బిడ్డ పుట్టగానే ఉంగా ఉంగా అంటూ ఏడిచే బిడ్డకి పాలిచ్చేది తండ్రి కాదు తల్లి. తన రక్తాన్ని పాలగా మార్చి పాలిచ్చే తల్లి, ఆ బిడ్డకు నడక నేర్పి అక్షరాలు నేర్పుతుంది. కాబట్టి మనం తండ్రికన్నా తల్లికి రుణపడి ఉంటాము. అటువంటి స్త్రీ తల్లిగా, జీవిత భాగస్వామియైన భార్యగా, అనురాగం పంచే చెల్లిగా పురుషుడి జీవితంలో శక్తి రూపిణిగా ఉంటుంది. అటువంటి స్త్రీకి అన్యాయం జరిగినప్పుడు, స్త్రీని హింసపెట్టినప్పుడు చాలా బాధ కలుగుతోంది. ఢిల్లీలో నిర్భయ విషయమే గానీ, హైదరాబాదులో జరిగిన విషయమే గానీ, గ్రామ గ్రామాన మహిళలపట్ల జరుగుతున్న అత్యాచారాలను తలుచుకుంటుంటే ఇది మహిళల సమస్య కాదనిపిస్తున్నది. కన్నకూతురిపై జరిగిన దారుణానికి ఓ

కన్నతండ్రి ఆవేదన, చెల్లిపై జరిగిన దాడికి అన్న ఆక్రోశం, తన మనవరాలికి జరిగిన హింసపై తాతకు ఆవేదన తప్పకుండా ఉంటుంది అధ్యక్షా. కాకపోతే, మహిళలు ఏడుస్తారు, మగవాళ్లు ఏడవకపోవచ్చు. ప్రతి ఒక్కరు నా చెల్లిలాంటి మహిళ, తల్లిలాంటి మహిళ, నా బిడ్డ వంటి మహిళ అని భావించిన చెందిన రోజున ఇటువంటి అన్యాయాలకు తెరపడుతుంది. మగవారు, ఆడవారు కూడా స్పందించవలసిన అవసరం ఉన్నది. కానీ, ఇవాళ కొంతమంది మృగాళ్ల వల్ల మహిళల పట్ల అత్యాచారమనేది అంటువ్యాధిలాగా ప్రబలిపోతున్నది. మా చిన్నతనంలో టి.బి. వ్యాధి ఎక్కువగా వచ్చినప్పుడు ఇంటింటికి వచ్చి మీ ఇంట్లో టి.బి. ఉందా, మలేరియా ఉందా, ఇంజెక్షన్ చేయించుకోండి అని ఆ వ్యాధులపట్ల అవగాహన కల్పించి వాటిని రూపుమాపారు. ఆ తరువాత ఎయిడ్స్ మహమ్మారి వస్తే –నోరు తెరవండి, వ్యాధి ఉందని చెప్పండి, వైద్యం చేయించుకోండి అని ప్రచారం చేసి ఆ వ్యాధిని తరిమికొట్టే ప్రయత్నం చేస్తున్నాము. ఒక పక్క నిర్భయ చట్టం వచ్చినా, పోలీసు యంత్రాంగం మూడవ కన్ను తెరుస్తున్నా, న్యాయస్థానాలు చట్టాలను ఎలుగెత్తి చెబుతూ వాటిని అమలు చేస్తున్నా ఇంకా ఇంకా మహిళలపట్ల దారుణమైన హింస జరుగుతుంటే ఇది కూడా ఒక అంటురోగంలాగా నాకు అనిపిస్తున్నది.

"కలకంఠి కంట కన్నీరొలికిన సిరి ఇంటనుండ నొల్లదు సుమతీ" అన్నారు. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు నివసిస్తారన్నది ఆర్యోక్తి. పెద్దవాళ్లు మనకి ఇన్ని చెప్పినా ఆచరణలో మాత్రం ఏమీ కనబడడం లేదు.

*****

రైలులో ప్రయాణిస్తున్నా రక్షణలేదు. రైల్లో బాత్రూములోకి తీసుకువెళ్లి మానభంగం చేసి రైల్లోంచి తోసివేస్తారా? ఆటోలో వెడుతుంటే రక్షణ లేదా? టాక్సీలో, బస్సులో రక్షణ లేదా? హాస్పిటల్‌లో రోగికి రక్షణ లేదా? హాస్టల్‌లో ఉండే బిడ్డకి, టీచర్‌నుండి విద్యార్థికి, కన్నతండ్రినుండి కన్నబిడ్డకి రక్షణలేదంటే ఎలా అధ్యక్షా? ఏం మాయరోగమిది? ఈ సమాజంలోని ప్రతి ఒక్కరు దయచేసి ఆలోచించాలి. ఇది కొత్త విషయం కాదు, తెలియని విషయం కాదు. ఈ సభల ద్వారా మీలాంటి పెద్దల సమక్షంలో ఇంతమంది సోదరుల సమక్షంలో నేను ఒక్క విషయం చెప్పదల్చుకున్నాను. ప్రతి ఇంట్లో ఆడపిల్లలుంటారు. ఇటువంటి సంఘటనలు ఎంత వేదన కలిగిస్తాయో అందరికీ తెలుసు. చాలామంది బయటకు చెప్పుకోలేరు. తమలోతాము క్రుంగిపోతుంటారు. ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇలా జరిగిందట కదా అని అందరూ అంటుంటే పెళ్లిళ్లు కావు. వారి భవిష్యత్తు ఏమిటి? వారి జీవితం ఎలా? మానభంగం చేయడం, ప్రాణాలు తీయడం మామూలైపోయింది. ఆడపిల్లలకు ఎందుకీ దురదృష్టమో నాకర్థంకావడం లేదు. ఆడపిల్లగా పుట్టేకన్నా అడవిలో మానై పుట్టడం నయమనేవాళ్లు. కానీ, దేశానికి రాష్ట్రపతిగా ఒక మహిళ ఉన్నప్పుడు,దేశ ప్రధానులుగా, యుపిఏ ఛైర్‌పర్సన్‌గా, స్పీకర్‌గా, లోక్‌సభ రాజ్యసభలలో ఎంతో ఉన్నత పదవులు అధిరోహించిన మహిళలు ఉంటున్న ప్రస్తుత సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న దారుణాలను ఏమనాలి? సనాతన సాంప్రదాయం గల కుటుంబంలో పుట్టిన బెనజీర్ భుట్టో పాకిస్తాన్‌లో ప్రధాని అయ్యారు. నాగరికత ఇంతగా పెరిగిన ఈ రోజుల్లో కూడా మహిళలపట్ల దారుణంగా అవమానాలు జరుగుతున్నాయంటే ఇంతకన్నా దౌర్భాగ్యం ఏముంటుంది అధ్యక్షా? సీతకి తప్పలేదు రావణాసురుడి నుండి తిప్పలు. ద్రౌపదికి తప్పలేదు దుర్యోధన, దుశ్శాసనులనుండి తిప్పలు.

---

***** expunged from records, as ordered by the Hon'ble Chairman vide C.No.02/expunction/council reporting/2014, dt.24-10-14.
Pl also see the Hon'ble Chairman's directions on the Floor of the House on 03-10-14 at 10.00 am.

శకుంతలకు తప్పలేదు దుష్యంతుడినుండి అవమానాలు. ఆడవాళ్లకు ఎందుకీ బాధలు? ప్రేమించి మోసం చేయడం, బలవంతంగా మద్యం తాగించి అత్యాచారాలు చేయడం సాధారణమైపోతున్నాయి. ఈ విధంగా అన్యాయాలు జరుగుతుంటే, బయటకు చెప్పుకుంటే పరువు పోతుందేమో, పెళ్లిళ్లు కావేమోనని, జరిగిన ఘోరాలను కడుపులోనే దాచుకుని లోలోపలే క్రుంగిపోయే ఆడపిల్లల తల్లిదండ్రులు ఆకాశరామన్న ఉత్తరాలు రాస్తున్నారు. ఒకసారి శ్రీమతి సుశీల, ఉమెన్ కమీషనర్ గారి దగ్గరకు మేము వెడితే ఆవిడ కొన్ని అప్లికేషన్లు చూపిస్తే నాకు చాలా బాధకలిగింది. ఇటువంటివి జరుగుతాయా అని ఒకప్పుడు అనుకునేవాళ్లం. కానీ, నేడు ఉమెన్ ప్రొటక్షన్ సెల్ ఉన్నది, మహిళా కమీషన్ ఉన్నది, పోలీసు అధికారులలో చాలామంది ఆడవాళ్లు ఉన్నారు. డాక్టర్లు, లాయర్లుగానే కాకుండా అంతరిక్షయానం చేసే మహిళామణులు ఉన్నారు. లోకసభ, రాజ్యసభ, శాసనసభ, శాసనపరిషత్తులో మాలాంటి మహిళలు ఎంతోమంది ఉన్నారు. దేశ పురోగతిలో మహిళలు ఇంత ముందుకు వస్తున్నా మహిళలపట్ల ఇంతటి ఘోరాలు జరుగుతుంటే రోజూ ఇవి మామూలే అని చూస్తూ ఊరుకుందామా? ఇవాల్టి న్యూస్‌పేపర్ రేపటి వేస్ట్ పేపర్ అని పక్కన పడేద్దామా? ఇవాల్టి బ్రేకింగ్ న్యూస్‌లో వచ్చింది కదా అని రేపటికి మర్చిపోదామా? ఎలా అధ్యక్షా? ఏం చేద్దాం? మాకేమీ అర్థం కావడం లేదు. ఇవాళ ఇక్కడ హైదరాబాదు నగరంలో అన్యాయం జరిగింది. ఇక్కడ హోంమంత్రిగారు ఉన్నారు. వారికి చెబుతున్నాము. రేపు తెలంగాణా హోంమంత్రిగారిని కూడా కలుస్తాము. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారిని కలిశాము. తెలంగాణా ముఖ్యమంత్రిగారిని కూడా కలుస్తాము.

*********

వరంగల్ జిల్లాలో అమ్మాయిలమీద యాసిడ్ దాడి జరిగినప్పుడు నేను వెళ్లి ఆ అమ్మాయిని హాస్పిటల్‌లో జాయిన్ చేసి కన్నీళ్లు పెట్టుకోవడం అందరూ చూసే ఉంటారు. ఆ తరువాత నేను, శ్రీ ఎర్రబెల్లి దయాకర రావు ఆ అమ్మాయి అంత్యక్రియలలో కూడా పాల్గొన్నాము. యాసిడ్ దాడి చేసిన పిల్లలపై ఎన్‌కౌంటర్ జరిగినప్పుడు, వారి మృతదేహాలను తీసుకువెళ్లవలసిన సందర్భంలో, వాళ్ల తల్లిదండ్రులు వాడు మా బిడ్డ కాదు, మేము తీసుకువెళ్లమని అన్నారు. ఆవిధంగా పిల్లల తల్లిదండ్రులు కూడా కర్కశంగా ఉన్ననాడు ఈ సమాజం బాగుంటుంది. పిల్లలు ఈ విధంగా తయారవడానికి తల్లితండ్రుల పెంపకం అని నేననను, పరిసరాల ప్రభావం అని కూడా నేన అనడం లేదు. సినిమాలు, టివిలు చూసి ఇలా తయారయ్యారని కూడా అనను. ఎందుకంటే అందరూ అలా అవడం లేదుగా? వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని పోలీసు అధికారులు, హోంమంత్రిగారు మన పరిధిలో లేదు అని అనుకోకుండా బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నాను. ఇరు ప్రాంతాల పోలీసు అధికారులు ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు, ఇద్దరు ముఖ్యమంత్రులు ఈ సంఘటనపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, లేకపోతే మహిళ సంఘాలు స్వచ్ఛంద సేవా సంస్థలే కాకుండా ఆడ, మగ అనే తేడా లేకుండా అందరితో కలసి చర్చించి దీనిపై కఠినమైన నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని నేను మనవిచేస్తున్నాను.

---

********* expunged from records, as ordered by the Hon'ble Chairman vide C.No.02/expunction/council reporting/2014, dt.24-10-14.
Pl also see the Hon'ble Chairman's directions on the Floor of the House on 03-10-14 at 10.00 am.

కౌన్సిలింగ్ చేయవలసిన అవసరం వుంది. తల్లిదండ్రులకే కాదు, ఇటువంటి సంఘటనలు జరుగకుండా, జరిగితే ఏమౌతుందోనని భయపడేటట్లు చేయాలి. బెయిల్ తెచ్చుకోవడం, రాజకీయనాయకుల అండదండతో రావడం, లాయర్లు కూడా కొంతమంది ఏ మాత్రం దయాదాక్షిణ్యం లేకుండా వాళ్ల తరపున మాట్లాడటం భరించలేనటువంటి విషయం . అందుకోసం ఈ సభ ద్వారా అందరిని మాట్లాడించండి. ప్రతిపక్షం వారిని కూడా మాట్లాడనివ్వండి. ఇటువంటి హృదయవిదారక సంఘటనలలో, విషయాలలో మేము నలుగురి పేరు ఇచ్చామని కాకుండా ఈ విషయం మీద అందరు మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఇటువంటివి పునరావృ తం కాకుండా, ప్రతి ఒక్కరు స్త్రీల జోలికి వెళ్లకుండా వుండాలనే విధంగా వ్యవస్థ వుండాలి. కాబట్టి ఈ ప్రభుత్వం, హోంశాఖ బలోపేతంగా వుండాలని, ఇటువంటి సంఘటనలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని, అమ్మాయిలకు, మహిళలకు రక్షణ కల్పించాలని, ఆ రక్షణ కల్పించడానికి పురుషులందరు తమ చెల్లి, బిడ్డ, అమ్మలను గుర్తు తెచ్చుకోవాలని, ప్రతి ఒక్కరూ మహిళలకు అండగా వుండాలని కోరుకుంటున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః మొన్న ఆగస్టు 15 వ తేదీన కేశవ్ మెమోరియల్ హైస్కూల్ వాళ్లు నారాయణగూడలో ఒక సెమినార్ ఏర్పాటు చేశి, నన్ను ముఖ్య అతిథిగా పిలిచారు. మీరు పదే పదే చెబుతుంటే అదే గుర్తుకు వచ్చింది. దానికి అధ్యక్షత వహించింది జస్టిస్ శ్రీ నర్సింహారెడ్డి గారు. మహిళలు, శిశువులు సబ్జెక్టు. వారిపై సమాజం బాధ్యత ఎంత. మౌనం పక్కన బెట్టు. ఒక దేశం యొక్క ప్రగతిని, అభివృద్ధిని లెక్కపెట్టాలంటే, అందరిని గురించి కాక, ఆ దేశంలోని మహిళల అభివృద్ధి ఎంతో గుర్తిస్తే ఆ దేశ అభివృద్ధిని గుర్తించినట్లే అని డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పిన మాటను గుర్తు చేశాను. అక్కడ వున్న వాళ్లేమో ఇల్లాలిని చూస్తే, ఇంటిని చూచినట్లు అవుతుందని అన్నారు. ఇది పాతసామెత ,సత్య కాలం నుంచి వచ్చిన మాట. ఒక ఇల్లాలిని చూస్తే, ఆ కుటుంబము, ఆ కుటుంబ నాగరికత, వ్యవస్థే అర్థమవుతుంది. కాబట్టి మనం మొదటి నుంచి స్త్రీని గౌరవిస్తున్నాము. ఈ మధ్యలో తేడా ఎందుకు వచ్చింది, దీనికి సమాజ బాధ్యత ఎంత, ఎంతవరకు మనం చేయాలి. ప్రభుత్వ హయాంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులున్నా, పోలీసు వ్యవస్థ వున్నా ప్రజలలో సామాజిక బాధ్యత, ఆధ్యాత్మిక చింతన రావాలి. తిరుపతి వెళ్లినప్పుడు ఒక సీనియర్ ప్రొఫెసర్ నాతో " భక్తుల సంఖ్య పెరిగిపోతుంది, అలాగే క్రైం రేటు కూడా పెరుగుతుంది " అన్నారు. నేరాలు పెరుగుతున్నాయి అలాగే భక్తుల సంఖ్య కూడా పెరుగుతుంది. దీనికి అర్థం ఏమిటి. నేరాలనుండి తప్పించుకోవడానికి దేవుణ్ణి ఆశ్రయిస్తున్నారు.

శమంతకమణిః గుళ్లు కూడా ఎక్కువైపోయాయి.

మిస్టర్ ఛైర్మన్ః కాబట్టి, పోలీసు వ్యవస్థ పటిష్టంగా వుండాలి, అలాగే తీర్పులు కూడా వెంటనే వెలువడాలి, కఠినమైన శిక్షలు విధించాలి. మహిళలు అన్నిరంగాల్లో ముందడుగు వేసి, నాయకత్వం వహించాలి. మహిళలు అక్షరాస్యులై వుండాలి.

శ్రీమతి అంగూరి లక్ష్మీ శివ కుమారి : అధ్యక్షా, మహిళలపై జరుగుతున్న అత్యాచారాల గురించి మాట్లాడటానికి నాకు అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదములు. ఈ రోజు శ్రీమతి శమంతకమణి గారు, శ్రీమతి రాజకుమారి గారు చెప్పినట్లు ఈరోజు మహిళలు అంతరించిపోతారేమోనన్న భయానకస్థితిలో వున్నారు. చాలావరకు పోలీసుశాఖ వారు ఎంత మేరకు మహిళలకు రక్షణ కల్పిస్తున్నారు అనే అంశాన్ని తీసుకుంటే ఒక మహిళ పోలీస్‌స్టేషనుకు వెళితే, పోలీసులు ఆమె మాట వినకపోవడం, ఆమెను అవమాన పరిచే రీతిలో పోలీసు శాఖ కూడా వుందని నేను మనవి చేస్తున్నాను. ఒక మహిళ ఏదైనా సమస్యతో పోలీసుస్టేషనుకు వెళ్లినపుడు, ఆమెకు ఓదార్పు నిచ్చే విధంగా పోలీసుస్టేషను వుండాలని మీద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. మహిళా సంఘాల ద్వారా మహిళలకు మేలు చేసే పనులు చాలా చేశాము. ఒక సమస్య వస్తే ఏవిధంగా ఎదుర్కోవాలనే అంశం మీద మహిళలకు కౌన్సిలింగ్ ఇచ్చాము. అయితే ఇప్పుడు మంత్రిగారు చెప్పిన 1090 అనే నెంబరు, వారు చెప్పేవరకు మాకు తెలీదు. కాబట్టి ఈ నెంబరు అందరికీ తెలిసేవిధంగా, రహదారుల వద్ద, వీధులలోను, ప్రతి ఇంటి మీ వుండేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను. ఈ రోజు ప్రతి మహిళ దగ్గర సెల్‌ఫోన్ వుంటుంది కనుక, అందరి సెల్‌ఫోన్స్‌లోను ఈ నెంబరు ఉండేలా చూడాలి. ఎక్కడైనా సమస్య వస్తే వెంటనే ఆ నెంబరుకు ఫోన్ చేస్తే స్పందించే విధంగా వుండాలి. అంతేగాక, నిర్భయ చట్టం మీద ప్రజలకు అవగాహన కల్పించేందుకు, కళాజాతుల కార్యక్రమం ఏర్పాటు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇలా చేయడం వల్ల అందరికి తెలుస్తుంది. ఈ విషయాన్ని ప్రజలలోకి తెసుకువెళ్లేందుకు ప్రత్యేక కమిటీ వేసి మహిళా సంఘాలు, స్వచ్ఛంధ సంస్థల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలి. మహిళలు చాలా భయాందోళనలో వున్నారు. పట్టపగలు కూడా ప్రయాణం చేయడానికి మహిళలు భయపడుతున్నారు. దీని మీ ద తక్షణమే చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి బలశాలి ఇందిరః అధ్యక్షా, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై మాట్లాడేందుకు అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. "యత్ర నార్యంతు పూజ్యతే, తత్ర రమంతు దేవతః" అని పురాతకాలం నుంచి కూడా స్త్రీకి ఒక ఉన్నతమైన స్థానం యిచ్చి, స్త్రీని దేవతగా ఆరాధించడం మన సంస్కృతి. అయితే, అనాదిగా స్త్రీల మీద జరుగుతున్న అత్యాచారాలు, అణచివేతలను ఎదుర్కోవడానికి గతంలో శ్రీ రాజారామమోహన్‌రాయ్ గారు సతీసహగమనాన్ని నిరోధించడానికి, ఆ తరువాతి కాలంలో శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు గారు విధవ పునర్వివవాహాన్ని ప్రోత్సహిస్తూ, స్త్రీ విద్యను ప్రోత్సహిస్తూ పూలేగారు లాంటి ఎందరో సంఘసంస్కర్తలు కృషిచేశారు.

మ.12.40

అయినప్పటికీ, విపరీతమైన ధోరణులలో ఇప్పుడు జరుగుతున్న అకృత్యాలను ప్రతిఘటించడానికి అవసరమైన మనోబలాన్ని మళ్లీ సమాజం నుంచే స్త్రీలు కోరుకుంటున్నారు. ఆడపిల్ల కుటుంబానికి భారమైపోందనే ఉద్దేశ్యంతో ఆడశిశువులను భ్రూణహత్యలు చేసే పరిస్థితులు ఉండగా, గత పది సంవత్సరాల క్రితం నుంచి అధికారంలో ఉన్న ప్రభుత్వాలు "ఆడపిల్లను కనండి, మీ కుటుంబానికి భారం కాకుండా మేము వారిని సంరక్షిస్తామని చెబుతూ" 'బంగారుతల్లి' వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను ప్రోత్సహించడం జరిగింది. అయితే, ఆడపిల్లను కనడానికి ఇచ్చినటువంటి ఆ రక్షణ, బాధ్యత, భద్రత అనేది వారిని పెంచుకోవడానికి, వారు బ్రతకడానికి

కూడా ఆ భద్రత కల్పించే విధంగా ప్రభుత్వాలు సరైన కృషిచేయాలని ఈ సందర్భంగా తమరిద్వారా మనవిచేస్తున్నాను. ఎక్కడైనా ఒక అత్యాచారం జరిగితే, దానిని బయటపెట్టడం వల్ల వారి కుటుంబ జీవితాన్ని పాడుచేసుకోవలసి వస్తుందని ఆ బాధితులు, కుటుంబసభ్యులు ముందుకు రావడంలేదు. అలాగే, ఈ సమాజంలో ఎన్నో అవమానాలను భరించవలసివస్తుందని ఉద్దేశ్యంతో మహిళలు వారికి జరిగిన అన్యాయాన్ని, జరుగుతున్న అన్యాయాలను బయటకు చెప్పుకోలేని నిస్సహాయులైన పరిస్థితిలో వారున్నారు.

అధ్యక్షా, నేడు టెలివిజన్‌లో మనం అనేక నేరాల గురించి చిత్రీకరణలతోపాటు చూడడం జరుగుతోంది. ఎందుకంటే, ఆ నేరగాళ్లు మహిళలపై చేసిన అకృత్యాలను వీడియో తీసి మరీ వారివద్ద భద్రపరచుకున్నారు. అటువంటి వీడియోలు పోలీసుల వద్ద కూడా ఉన్నాయి. అయితే, వాటికి సంబంధించి ఎవరూ కేసులు పెట్టడానికి ముందుకు రాలేదనే ఉద్దేశ్యంతో పోలీసులు కేసులు నమోదుచేయకపోవడం అనేది చాలా అన్యాయమైన విషయం. మనవద్ద సరైనటువంటి, సహేతుకమైన ఆధారాలు, సాక్ష్యాలు అందుబాటులో ఉన్నప్పుడు వాటిని వెంటనే సుమోటాగా తీసుకుని కేసులు నమోదు చేయవలసిన అవసరముంది. ఆ విధంగా చేసినప్పుడు మాత్రమే మహిళలపై అకృత్యాలను నిరోధించగలుగుతాము. రాజద్రోహ నేరం కంటే కూడా ఎక్కువగా ఈ నేరాలను ప్రభుత్వం పరిగణించవలసిన అవసరముంది. సెల్‌ఫోన్ ద్వారా పోలీసులకు సమాచారాన్ని పంపి మహిళలు రక్షణ సహాయం పొందగలిగే సర్వీసును గౌరవ హోంశాఖా మంత్రిగారు రాజమండ్రి అర్బన్ ఏరియాలో ప్రారంభించడం జరిగింది. సభ్యురాలు శ్రీమతి లక్ష్మీశివకుమారిగారు ఇంతకుముందు చెప్పినట్లుగా, ఆ సౌకర్యాన్ని మహిళలందరికీ అందుబాటులోకి తేవలసిన అవసరముందని నేను తమరిద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

బ్రిటీష్‌వారు పరిపాలించిన కాలంలో కొన్ని ordeal punishments అమలులో ఉండేవి. దొంగతనానికి పాల్పడితే, చేయి తీసేయాలి, అత్యాచారం చేస్తే, కాలు తీసేయాలి, ఏదైనా రాజద్రోహం చేస్తే, పొయ్యి కింద మంటను పెట్టి వారిని పొయ్యిమీద కూర్చోబెట్టి ఉడకబెట్టేవారు. ఖచ్చితంగా అటువంటి punishments ను మనం కూడా అమలు చేయవలసిన అవసరముంది. ఎందుకంటే, సమాజంలో ఉన్న విద్రోహులు అనైతికమైన పరిస్థితుల్లో మహిళలపై చేస్తున్న అకృత్యాలు, అత్యాచారాలు మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా చేయాలని అంటే అటువంటి ordeal punishments ను మనం కూడా ప్రవేశపెట్టవలసిన అవసరముందని ఈ సందర్భంగా తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ రకమైన బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని ఈ సందర్భంగా తమరిద్వారా మనవిచేస్తున్నాను.

MR. CHAIRMAN: The Ministers brought to my notice that today at 2-30 p.m. there was a Cabinet Meeting. Therefore, I will adjourn the House at 1.30 p.m.

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, ఇది ఎంత complex issue అయిపోయిందంటే, దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే ఇది పరిమితం కాదు. చాలా widespread గా వచ్చేసింది. "మానవాళికి ధర్మమూ, న్యాయమూ, జ్ఞానమూ ఇచ్చిన వాళ్లం మనమే" అని మనం vedic time నుంచి చెబుతూనే ఉన్నాము.

మిస్టర్ ఛైర్మన్: సభ్యురాలు సత్యహరిశ్చంద్ర వరకూ చెప్పారు.

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, అవును, చాలా భావోద్వేగంతో సోదరి సభలో మాట్లాడడం జరిగింది. But, it deserves. ఈ అంశం అటువంటిది. నేడు జరుగుతున్న సంఘటనలు అటువంటివి. ఇది కేవలం ప్రభుత్వంతోనే అయ్యేది కాదు, సమాజం కూడా బాధ్యత వహించాలని మీరు చెప్పారు. ఇటువంటి వెధవలను ప్రప్రథమంగా సమాజం నుంచి వెలివేయాలి. వారిని ఎటువంటి కార్యక్రమాల్లో involve చేయకూడదు.

రెండవది, ఇటువంటి కేసులను వాదించే అడ్వకేట్లు, తీర్పునిచ్చే జడ్జిలుగానీ, నేను కొద్దిగా ఎక్కువగా మాట్లాడినా ఫర్వాలేదు సర్, even I am liable for punishment I am very much prepared Sir.

MR. CHAIRMAN: No, no. Mr. Ramachandraiah Garu, you are a most senior member. You should not say like that. We are having certain limitations.

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, ఇటువంటి కేసుల్లో న్యాయమూర్తులు ఎట్లా బెయిల్ ఇస్తారు? వారు ప్రపంచానికి నీతి చెప్పేవారు. ఇటువంటి కేసుల్లో బెయిల్‌ను ఎలా మంజూరుచేస్తారు? అంటే, చట్టాలలో ఉన్న లోటుపాట్లను వేరేవిధంగా culprit కు అడ్వాంటేజి అయ్యే విధంగా interpret చేయడం, ఇది చాలా భయంకరమైన అంశం. The judgments delivered by the Courts should not be idiosyncratic.

సర్, ఒక ఆర్థిక నేరం మీద కావాలంటే lenience ఉండవచ్చు. ఒక enforcement directorate కేసుపై lenience ఉండవచ్చు. మహిళలపై జరిగిన అకృత్యాలలాంటి కేసులపై lenience ఉండకూడదు. నిర్భయ కేసు వచ్చింది, ఏమైంది? ఈ సమాజం భయపడిందా, ఈ మానవమృగాలు భయపడ్డాయా? వారు కంటిన్యూగా ఈ విధంగా చేయడం ఎంత శాడిజం ఇది? మనిషిమీద పాములు వేసి, కుటుంబ సభ్యుల సమక్షంలోనే ఆ విధంగా చేయడం చాలా భయంకరమైన విషయం. ఈ విషయాన్ని ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకోవాలి.

అధ్యక్షా, ఎక్కడ చట్టాన్ని కఠినంగా అమలుచేస్తారో అక్కడ ఆ చట్టం compliance లో ఉండడం నేను బాగా అబ్జర్వ్ చేశాను. ఆ చట్టం ప్రకారం తప్పుచేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుంటే ఎవరైనా అటువంటి పనులు చేయడానికి భయపడతారు. తప్పు చేసినవారిపై ఎప్పుడు చర్యలు లేవో, ఇంకా కొంతమంది అటువంటి తప్పులు చేయడానికి సిద్ధపడతారు. అటువంటి తప్పులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం కోసం దయచేసి ప్రభుత్వం సంబంధిత అధికారులకు పూర్తి అధికారాలివ్వాలని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇటువంటి తప్పులన్నీ చాలా కేసుల్లో పలుకుబడి ఉండేవారు చేస్తారు, దానిని రాజీ చేస్తారు. నేను honest గా చెబుతున్నాను, డిపార్టుమెంటు కూడా ఇటువంటి కేసుల్లో రాజీపడుతోంది. దీని గురించి అందరికీ తెలుసు. వారికీ అక్కచెల్లెళ్లు, భార్యలు కూడా ఉన్నారు. కానీ, అక్కడ డబ్బు ముందు మాత్రం ఇది కనిపించదు. పోలీసులు డబ్బు తీసుకుని కేసులు రాజీ చేసిన అనేక

సందర్భాలున్నాయి. "మీరు వారితో ఏమి కొట్లాడతారు, మీరు రాజీపడిపోవాలని" పోలీసులు బాధితులతో చెప్పిన అనేక సందర్భాలున్నాయి. ఇటువంటి కేసులు చాలా ఉన్నాయి. కాబట్టి ప్రభుత్వం ఇటువంటి కేసుల్లో ఎంత కఠినంగా వ్యవహరిస్తే అంత మంచిది. నేడు అనేక చట్టాలున్నా వాటిలో చాలా చట్టాలు సరిగా అమలుచేయడం లేదు. వరకట్నం చట్టం ఎప్పటినుంచో అమలులో ఉంది. కానీ, మనం రూ. 5 కోట్లు ఇచ్చాము, రూ. 6 కోట్లు ఇచ్చామని గర్వంగా చెప్పుకుంటాము. ఆ విధంగా సమాజంలో ఇంకా జరుగుతూనే ఉంది. అందువల్లనే మనం వరకట్నాన్ని నియంత్రించలేకపోతున్నాము.

సర్, నేడు ఎన్ని కేసులపై నివేదికలు రావడం లేదు. ఇది కేవలం peanut మాత్రమే. ఎంతమంది తమకు జరిగిన అవమానాన్ని బయట చెప్పుకుంటారు? పెళ్లికాని పిల్లలు చెప్పుకోగలుగుతారా? వారు తమ కుటుంబ పరువుకోసం బయటకు చెప్పుకోలేరు. ఉద్యోగాలు చేస్తున్న మహిళలు ఎంత మంది harassment కు గురవుతున్నారు? బాస్ ఏదైనా తప్పుగా ప్రవర్తిస్తే, దానిపై ఫిర్యాదు చేస్తే ఉద్యోగం పోతుందేమోనన్న భయంతో, బీదరికంతో ఇటువంటివన్నీ మహిళలు భరించడం జరుగుతోంది. దీనిని నియంత్రించడం కోసం overall గా ప్రక్షాళన చేసే కార్యక్రమం చేయాలి. మనకు సామాజిక ఉద్యమకారులున్నారు. ఏ విధంగా దీనిని కంట్రోల్ చేయాలో ప్రభుత్వం ఒక సమావేశాన్ని నిర్వహించమనండి.

సర్, మేము చదువుకునే రోజుల్లో పాఠశాలల్లో వారానికి రెండు రోజులు moral education పిరియడ్లు ఉండేవి. అసలు ఇప్పుడు ఆ moral education లేదు, ఏమీ లేదు. కళాశాలలో కూడా ఆ పాఠాలు ఉండేవి. నేటి కరిక్యులమ్‌లో కొద్దిగా అయినా నీతి పాఠాల గురించి బోధించే ప్రయత్నం మనం చేద్దాము సర్. దీనిని అనేక మార్గాల్లో నియంత్రించవలసిన అవసరముంది. ప్రభుత్వం ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకోవాలి. లంచగొండితనం అభివృద్ధికి నేడు ఏ విధంగా అడ్డుపడుతుందో social evils ను కంట్రోల్ చేయడంలో కూడా ఆ విధంగానే కనపడుతోంది. కనీసం కొన్ని చట్టాలను సీరియస్‌గా ప్రభుత్వం అమలుచేయాలి. వాటి ఫలితాలు వచ్చిన తర్వాత, you can also extend to other things.

మ.12.50

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు : గౌరవ సభ్యుల అభిప్రాయంతో ఏకీభవిస్తూ నేను ఒక భిన్నమైన కోణాన్ని సభ దృష్టికి తీసుకురాదలచాను. పై అంతస్తులో కులాయిని తిప్పి నిరంతరం నీరు కారిపోతూ ఉంటే, కింది ఫ్లోర్‌లో చీపురు పెట్టి శుభ్రం చేసే పద్ధతుల్లో ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు వీటికి పరిష్కారం కాదని నేను దృఢంగా నమ్ముతున్నాను. స్వర్గీయులు శ్రీ యన్.టి. రామారావుగారి అధికారంలో ఉన్నప్పుడు ఆడపిల్లలకు ఆస్థి హక్కు కల్పించారు. ఆర్థిక సమానత్వం, సోషియల్ ఎంపవర్‌మెంట్ అనే రెండు పరికరాలను ప్రక్కను పెట్టి మహిళల సాధికారితను తీవ్రంగా నిర్లక్ష్యం చేయడం కారణంగా ఈ వివక్ష కొనసాగుతున్నది. ఈ రోజు మనం సినిమాలు చూస్తున్నాం, సాహిత్యం చదువుతున్నాం, ఈ రోజు సంస్కృతిని చూస్తునానం. అక్కడ మహిళల గురించి మనకు ఏమి నేర్పుతున్నారు. మహిళ అనేది ఒక వినియోగ వస్తువు. పురుషుడికి ఉపయోగపడే ఒక వినియోగ వస్తువు స్థాయికి దిగజార్చారు. స్త్రీయిత్వాన్ని, మాతృత్వాన్ని వ్యాపారం చేసి భూస్వామ్య సంస్కృతి యొక్క విష సంస్కృతిలో, వ్యాపారం చేసినటువంటి క్యాపిటలిస్ట్

సమాజంలో స్త్రీకి విలువ లేదు. తప్పు చేస్తే చేతులు, కాళ్లు నరికే సంస్కృతి ఉన్న దేశాల్లోనే భారతదేశంలో కంటే మహిళల పట్ల ఎక్కువ వివక్షత మరియు నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి. దీనికంతటికీ కారణం ఏమిటంటే స్త్రీని ఒక ఆర్థిక శక్తిగా, సామాజిక శక్తిగా, పురుషునితో సమానంగా గుర్తించే సంస్కృతిని తీసుకురావడానికి కావలసిన భావవాదమైనటువంటి పరిస్థితుల్లో కాకుండా, భౌతికమైన పరిస్థితుల్ని స్పష్టంగా ఆలోచించగలిగి స్త్రీయిత్వాన్ని వ్యాపారం చేస్తున్న ఈ సంస్కృతిని ప్రశ్నించడానికి, దాన్ని సరిచేయడానికి నియంత్రణ చర్యలు తీసుకోలేకపోతున్నాం, కనుక ఆ దిశగా చర్యలు తీసువాలి.

మీరు టెలివిజన్ ప్రసారాలు చూసినట్లయితే, చెప్పులు వేసుకునే దగ్గర నుంచి బాత్ రూమ్ వరకు మహిళల అంగాంగ ప్రదర్శనలు కనిపిస్తాయి. మనం రోడ్డు మీద వెళ్లేప్పుడు సినిమా వాల్ పోస్టర్‌లు గమనిస్తే, అందులో ఎవరి ఫోటోలుంటున్నాయి, ఏ పద్ధతులో ఉంటున్నాయనేది తెలుస్తుంది. ఈ విధంగా ఒక వైపున రెచ్చగొట్టే విధంగా రెచ్చగొడుతున్నారు. మరొక వైపున సాహిత్యాన్ని చదివినట్లయితే, మహారాజులకు సంతోషం కలిగించడానికి స్త్రీల యొక్క అంగాలను గురించి ఎంత వివరణాత్మకంగా మన మహనీయులైన రచయితలు వ్రాసారో అర్థమవుతుంది. ప్రస్తుతం వస్తున్న సినిమాలు, కథలు, సంస్కృతి, కళల పేరుతో మనం నెత్తికెత్తుకుంటున్న వ్యవహారాన్ని పరిశీలించినట్లయితే, స్త్రీని ఒక వినియోగ వస్తువుగా, భోగ వస్తువుగా, పురుషుడి అహంకారానికి ఉపయోగపడే ఒక సమిధగా పరిగణిస్తున్న ఈ సంస్కృతిని ప్రశ్నించడమే కాదు, వాటికి కత్తెరలు వేయాల్సిన అవసరం ఉంది. కనుక దీని విషయం సీరియస్‌గా ఆలోచించి ప్రశ్నించి, అడ్డుకట్ట వేసే విధంగా చర్యలు తీసుకునే దమ్ము ధైర్యం, ఈ ప్రభుత్వానికి ఉందా అని నేను ప్రశ్నిస్తున్నాను.

శ్రీ ఎం.సుధాకర్‌బాబు ః అధ్యక్షా, మాట్లాడటానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఇంతకు ముందే లీడర్ ఆఫ అపోజిషన్ గారు చెప్పినట్లు ఇలాంటి కేసుల్లో ఇరుక్కున్న వారికి కనీసం ఆరు మాసాల నుంచి ఒక సంవత్సరం వరకు బెయిల్ రాకుండా చేస్తే కొంత భయాందోళనలు మొదలవుతాయి. లేకపోతే కర్నూలులో జరిగినట్లు ఒక పోలీసు అధికారి వచ్చినప్పుడు, అత్యాచారం, ఇతర విధమైన చర్యలు చేసిన వారిని ఎన్‌కౌంటర్ చేయడం జరిగింది. తరువాత కర్నూలులో దాదాపు 50 శాతం వరకు ఇటువంటి నేరాల సంఖ్య తగ్గింది. అంటే భయం ఉంటే తప్ప వాటికి అడ్డుకట్ట వేయలేకపోతున్నాం. హోమ్ శాఖ మంత్రి ఇక్కడే ఉన్నారు కాబట్టి నేను ఒక విషయం చెప్పదలచుకున్నాను. మనమందరం మహిళల గురించి మాట్లాడుతున్నాం, కానీ పోలీసు మహిళలకే రక్షణ లేదు. మహిళా కానిస్టేబుళ్లు చాలా వేధింపులకు గురౌతున్నారు. మీరు ఈ విషయమై రాష్ట్ర వ్యాప్తంగా విచారణ జరిపించవచ్చు. మొదటి విడత, రెండవ విడతలో వచ్చిన మహిళా కానిస్టేబుళ్లందరిలో ఎక్కువ సంఖ్యలో అక్కడి శాఖలో పని చేసే పోలీసు వారినే రెండవ వివాహం చేసుకున్నారు. కర్నూలులోని ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లకు ఈ వేధింపుల వల్ల పిచ్చిపట్టింది. అంటే అధికారుల అహంకారంతో వారిని నలుగద్రొక్కడం, వారిని వినియోగించుకోనడం, కావాల్సికి వారికి రాత్రుల్లో డ్యూటీలు వేయించి వారిని ఇబ్బంది పెట్టడం జరుగుతుంది. కనుక ఆలా జరుగకుండా బయటి మహిళలందరికి రక్షణతోబాటు, పోలీసు శాఖలో వివక్ష ఎదుర్కొంటున్న మహిళలందరికీ రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని హోమ్ శాఖ మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, ఈ సబ్జెక్టు కొత్తదేమీ కాదు, ఇది పాతదే, కానీ మీ నాకు ఇచ్చిన అవకాశం పైన నేను రెండు సూచనలు చేయదలచుకున్నాను. పాతదే అని ఎందుకు అన్నానంటే, సభ్య సమాజం ఈ విషయాలను సీరియస్‌గా తీసుకోనంత కాలం ఇవి పునరావృతం అవుతుంటాయి. మనం పేపరు, టి.విలల్లో కొన్ని అంశాలను మాత్రమే చూస్తున్నాం, కానీ బయట కనపడని విధంగా మానసిక వేదనకు, ఆందోళనలకు గురవుతున్న మహిళా సోదరీమణులు చాలా మంది ఉన్నారు. ఇక్కడ ఒక అంశాన్ని గుర్తు చేయదలచుకున్నాను. I don't want to mention the T.V. Channels and the Management. రాఘవేంద్రరావు గారు ఒక మహిళను తన సినిమాలోని పాటలో ఏ విధంగా వర్ణించిన విషయాన్ని, అప్పటి హీరో, హీరోయిన్లతో ఒక సీరియల్‌గా పొద్దున, రాత్రి చూపిస్తున్నారు, అది నేను చూశాను. ఆయన మహిళ బొడ్డును వర్ణించే విధానంలో ఆ హీరోయిన్‌ను తీసుకొచ్చి, ఆరోజు నీ బొడ్డుమీద పడిన జామకాయ పాటకు నువ్వు ఎలా ఫీలయ్యావు అని అడుగుతూ, ఆ హీరోయిన్‌తోటి సమాధానం చెప్పిస్తున్నారు. ఈ సమాజం ఎటువైపు వెళుతుంది? ఇదంతా నేనెందుకు ఈ సభలో చెపుతున్నానంటే మీడియాపైన నియంత్రణ చేసే అధికారం ఈ సభకు ఉంది అని చెప్పదలచుకున్నాను. దయచేసి దీన్ని విచ్చలవిడిగా వదిలేయకూడదు. ఒక వైపు మనం పిల్లలకు సెల్‌ఫోన్‌ను కొనిపించి, సోషల్ మీడియాలో అన్నీ ఉన్నాయి, చూసుకోమని చెపుతున్నాం. పిల్ల వాడు గదిలోకి వెళ్లి తలుపులు వేసుకున్న తరువాత, సెల్‌ఫోన్, సిస్టమ్‌తో ఏమి చేస్తున్నాడో చెప్పలేని పరిస్థితి. Social Media has developed like anything Sir. ఇక్కడ బాధ్యత అనేది ఒక ప్రభుత్వం, మహిళా సంఘాలపైనే లేదు, ఒక పౌరునిగా మన బాధ్యత ఏమిటి? ఈ సభలో శ్రీ సి. రామచంద్రయ్యగారు మాట్లాడుతుంటే, మీరు don't exceed అని అన్నట్టుగా చెప్పారు. అధ్యక్షా, ఈ సభకు కొన్ని అవధులుంటాయి. ఇది పాలసీలను తయారుచేసే వ్యవస్థ. మహిళలపై జరిగే అత్యాచారాలను నియంత్రించే మార్గాలను వెతికి బయటి సమాజానికి తెలియజెప్పే ఒక పాలసీని తయారు చెయ్యాలి.

మిస్టర్ ఛైర్మన్ : ప్రభాకర్ గారూ, సభ్యులు రామచంద్రయ్య గారు బెయిల్ మంజూరు విషయమై మాట్లాడినప్పుడు, అది మోటివేట్‌తో, ప్రిజుడీస్‌తో ఇచ్చే కొన్ని కేసులకే బెయిల్ ఇవ్వవచ్చు కానీ, అన్ని కేసులకు ఇవ్వడం లేదని చెప్పాను. This Forum can also be used for promotion of the Rule as well as promotion of Dharma. We should have our own boundaries. They can't comment on us. They are bound to give. కానీ వారు చెప్పినట్లు ఒకటి రెండు ఫాల్స్ కేసులకు బెయిల్ మంజూరు చేసిన సంఘనలు జరిగాయి, అలా కొన్ని సందర్భాల్లో జరుగుతుంటాయి.

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, మీరు ఒక ఛైర్మన్‌గా దాన్ని జస్టిఫై చేయడంతో నేను మీకు నమస్కారం చేస్తున్నాను. Sir, I know that they are also part of the society. We advise them to perform their duty perfectly.

మ 1.00

సార్, లీగల్ పర్సన్‌గా మీరు జస్టిఫై చేసినందుకు మీకు నమస్కారం పెడుతున్నాను. But I don't assume that they are also altruists. They are part of the society. They have been designated with a duty. We are advising them to perform their duty.

శ్రీ జూపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, లా గురించి మీకు చెప్పేంతవాళ్ళము కాము. అందులో మీరు నిష్ణాతులు. సభలో మహిళా సోదరీమణులు మాట్లాడినట్లుగా ఇది చాలా బర్నింగ్ ఇష్యూ. మనం కాదనుకుంటే రేపు సమాజం మిగలకపోవచ్చు. సమాజం మిగలనప్పుడు ఏమి చేసినా ఉపయోగముండదు. చట్టాన్ని కఠినంగా అమలుచేయాల్సిన అవసరముంది. ఉన్నవాళ్ళకు చట్టాన్ని చుట్టంగానో, లేకపోతే పలుకుబడి ఉన్నవాళ్ళ దగ్గరగానో తీసుకెళితే ఉపయోగంలేదు. కాబట్టి మీడియాను కంట్రోల్ చేయగలిగినటువంటి శక్తి, సామర్థ్యం ఈ సభకి ఉందా? లేదా? అనేది తెలియాలి. అలాగే మనం దీనిని నిలువరించాల్సిన అవసరం కూడా ఏంతైనా ఉంది. దయచేసి మహిళను ఒక ఆట వస్తువుగా, భోగ వస్తువుగా చూపించే విధానం నుంచి మనం మారితేనే సమాజానికి సరైన దృక్పధాన్ని ఇవ్వగలుగుతాము. ఈ రెండా అంశాలను సభకి, సభ్య సమాజానికి తెలియజేయాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మీడియాను మనం కంట్రోల్ చేయాలా అన్నప్పుడు.... they have got their own...

SRI JUPUDI PRABHAKARA RAO: Why can't? Media is also part and parcel of the society. వాళ్ళు ఇక్కడున్నారు. I think they are all representative of media. వాళ్ళేమైనా దీనిని ప్రోత్సహిస్తారా?

MR CHAIRMAN: They have to work within the...

SRI JUPUDI PRABHAKARA RAO: Sir, nothing is above the law. మీరు ఈ సభ పరిధి ఇంతవరకే ఉందని కుదించ దలచుకుంటే, we are not prepared. మనమిక్కడ మాట్లాడేవన్నీ కూడా చాలా అద్భుతంగా ఉంటున్నాయి.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : కె.సి.ఆర్ అనుకుంటే రెండు మీడియాలు మూసుకున్నాయి కదా?

MR CHAIRMAN: Generally, they are guided by their own Regulations. Press Council of India is there. They have to act within that. More than that, what is needed is self-discipline and self-imposition. That is most important for them, because it is managed by learned and efficient people. So, they should impose certain conditions. Self-discipline within the media is necessary.

SRI JUPUDI PRABHAKARA RAO: Media has also got its own limitations. ప్రతీది మార్కెటింగ్ సిస్టమ్‌లో చేస్తూ వెళ్తామంటే వీలుకాదు. దానిని నియంత్రించడానికే ఈ చట్ట సభలుండేది. You can't marketise like that. ఒక మహిళను మార్కెట్ చేసుకోవడానికి అంగాంగాన్నీ బయటపెట్టే విధానం మీడియాలో వస్తుందంటే ఎలా అధ్యక్షా?

అధ్యక్షా, మీ దగ్గర్నుంచి మేము చాలా నేర్చుకుంటున్నాము. బాలసుబ్రహ్మణ్యంగారు చెప్పినట్లుగా ఇక్కడ్నుంచి కూడా మనం నిర్దేశించగలిగితే ఇలాంటి అవలక్షణాలుండే ప్రచారాంశాలను నిరోధించగలము. Not only media I am quoting here, even self-discipline as you said, సివిక్ సొసైటీలో మనందరమూ ఉన్నాము. Today, we are talking not for us. రాబోయే తరాల గురించి మనం ఇక్కడ మాట్లాడుతున్నాము. ఈ సమాజానికి మనమేదైనా కాస్త మంచిని మిగిలించగలుగు తున్నామా అనే విషయం గురించి మనం మాట్లాడాలి.

ప్రతీదానికీ పరిమితి ఉంటుంది. అలాగే ఈ సభకి కూడా కొంత పరిమితి ఉంటుంది. అయితే ఈ సమాజ విధి విధానాలను చర్చించడానికి అవకాశముండే సభ కాబట్టి దీనిద్వారా కొన్ని మోరల్స్‌ను పంపాల్సిన అవసరముంది. పెద్దలు మీరందరూ ఉన్నారు. దీనిపై లిమిటేషన్స్‌ని ఎలా డ్రా చెయ్యాలనేది ఆలోచించాలి. మహిళల ఆవేదనని చూస్తున్నాము. వారి ఆవేదనను మనం కూడా బాధ్యతగా భావిస్తున్నాము. కాబట్టి మీడియాను, రాజకీయాలను, ఎవరిమానాన వాళ్ళను వదిలేస్తే ఇబ్బందులెదురవుతాయి. Judicial activism should not be interfered in all aspects. చట్టసభల్లో మనకి మాట్లాడడానికి అన్ని అవకాశాలుంటాయి. ఇక్కడ పరిమితులు ఉంటాయని అనుకోవడంలేదు. ఎందుకంటే పరిధిదాటిన అంశాలేవైనా ఉంటే మాకు తెలియకుండా మీరే రికార్డులనుంచి తొలగిస్తారు. ఒకవేళ కాదనుకుంటే క్షమాపణ చెప్పిస్తున్నారు. ఏదైనా ముఖ్య అంశం విషయానికి వచ్చినప్పుడు బయటివారు వదిలేసినట్లే మనం కూడా వదిలేద్దామా? We are all responsible people here. ఇది పాలసీలను తయారుచేసే సంస్థ. ఈ సమాజంలోని అవలక్షణాలను తీసెయ్యాల్సిందిగా మీ ద్వారా అభ్యర్థిస్తున్నాను.

MR CHAIRMAN: All the laws made by the Legislature and Parliament are subject to the assent of the President and even then, they are all subject to the constitutional scrutiny by the Apex Court. With that, you can understand the power of the Apex Court.

శ్రీ సి.రామచంద్రయ్య : అధ్యక్షా, మీరు అప్పుడప్పుడు మమ్మల్ని కామెంట్ చేస్తుంటే మాకూ కొద్దిగా మాట్లాడాలనిపిస్తుంది. Constitution has not failed in this country. The persons who are enforcing/implementing the Constitution, they have failed. We are advising them to be perfect, whether it is media or the judiciary or the Legislature. మనది ఒకటే కాదు సార్ బాధ్యత. వాళ్ళది చాలా బాధ్యత ఉంది. వాళ్ళు మాత్రం చాలా ఫ్రీగా వెళ్ళిపోతూ ఉంటారు. అందరికీ సలహాలిస్తూ ఉంటారు.

MR. CHAIRMAN: Social responsibility is there for every one.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : మహిళలకు 33 శాతం రిజర్వేషన్ రావడానికి పార్లమెంట్‌లో ఎవరు ఆపారండీ? అన్ని పార్టీలు అంగీకరించాయి. కానీ ఏ ఒక్క పార్టీకూడా ముందుకు రాలేదు. అందరూ లేచారు, మాట్లాడుకున్నారు, రానియ్యకుండా చేశారు. ఎవరికి దీనిమీద శ్రద్ధ ఉంది? ఇక్కడ చట్టసభల్లో మాట్లాడుకుంటున్నాము. చట్ట సభలవరకే పరిమితమై అనుకుంటే మహిళాబిల్లు రాకుండా ఎవరు ఆపారు సార్? అందరూ కావాలని చెప్తున్నారు కానీ ఎవరూ రానివ్వడంలేదు. వాస్తవమేది?

శ్రీ ఆర్.రెడ్డప్పరెడ్డి : ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమిలో సూచనలు ఎన్నో ఉన్నాయి. పోలీసు అకాడమీలో ఎస్.ఐలు, డి.ఎస్.పిలు శిక్షణ పొందేటప్పుడు the Academy Director has to invite some Legislators like Smt. Nannapaneni Rajakumari, Sri M. Sudhakar Babu, etc. to give lectures to sensitize them on these issues with first hand information and increase their concern on women atrocities. ఇవన్నీ ఎందుకు చెప్తున్నానంటే, ఒక ప్రభుత్వ వైద్యులు తన కుమార్తెను రోజూ సాయంత్రం ఒక అతను ఈవ్ టీజింగ్ చేస్తున్నారని నాకు ఫోన్ చేసి చెప్పారు. I spoke to the S.P of the district and told him that he is a Government doctor and his daughter is being harassed. He told him to come at a particular time, but he failed to see for two/three days. రెండు,

మూడు రోజుల తరువాత నేను మళ్ళీ ఫోన్ చేసి చెప్తే he tells the inspector. Inspector never showed any concern. అదే ఆ ఎస్.పి కూతురో, ఇన్స్పెక్టర్ కూతురో ఆ పరిస్థితిలో ఉంటే ఇలా ఉండేదా? I told Inspector "You are not worth wearing the uniform." I should have told the S.P. "You are not worth wearing the Ashok emblem on your shoulders." So, that is the concern that they need to show. I do not want to generalise and blame all the officers. I have worked under some of the best Officers. To bring such sensitive in them, let the Legislators also be given an opportunity to give some lectures to the SIs, etc. Because, they are the critical people. ఈరోజు ఒక క్రిటికల్ పోలీసు స్టేషన్‌లో ఒక హార్డ్‌వర్కర్, ఒక సిన్సియర్ పోలీసు ఉంటే ఇవన్నీ కూడా 60, 70 శాతం తగ్గిపోతాయి. ఆ సూచన ఒక్కదానికే నేను పరిమితమవుతున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, సినిమా పైరసీ ఏ విధంగా అరికడుతున్నారో, నీలిచిత్రాల పైరసీ కూడా ఏ విధంగా అరికట్టాలో ఆలోచించాలని పోలీసు శాఖను మేము కోరుతున్నాము. ఆ నీలిచిత్రాల ముఠానుకూడా వెంటనే పట్టుకోవాలి. రెండవది పోలీసు శాఖలో మహిళలు కూడా శిక్షణపొంది ఎస్.ఐలుగా, సి.ఐలుగా ఉన్నారు. కానీ మహిళా పోలీసు స్టేషన్ అనే ఒక పరిధి పెట్టి వాళ్ళనక్కడ కౌన్సిలింగ్‌కొరకు పెడుతున్నారే కానీ తాలూకా పోలీసు స్టేషన్లలో కూడా పురుషులతోపాటు ఒక మహిళా ఎస్.ఐని కూడా నియమిస్తే ఇటువంటి వాటిని అరికట్టడానికి అవకాశముంటుంది.

ఇక్కడే విద్యాశాఖ మంత్రిగారు కూడా ఉన్నారు. పాఠశాలల్లో ప్రత్యేకంగా హైస్కూల్స్‌లో, కళాశాలల్లో కరాటే విద్యకు ఒక పీరియడ్ కేటాయిస్తే మంచిది. ఇంతకుముందు వారానికి రెండుసార్లు డ్రిల్ పీరియడ్ అని ఉండేది. ఇప్పుడవేమీ లేవు. కాబట్టి మహిళల గురించి ఒక పీరియడ్ కరాటే విద్యను హైస్కూలులో కానీ, కళాశాలల్లో కానీ పెట్టాల్సిందిగా నేను కోరుతున్నాను.

డాక్టర్ ఎం.గేయానంద్ : మహిళా కమీషన్‌ను కూడా బలోపేతం చేయాలి.

శ్రీ ఎన్. చినరాజప్ప : అధ్యక్షా, శమంతకమణిగారు, నన్నపనేని రాజకుమారి గారు, లక్ష్మీ శివకుమారిగారు, ఇందిరగారు, అలాగే పెద్దలు రామచంద్రయ్యగారు, చంద్రశేఖర్‌రావుగారు, సుధాకర్‌బాబుగారు, ప్రభాకరరావుగారు, రెడ్డప్పరెడ్డిగారు ఈ చర్చలో పాల్గొని అనేక సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వపరంగా ఇప్పటికే అనేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. సభ్యులు కూడా చాలా సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం కూడా చట్ట సవరణకు ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఈ సమాజంలో క్రైమ్ రేటు, మహిళలపై దౌర్జన్యం తగ్గాలంటే తప్పకుండా చట్టాన్ని మార్పు చేయాల్సిన అవసరముంది. ఆ చట్టాలను మార్చడానికి ప్రయత్నాలు చేయడం జరుగుతుంది.

మ. 01.10ని

ఇప్పుడే కొన్ని నిర్ణయాలు తీసుకోవడం కూడా జరిగింది. 509 ఐపిసి నేరాలకు నాన్‌బెయిలబుల్ నేరంగా మూడు సంవత్సరాలకు శిక్ష విధించేట్లుగా సవరణ ప్రతిపాదనలు కూడా పంపడం జరిగింది. అలాగే నిర్భయ చట్టం క్రింద కూడా అన్నింటిని అమలు చేసి, ఖచ్చితంగా దోషులను శిక్షించేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే, చిన్నపిల్లలకు

సంబంధించిన నేరాలను కూడా త్వరగా దర్యాప్తు చేసేవిధంగా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రాష్ట్రంలోని మహిళాపోలీసు స్టేషన్లకు సంబంధించి డివిజన్‌కు, జిల్లాకు ఒక పోలీస్ స్టేషన్ చొప్పున ఉంది. వీటన్నింటికి సంబంధించి ప్రభుత్వం త్వరగా తగిన చర్యలు తీసుకుని, కేసులను కూడా దాదాపు ఒక సంవత్సరం లోపే డిస్పోజ్ చేసి, వారికి త్వరగా శిక్షలు పడేలాగా తగిన చర్యలు తీసుకుంటాము. అలాగే ప్రజలలో అవగాహన కల్పించేందుకు మీడియాను కూడా సహకరించమని చెప్పడం జరుగుతుంది. అలాగే, 100 గానీ, 1090 కూడా ప్రజలకు అందుబాటులో ఉంచేలా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ జూపూడి ప్రభాకర రావు ః (మైకు లేదు) అధ్యక్షా, మీడియాలో వస్తున్న అశ్లీలాలను ఆపమంటుంటే, గౌరవ మంత్రిగారు సహకరించమని చెపుతున్నారు...

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి ః అధ్యక్షా, మీడియాని నేరాలను తగ్గించడం కోసం స్పందించమని చెపుతున్నాము. ప్రజలలో అవేర్‌నెస్‌కోసం మీడియాని స్పందించమంటున్నాము. గౌరవసభ్యులు శ్రీ జూపూడి ప్రభాకరరావు చెప్పిన అంశాలను కూడా పరిశీలిస్తాము. సుమారు సంవత్సరంలోపల నేరాలను తగ్గించేందుకు ప్రభుత్వం తప్పనిసరిగా వీటన్నింటిమీద తగిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇస్తున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, సంవత్సరం లోపల కాదు, వారం రోజులలోపలే తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి ః కోర్టు ద్వారా దాదాపు ఒక సంవత్సరం పడుతుంది.

## రూల్.70, అత్యవసర ప్రజా ప్రాముఖ్యంగల విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చుట – తిరుపతిలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని స్విమ్స్‌కు అప్పగించుటపైచర్చ.

MR. CHAIRMAN: Now, Call Attention-2 regarding "Handing over of Government Maternity Hospital at Tirupati to SVIMS." Minister for Health will make a statement on the same.

డా. కామినేని శ్రీనివాస్ ః వివరణ.....

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ

"గర్భిణీల అధిక జన సామర్థ్యాన్ని తట్టుకోవడానికి తిరుపతిలోని ఎస్.వి. ప్రభుత్వ రూాయా ఆసుపత్రి ప్రాంగణంలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి కోసం కేంద్ర ప్రభుత్వ (ఎన్ఆర్‌హెచ్ఎం) ఆర్థిక సహాయంతో 300 పడకల భవనాన్ని నిర్మించి, దానిని తిరుపతిలోని ఎస్‌విఐఎంఎస్‌కు స్వాధీనం చేయడం, విద్యార్థులు, డాక్టర్లు, రాజకీయ పార్టీల భారీ ఆందోళన గురించి" ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు కార్య విధాన నిర్వహణ నియమావళిలోని 70వ నియమం క్రింద శాసన పరిషత్తు సభ్యులు శ్రీ బి.చెంగల్ రాయుడు గారు ఇచ్చిన నెం.207 సావధాన తీర్మాన నోటీసుకు వివరణ.

ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ సమకూర్చిన నిధుల క్రింద తిరుపతిలోని ఎస్‌విఆర్‌ఆర్‌లో పిల్లల చికిత్స వార్డు, ప్రసూతి వార్డు ఏర్పాటు చేయడాన్ని చేపట్టింది. తరువాత దీనిని "గర్భిణీ మహిళల సంస్థ" గా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ప్రతిపాదిత గర్భిణీ మహిళల సంస్థ (ప్రసూతి సంబంధ) ఏర్పాటు కోసం కొనసాగుతున్న పనులకు సంబంధించిన అంశాలను చర్చించడానికి 17-12-2013 తేదీన తిరుపతిలోని ఎస్‌పిఆర్‌ఆర్ ఆసుపత్రిలో ఒక సమావేశాన్ని నిర్వహించడమయింది. ఈ సమావేశానికి ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖలోని ముఖ్య కార్యదర్శులు, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనరు, ఎపిఎంఎస్‌ఐడిసి మేనేజింగ్ డైరెక్టరు, వైద్య విద్యా శాఖ డైరెక్టరు, ఎపిఎంఎస్‌ఐడిసి చీఫ్ ఇంజనీరు, తిరుపతిలోని ఎస్‌విఆర్‌ఆర్‌జిజిహెచ్, ప్రసూతి ఆసుపత్రి, రూాయా ఆసుపత్రి సూపరింటెండెంట్లు హాజరయ్యారు. నిర్మాణం కోసం అనుసరించిన డిజైన్లు ఆవశ్యక ప్రమాణాలను నెరవేర్చక పోవచ్చుననే ఇబ్బందులు ఉన్నాయి. హైదరాబాదులోని నీలోఫర్ ఆసుపత్రి మాదిరిగా ప్రసూతి సేవలతోపాటు శిశు సంరక్షణ కోసం ఒక నమూనా కేంద్రాన్ని రూపొందించడానికి పిల్లల చికిత్స, ప్రసూతి చికిత్సలలోని సీనియరు ఫ్యాకల్టీ సేవలను, మార్గదర్శకత్వాన్ని తీసుకోవడం అవసరం.

దరిమిలా, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి వైద్య విద్యా శాఖ డైరెక్టరు, ఎపిఎంఎస్‌ఐడిసి ఇంజనీర్లతోపాటుగా తిరుపతిలోని ఎస్‌విఆర్‌ఆర్ ఆసుపత్రిని 16-03-2014 తేదీన సందర్శించారు. సందర్శన సమయంలో ఈ క్రింది అంశాలను పరిశీలించారు.

...2

- శిశువుల సంరక్షణలో ప్రసూతి లేదా పిల్లల ఆసుపత్రులు రెంటిండిలో ప్రస్తుతం లభ్యంగా లేనట్టి అత్యున్నత ప్రమాణ సేవలను కల్పించడానికి పరిశోధన, అత్యుత్తమ విధానాలపై అట్టి సంస్థ/ఆసుపత్రి ఉన్నత స్థాయిలో దృష్టిని సారించాల్సిన అవసరం ఉంటుంది.

- తిరుపతి వద్ద ప్రతిపాదించిన సంస్థ ప్రముఖ పరిశోధన, విశిష్ట సంస్థ అయిన తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (ఎస్‌విఐఎంఎస్) కు అత్యంత సమీపంలో ఉంది.

- ప్రసవ సంబంధమైన వాటి కోసం తిరుపతిలోని పద్మావతి మహిళా వైద్య కళాశాల అభివృద్ధి బాధ్యతను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే ఎస్‌విఐఎంఎస్‌కి అప్పగించింది. అలాగే శిశు చికిత్సా సౌకర్యాలను అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది.

- ఎస్‌విఆర్‌ఆర్ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రస్తుతమున్న ప్రసూతి ఆసుపత్రి, పిల్లల ఆసుపత్రులను ఏకతాటిపై తెచ్చేందుకు, ఎస్‌విఐఎంఎస్ కు చెందిన ప్రతిపాదిత సంస్థలో ప్రసవకాలిక సంరక్షణ అలాగే ప్రాక్సిమిటీ విధానాలను ప్రవేశపెడుతూ ప్రసవ సంబంధ మరియు సంరక్షణలను కలుపుతూ ఒక ఏకీకృత సంస్థగా చేయవలసిన అవసరం ఉందని, "ప్రసవ సంబంధ సంరక్షణలో విశిష్ట కేంద్రం"గా సమగ్రంగా అభివృద్ధి చేయాలని ఆదేశిస్తూ ప్రతిపాదిత గర్భిణీ మహిళా సంస్థ (ప్రసవ సంబంధ) ను ఎస్‌విఐఎంఎస్‌కు స్వాధీన పరచడమయింది.

- ఎంసిఐ ఆమోదాల పూర్వ ఆపేక్షితాలలో ఒకటైన, తిరుపతిలోని ప్రతిపాదిత పద్మావతి మహిళా వైద్య కళాశాల కోసం ఒక ఏకీకృత "ప్రసవ సంబంధి-కం-శిశు చికిత్స" సదుపాయంగా పనిచేయడానికి పై ప్రతిపాదన వీలు కల్పిస్తుంది.

- డాక్టర్లు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది రూపంలో చాలినంత సిబ్బందిని సమకూర్చుతూ అతి ప్రమాదకరమైన గర్భధారణ (హైపర్ టెన్షన్, షుగరు, రక్తహీనత గల తల్లులు) లకు సంస్థాగత ప్రసవాలను ప్రోత్సహించి, ప్రభావవంతమైన చికిత్సను అందించడం, అంతేగాక, రాయలసీమ ప్రాంతానికి దీర్ఘకాలికంగా అవసరమున్న అత్యాధునిక కేంద్రీకృత ప్రయోగశాలను సమకూర్చి తద్వారా చక్కటి సర్వీసులను అందించడమవుతుంది.

పై అంశాలను పరిశీలనలోకి తీసుకుంటూ, 8-5-2014 తేదీ గల ఆరోగ్య, వైద్య&కుటుంబ సంక్షేమ (ఎ2) శాఖ జి.ఓ.ఎంఎస్ నెం.78 ద్వారా దీనిని ఒక "విశిష్ట ప్రసవ

...4

సంరక్షణా కేంద్రం" గా అభివృద్ధి చేయడానికి మరియు మహిళల కోసం తిరుపతిలో ప్రతిపాదించిన పద్మావతి వైద్య కళాశాలలో ప్రసూతి, పసికందు, పీడియాట్రిక్స్ కోసం ఒక ఏకీకృత సదుపాయంగా కూడా సేవలను అందించడానికి ఎస్‌విఆర్‌ఆర్ ఆసుపత్రి వద్ద నిర్మాణంలో ఉన్న సదుపాయాన్ని ఎస్‌విఐఎంఎస్‌కు స్వాధీనపరచడమయింది.

ఇంతలో, ఎంసిఐ తనిఖీలకు చూపడానికి పేద గర్భిణీ మహిళల సంస్థకు ఉద్దేశించిన ఎన్‌ఆర్‌హెచ్‌ఎం నిధులను తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టు నిర్వహిస్తున్న పద్మావతి వైద్య కళాశాలకు బదిలీ చేయడమయిందని పేర్కొంటూ పైన తెలిపిన 8-5-2014 తేదీ గల ఆరోగ్య, వైద్య & కుటుంబ సంక్షేమ (ఎ2) శాఖ జి.ఓ.ఎంఎస్.నెం.78ను రద్దు చేయాలని కోరుతూ గవర్నర్ సచివాలయం ద్వారా అప్పటి తిరుపతి పార్లమెంటు సభ్యుడు డా. చింతామోహన్ నుండి 10-05-2014 తేదీన ఒక లేఖ అందింది.

పై ఫిర్యాదు ఆధారంగా, ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారి సలహాదారు 29-5-2014తేదీన తిరుపతిలోని ఎస్‌విఐఎంఎస్ ను, ఇతర సౌకర్యాలను స్వయంగా సందర్శించి, వైద్య కళాశాల, సూపర్ స్పెషాలిటీ, ఒక "విశిష్ట ప్రసవ సంరక్షణ కేంద్రం" సమగ్ర సదుపాయంగా రూపొందించిన యావత్ ప్రతిపాదనను అభినందించారు.

ఏపిఎల్‌ఏ /ఎంఫిఎల్‌సి ఎన్నుకొన్న ప్రతినిధుల నుండి వినతి పత్రాలను అందుకున్న తరువాత, శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ నుండి ప్రభుత్వానికి నివేదికలు వచ్చాయి. గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి 22-08-2014వ తేదీన ఆయన ఛాంబరులో బోధనా సిబ్బంది, జూనియర్ డాక్టర్ల ప్రతినిధులతో ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఆ సమావేశంలో అంశాలన్నింటిని స్పష్టంగా చర్చించడమయింది. రుయా ఆసుపత్రి కూడా శిశు వైద్య (పీడియాట్రిక్స్) సేవలను అందించే ప్రభుత్వ సంస్థగా ఉంది. రుయా ఆసుపత్రిలో అదనంగా పడకలను మంజూరు చేయాలని ఆ సమావేశంలో ప్రతిపాదించడమయింది. అంటే ఆమేరకు ప్రసూతి ఆసుపత్రిలో అదనపు పడకలను, స్థలాన్ని ఏర్పాటు చేయడమవుతుంది. మరో 100 పడకలు ఉండాలని ప్రతిపాదించినందున మొత్తం పడకల సంఖ్య సుమారు 300 అవుతుంది. స్వాధీనం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్న ఓపి బ్లాకును ప్రసూతి ఆసుపత్రికి స్వాధీనపరచవచ్చని కూడా తెలియచేయడమయింది. ప్రసూతి ఆసుపత్రిలో ఒక ప్రత్యేక ఓపి బ్లాకు, అదనంగా కొంత స్థలం కూడా లభ్యంగా ఉంది. గౌరవ శాఖా మంత్రి రుయా ఆసుపత్రిలో భాగంగా ప్రసూతి రక్షణ కోసం కొత్త భవనాన్ని కలిగిఉండాలనే

....5-

-5-

అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ 08-05-2014 తేదీగల ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ (ఎ2) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.78ని సవరించాలని కోరుతూ ప్రతిపాదనలు పంపాలని శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల ప్రొఫెసరుకు సూచించాలని సంబంధిత ప్రసూతి ఆసుపత్రి హెచ్ఓడిని ఆదేశించారు. అవసరమైన పడకల సంఖ్యను కొత్త భవనంలో ఏర్పాటు చేస్తున్నందున, రుయా ఆసుపత్రికి సంబంధించిన ప్రసూతి ఆసుపత్రి కొత్త భవనాన్ని స్వాధీనం చేసుకోవచ్చు. ఒకసారి కొత్త భవనాన్ని స్వాధీనం చేసుకుంటే " ప్రసవ సంబంధ సంరక్షణలో విశిష్ట కేంద్రాన్ని" నిర్వహించటానికి ప్రస్తుతమున్న ప్రసూతి ఆసుపత్రిని ఎవిఐఎంఎస్‌కు స్వాధీన పరచడమవుతుంది. దానిని సంబంధిత అధికారులందరు అంగీకరించారు. తదానుసారంగా, తదుపరి సమయం వృధా కాకుండా పైన తెలిపిన అంశాలపై ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపాలని సంబంధిత హెచ్ఓడిలను కోరడమయింది.

కామినేని శ్రీనివాస్,
ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి

శ్రీ బి. చంగల్‌రాయుడు : అధ్యక్షా, మంత్రిగారు అన్ని విషయాలు చెప్పినందుకు ఆనందపడుతున్నాము, కానీ అసలు విషయం దాచేశారు. అధ్యక్షా, స్విమ్స్‌కు ప్రత్యేకంగా ఒక మెడికల్ కళాశాలను మంజూరు చేసింది గత ప్రభుత్వం. వాళ్ల దాదాపు రూ.100 కోట్లు ఖర్చు పెట్టి ఎయిర్‌పోర్టుకు దగ్గరగా ఒక భవనాన్ని నిర్మించి, ధారాదత్తంగా ప్రైవేటు వారికి ఇచ్చేశారు. మళ్ళీ దానిని తిరిగి తీసుకునేందుకు ఆనాటి ముఖ్యమంత్రిగారు ప్రయత్నించారు. శ్రీ పద్మావతీ మహిళా మెడికల్ కళాశాలతో స్విమ్స్ మెడికల్ కళాశాలను అనుసంధానించారు. శ్రీ పద్మావతీ మెడికల్ కాలేజ్ ఫర్ women అకామడేట్ చేసేందుకు ఇవన్నీ జరిగి ఉండాలి. గతంలోని ఒక ప్రభుత్వం ఈ కళాశాలను ఇస్తే, తరువాత వచ్చిన ప్రభుత్వం వీటిని కాన్సిల్ చేసింది. ప్రస్తుత ప్రభుత్వం ఆ ఆస్తులను తక్షణమే వెనక్కి తీసుకోగలిగితే ఈ సమస్యలన్నీ పరిష్కారమైపోతాయి.

ఇంక మరో పరిష్కారం అవసరం లేదు. ఒక ప్రక్క నీలోఫర్ తరహాలో మెటర్నిటీ ఆసుపత్రిని అభివృద్ధిచేస్తామని వ్రాతపూర్వకంగా ఒక అస్సూరెన్స్ ఇచ్చి ఉన్నారు. కేంద్రప్రభుత్వం ఇచ్చిన డబ్బుతో కట్టిన భవనాన్ని తీసుకుంటామని చెప్పి జీ.వో. నెం. 78కు ఇచ్చారు. దానికి అక్కడ డాక్టర్లు, విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు, ప్రజాసంఘాలు అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించాయి. మంత్రిగారు కూడా ఒకటి రెండు సార్లు వెళ్ళి వాటిని పరిశీలించారు. మంత్రిగారి ఆదేశాల ప్రకారం ముఖ్య కార్యదర్శిగారు కూడా వాటిని పరిశీలించారు. అందరూ కలిసి ఏం చేశారంటే ఇప్పుడు ఈ భవనం పూర్తి అయిన తరవాత ప్రస్తుతం ఉన్న మెటర్నిటీ ఆసుపత్రిని స్విమ్స్‌కి ఇవ్వమని చెప్పారు. SVIMS is Pay Hospital whereas Maternity Hospital is the free service Hospital. కర్ణాటక, తమిళనాడు, రాయలసీమ ప్రాంతాల నుంచి అనేకమంది గర్భిణీలు, ప్రీ ప్రెగ్నెన్సీ, పోస్ట్ ప్రెగ్నెన్సీ, ప్రీ డెలివరీ, పోస్ట్ డెలివరీకి సంబంధించి అనేకమంది మహిళలు వస్తున్నారు. అక్కడ 152 మంది పడకలు మరియు న్యూరోక్లరికల్ క్రింద 20 పడకలు కలిపి మొత్తం 172 పడకలు ఉండగా సుమారు 350 మంది వరకు రోగులు ఉన్నారు. ఓ.పి. బ్లాకులను కూడా హేండోవర్ చేస్తున్నారు. ఓ.పి. అనేది ఆరోజు వచ్చిన పేషంట్లను చూడడం మరియు అడ్మినిస్ట్రేటివ్ పర్పస్, ప్రక్కన రికార్డు సెక్షన్, దానికి, దీనికి సంబంధం ఏమి ఉంది. ఓ.పి. బ్లాకును కూడా మేము మీకు అప్పగించామని అంటున్నారు. నాకు 20 నిమిషాల సమయం ఇవ్వండి.

MR. CHAIRMAN: What clarification you want on the Statement under Rule 70?

శ్రీ బి. చంగల్‌రాయుడు : అధ్యక్షా, ఇంతకుముందు జరిగిన చర్చ కూడా రూల్ 70 క్రిందనే కదా? ఆ రూల్ 70కి, ఈ రూల్ 70కి ఏమైనా తేడా ఉందా?

మిస్టర్ ఛైర్మన్: చాలా ఉంది. House wanted it to be discussed by all the Members. I took consent of the House before proceeding to next man.

శ్రీ బి. చంగల్‌రాయుడు : అధ్యక్షా, రూల్ 70 క్రింద మంచి సబ్జెక్ట్‌ను అనుమతించారు. చర్చ జరిగింది. దానిని నేను తప్పు పట్టడం లేదు. ఈ విషయంలో నాది ఒకటే ప్రశ్న. మెటర్నిటి ఆసుపత్రిని నీలోఫర్ ఆసుపత్రి మాదిరిగా అభివృద్ధి చేయాలంటే ఇప్పుడు కేటాయించినటువంటి ప్రాంగణం సరిపోదు. ప్రస్తుత హాస్పిటల్ తీసి స్విమ్స్‌కి ఇద్దామని అనుకుంటే క్రొత్తది మెటర్నిటీకి ఇస్తామని అనుకుంటే పొరపాటు జరిగినట్లే. తిరుపతిలో మెటర్నిటి ఆసుపత్రి మొత్తం ప్రభుత్వ భూమిలోనే నిర్మించారు. అది కూడా స్విమ్స్‌కి 500మీటర్ల దూరంలోనే ఉంది. పాత మెటర్నిటి ఆసుపత్రిని స్విమ్స్‌కి ఈ పర్పస్‌కి మీరు ఇచ్చేదుంటే మాకు అభ్యంతరం ఏమీ లేదు. ఇప్పుడు ప్రస్తుతం ఉన్నటువంటి మెటర్నిటి ఆసుపత్రిని కొత్తగా నిర్మించినటువంటి భవనాల ప్రాంగణంలోకి వేరేవాళ్ల పేయింగ్ ఆసుపత్రిగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయకూడదు సార్. ఇక్కడ రెండు, మూడు మాటలు చెప్పారు, అవి మీదృష్టికి తీసుకువచ్చి, నేను శెలవు తీసుకుంటాను. "Based on the above complaint, the Advisor to Governor of Andhra Pradesh himself visited the SVIMS and other facilities in Tirupathi...." అధ్యక్షా, నాకు జ్వరం వస్తే, ఇంకొకరికి ఇంజెక్షన్ వేసినట్టు ఉంది. జ్వరం వచ్చిన వారి దగ్గరకు వెళ్లాలా? మెటర్నిటి ఆసుపత్రికి వెళ్లాలా? తీసుకున్న వారి స్విమ్స్ దగ్గరకు పోయి, ఇది భేష్ మీకే ఉండాలని అంటే, ఎలా? On the basis of Governor's advice, the Advisor to Governor of Andhra Pradesh himself visited the SVIMS. బాధితులు ఎవరు? ఎవరు నష్టపోతున్నారు? అధ్యక్షా, ఈమధ్య ముఖ్య కార్యదర్శిగారు నాతో మాట్లాడారు. ఇవన్నీ పూర్తయ్యేంతవరకు దయచేసి దాని జోలికి పోవద్దు. శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒకే ప్రాంగణంలో అన్ని ఆసుపత్రులు ఉండాలని తీసుకువచ్చినట్లు ఉంది. గడచిన ఈ పదేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వారు తెచ్చింది కాదు

ఇది. గతంలో శ్రీ నారా చంద్రబాబుగారు తీసుకువచ్చినటువంటి పాలసీని ఇదే. ప్రభుత్వంవారు డీవియేట్ చేస్తానంటే ఎలా? నూటికి నూరు పాళ్లు ఆ ప్రాంగణంలోకి మెటర్నిటీవారు తప్ప వేరే వారు ఎవరు ఉండకూడదు. ప్రీ ప్రెగ్నెన్సీ, పోస్టు ప్రెగ్నెన్సీ – ప్రీ డెలివరీ, పోస్టు డెలివరీ మాత్రమే ఉండాలి. అన్నీ తీసుకువచ్చేందుకు ఈ ప్రాంగణాన్ని on par with Niloufer Hospital అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. కేంద్ర ప్రభుత్వం నుండి దీనికి ప్రత్యేకమైన నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయాలి. దయ ఉంచి దీని నుంచి అంగుళం ముక్క కూడా బయటకు పోయేందుకు వీలు లేకుండా, వేరే వారు వేలు పెట్టేందుకు వీలు లేకుండా ఆదేశాలు ఇవ్వాలి. ఈ హౌజ్‌కి అలాంటి హామీనిస్తారని నేను కోరుకుంటున్నాను. ఇంత పెద్ద ఆసుపత్రిలో ఏమాత్రం వేలు పెట్టినా కూడా మానవతా విలువలకు ఇబ్బంది కలుగుతుందని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

మ. 01.20

అధ్యక్షా, మీ ద్వారా ఇంకొక విషయాన్ని కూడా మనవి చేయదలుచుకున్నాను. Center of Excellence in pre-natal care అనేది మహిళా మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఉంది. ఒకటేమంటే దీనికి సంబంధించిన స్థలాన్ని మీరు ప్రైవేటు వాళ్లకి దారాదత్తం చేసినటువంటి పరిస్థితి ఉంది. మీరంటే మీరు కాదు. మా ప్రభుత్వం దారాదత్తం చేసినటువంటి స్థలాన్ని మీరు తిరిగి తీసుకోండి. అక్కడే ఆసుపత్రిని డెవలప్ చేయడానికి మంచి సైటుంది. ఎయిర్‌పోర్టు కూడా దానికి పక్కనే ఉంది. ఆల్‌రెడీ కొద్దిగా ఎఫర్ట్స్ కూడా చేసియున్నారు. దానికి మీరు ఇంజెక్షన్ వేయండి. జబ్బు లేని వాళ్లకు ఎందుకు ఇంజెక్షన్ వేస్తారు? దానికి ఇంజెక్షన్ వేసి, ఇమ్మీడియట్‌గా ఆ స్థలాన్ని లాక్కోవాలని కోరుకుంటున్నాను.

శ్రీ వై. శ్రీనివాసులు రెడ్డిః అధ్యక్షా, ఈ జీఓ నెం.78 ని రద్దు చెయ్యాలని దాదాపుగా ఆగస్టు 1వ తారీఖు ముందు నుండి తిరుపతిలో ప్రభుత్వ వైద్యులు, జూనియర్ డాక్టర్లు ఉద్యమం ప్రారంభించారు. ఈ ఉద్యమంలో ఉన్న న్యాయాన్యాయాలను, ధర్మాధర్మాలను రెండూ కూడా విశ్లేషిస్తూ చెబుతున్నాను. ఇటు స్విమ్స్ గానీ, అటు మెటర్నిటీ హాస్పిటల్ గానీ రెండూ కూడా చక్కటి సర్వీస్ చేస్తున్నాయి. ఇటువంటి వైద్య సంస్థల మధ్య వస్తున్న వివాదాన్ని మేం కూడా పరిశీలించాము. న్యాయపరంగా ఈ మెటర్నిటీ హాస్పిటల్స్ చేస్తున్న సర్వీసులు చూస్తే, This is not only confine to Rayalaseema Region, but also PSR Nellore and Prakasam Districts of Andhra Pradesh as well as the neighboring Tamil Nadu and Karnataka States. ఇలా అన్ని ప్రాంతాల నుండి పేషెంట్లు వస్తూ, అనేక సందర్భాల్లో ఒక్క బెడ్డు మీదే ముగ్గురు మాతృమూర్తులు వుండే పరిస్థితుల్లో, దాన్ని 300 పడకల ఆసుపత్రిగా మార్పు చేయడం జరిగింది. ఇందుకు గాను తి.తి.దే. వారు రూ.110 కోట్లు మంజూరు చేయడం, ఎయిరిండియా వారు కూడా రూ.2 కోట్లు పైన మంజూరు చేయడం, నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ వారు కూడా రూ.77 కోట్ల మంజూరు చేయడం జరిగింది. అటు తరువాత టిటిడి వారు, ఎయిరిండియా వారు వారిస్తామన్న నిధులను రద్దు చేసుకోవడం జరిగింది. ఆ క్రమంలోఉన్న నిధులతోనే మీరు బిల్డింగ్స్ చాలా చక్కగా కట్టారు. కేంద్ర మంత్రి గారు వాటిని ప్రారంభించారు. కానీ, అటు తరువాత ఈ సంవత్సరం మే మాసంలో జీ.ఓ. నెం.78 ద్వారా నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ వారు మంజూరు చేసిన నిధులతో కట్టబడి, రీఓపెన్ అయిన ఆ మెటర్నిటీ హాస్పిటల్‌ని స్విమ్స్‌కు కేటాయించడాన్ని తిరుపతి పట్టణ వాసులు కానివ్వండి, అన్ని రాజకీయ పార్టీలు కానివ్వండి, అన్ని ప్రజాసంఘాలు కూడా అది ఎంత మాత్రం సరైంది కాదని నిర్ణయించడం జరిగింది. రెండవది, ఇప్పుడు మీరు ఈ ఓల్డ్ బిల్డింగ్‌ని స్విమ్స్‌కు కేటాయించడమనేది సహేతుకం కాదు. ఎందుకంటే ఆ కాంపౌండ్‌ని, ఈ కాంపౌండ్‌ని డివైడ్ చేస్తూ

ఒక కాంపౌండ్ వాల్ కూడా వాటి మధ్య ఉంది. ఓల్డ్ బిల్డింగ్‌ని మీరు గైనకాలజీ విభాగానికి కేటాయించండి. ఆ విధంగా చేసి, ఒక ప్రత్యేక విభాగంగా ఆ పాత భవనం కూడా మెటర్నిటీ హాస్పిటల్‌కే ఉండాలని, ఆ మెటర్నిటీ హాస్పిటల్‌లో ఉన్న కొరతల్ని కూడా మీరు తీర్చాలని కోరుతున్నాను. స్విమ్స్‌ని కూడా ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా డెవలప్ చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఈ జీ.ఓ.నెం.78ని పూర్తి స్థాయిలో రద్దు చేసే జీఓ కూడా మాకు కావాలి. కేవలం మాటలతో అయ్యేది కాదని చెబుతూ, పాత భవనాలు కూడా మెటర్నిటీ హాస్పిటల్‌కే ఖచ్చితంగా ఉండాలనేది మా వైపు నుండి ప్రభుత్వానికి మేం చేస్తున్న విజ్ఞప్తి.

డా. కామినేని శ్రీనివాస్ః అధ్యక్షా, నేను గౌరవ సభ్యులకు మనవి చేసేదేమంటే – చెంగల్ రాయుడు గారు చెప్పినట్టు రేణిగుంట దగ్గర ఉన్న స్థలాన్ని పూర్వం కంచి కామకోటి పీఠాధిపతి గారికివ్వడం జరిగింది. వాళ్లు ఆ ల్యాండ్‌ని డెవలప్ చేస్తారని భావిస్తే, ఆ బోర్డులో సంబంధం లేని వ్యక్తులు ఎంటరై దాన్ని కమర్షియల్‌గా తయారు చేయాలని భావించినప్పుడు, ప్రభుత్వం ఆ కేటాయింపులు రద్దు చేసింది. ఆ స్థలం మీద వాళ్లు బ్యాంకులో రూ.95 కోట్లు అప్పు తీసుకుని, రూ.60 కోట్లు ఖర్చుపెట్టారు. అంతే తప్ప, ప్రభుత్వమేమీ ఖర్చుపెట్టలేదు. అక్కడ ఇప్పటికే ఫెసిలిటీలున్నాయి కాబట్టి, దాని మీద ఏం చేయాలన్నప్పుడు, వాళ్లు కోర్టును ఆశ్రయించి, మాకే కావాలని వాళ్లన్నారు, ప్రభుత్వం కూడా కోర్టులో పోరాడుతోంది. అందువల్ల త్వరలో అందరితో కూర్చుని ఒక నిర్ణయం చేద్దాము. అలా చేయడం ద్వారా, అక్కడున్న ప్రజలకు ఉపయోగపడేలా దాన్ని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చేయొచ్చు. దానిపై ఇదివరకే కొంత ఖర్చుపెట్టారు. ప్రభుత్వంలో ఉన్న వాళ్లతోబాటు, ఒక అఖిల పక్ష సమావేశం కూడా ఏర్పాటు చేసి మాట్లాడుకుని, ఏం చేయాలో ఆలోచిద్దాము.

శ్రీ బి. చెంగల్ రాయుడుః ఆ సైటు ఎవరిది అధ్యక్షా? ఆ సైటుని స్విమ్స్ బ్యాంకులో లోను తీసుకుని కొనుగోలు చేసింది.

డా.కామినేని శ్రీనివాస్ః ఆ విషయాన్ని నేను కాదనడం లేదు. అదే చెబుతున్నాను. అదిప్పుడు కోర్టులో ఉంది. ఆ స్థలంలో వాళ్లు డబ్బులు తీసుకువచ్చి అక్కడ ఖర్చుపెట్టారు. అందుకని ఇప్పుడు ఏం చేయాలనేది కోర్టులోవేశారు. వాళ్లను కూడా పిలిపించి ఏం చేయాలనేది మాట్లాడి త్వరలోనే తప్పకుండా ఒక నిర్ణయం తీసుకుందాము. ఇకపోతే, ఒక మెటర్నిటీ హాస్పిటల్ ఓల్డ్ హాస్పిటల్ నుండి కొత్త హాస్పిటల్‌కు మారుస్తున్నారు. అక్కడ బెడ్ స్ట్రెంగ్త్ చాలక చాలా ఇబ్బందిగా ఉంది. 200 బెడ్లు ఉన్నాయి. ఇంకా 100 బెడ్లు పెంచాల్సిన అవసరముంది. ఇవి గాక, నేషనల్ హెల్త్ రూరల్ మిషన్ ప్రోగ్రాంలో నిధులు తీసుకొచ్చి, ఇంకొక బిల్డింగ్ కట్టారు. దీనికి అప్పటి ప్రభుత్వమేమందంటే, మామూలుగా అన్ని రొటీన్ డెలివరీలు కాకుండా, హైదరాబాదులోని నీలోఫర్‌లాగా ఒక స్పెషలైజ్డ్ ప్రీనాటల్ విభాగాన్ని ఇక్కడ అభివృద్ధి చేయాలంటే, స్పెషలిస్టుల కేర్ అవసరం కాబట్టి, దాన్ని స్విమ్స్‌లో పెడదామనే ఉద్దేశంతో ఈ 78 జీఓనిచ్చారు. దాని మీద అక్కడ స్టూడెంట్స్, ప్రొఫెసర్లు, రాజకీయ పార్టీల వారందరూ ఆందోళన చేస్తున్నప్పుడు, మొన్ననే వాళ్లందర్నీ పిలిపించి మాట్లాడటం జరిగింది. వాళ్లంతా కలిసి ఏకగ్రీవంగా ఒక విషయం అడిగారు. మాకు కెపాసిటి పెంచాలి అన్నారు. మేం కూడా పెంచుతామన్నాము. అలా అంటే, వాళ్లు కాదు, ఈ బిల్డింగ్ మా విసినిటీలో ఉంది. కావాలంటే, మీరు ఆ బిల్డింగ్ ఇచ్చేయండి అన్నారు. ఇప్పుడు కొత్తగా కట్టబోయే బిల్డింగ్ రుయా ఆసుపత్రికి అంటే మెటర్నిటీ ఆసుపత్రికి పక్కనుంది. దీన్ని మాకు ఉంచేసి పాత బిల్డింగ్‌ని వాళ్లకిచ్చేయండి, అక్కడ తక్కువ స్ట్రెంగ్త్ ఉందన్నారు. దాన్ని మీరు కావాలంటే చైల్డ్ కేర్‌కు సంబంధించి ప్రీ నాటల్ బిల్డింగ్‌గా డెవలప్ చేయండని అన్నారు.

గౌరవ సభ్యులకు నేను చెప్పేదేమంటే- అన్ని ఆసుపత్రుల్లో బెడ్ స్ట్రెంగ్త్ చాలడం లేదు. ఎందుకంటే, అది చాలా లాంగ్ ప్రాసెస్. ఎక్కువ మంది అక్కడకి వస్తున్నారు. ఇవాళ తిరుపతిలో కూడా అదే పరిస్థితి ఉంది. కానీ, రొటీన్ దానికి కాదు. ఇప్పుడు వాళ్లడిగేది కెపాసిటి పెంచి కొత్తగా హాస్పిటల్‌ని వాళ్లకిస్తే, అది 300 బెడ్ల హాస్పిటల్. అది వాళ్లకిచ్చే దాకా దీన్ని కదల్చలేము. అది వాళ్లకి హ్యాండోవర్ చేసిన తరువాత, ఓల్డ్ మెటర్నిటీ హాస్పిటల్ వీళ్ల విసినిటీకి దగ్గర్లో ఉంది. దాన్ని వాళ్లకిచ్చేయమని వాళ్లే ఒప్పుకున్నారు. దాన్ని మనం స్పెషాలిటీ సెంటరుగా డెవలప్ చేద్దాము. నేను అనేదేమంటే- రాష్ట్రంలో ప్రతి ఆసుపత్రిలో డెలివరీ కేసులుంటాయి. దానికి ఇంపార్టెన్స్ ఉంది. అన్ని చోట్లా బెడ్ల సంఖ్యను పెంచాల్సిన అవసరముంది. కానీ, ఒక ఛైల్డ్ హెల్త్ కేర్‌కు సంబంధించి స్పెషాలిటీ కేర్ అవసరం. ఇది రాయలసీమలో రిఫరల్ హాస్పటల్‌గా ఉండాలనేది మా ఉద్దేశం. ఎక్కడైనా చిన్నపిల్లల సమస్యలు వస్తాయి. అంటే నియోనాటల్ విభాగంలో నెలలు/రోజులు నిండకుండా పిల్లలు పుడుతుంటారు. అట్లాంటి ఆసుపత్రిగా సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ క్రింద దాన్ని డెవలప్ చేస్తామనంటే, మీరు వద్దు అనకండీ. దయచేసి, ఇక్కడున్న మిమ్మల్నందర్నీ కోరుతున్నాను. పద్మావతి అమ్మవారు, వెంకటేశ్వర స్వామి భార్యాభర్తలు. వారు ఒకటే క్యాంపస్‌లో ఉన్నారు. ఆ విషయంలో మనం విభేదాలు పెట్టొద్దు.

శ్రీ బి. చెంగల్ రాయుడుః సార్, వెంకటేశ్వర స్వామి కొండమీద ఉన్నారు. పద్మావతి అమ్మవారు అలివేలు మంగాపురంలో ఉన్నారు. మరి వాళ్లిద్దర్నీ కలిపేయండి సార్. బాగుంటుంది.

డా. కామినేని శ్రీనివాస్ః అంటే అధ్యక్షా, అక్కడ ఎవరైతే స్టూడెంట్‌లు, డాక్టర్లు ఆందోళన చేస్తున్నారో, వాళ్లంతా వచ్చి, నేను చెప్పిన దానికి చప్పట్లు కొట్టి, మర్నాడు వచ్చి నేను, పత్తిపాటి పుల్లారావు గారు 'పొలం పిలుస్తోంది' కార్యక్రమ ప్రారంభానికి వెళితే, అక్కడ విద్యార్థులు, ప్రొఫెసర్లు వచ్చి మాకు పూలమాల వేసి సంతోషం వెలిబుచ్చారు. అలాంటిది మన మెందుకండీ జోక్యం చేసుకోవాలి! దయచేసి, నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. అక్కడొక సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ క్రియేట్ చేద్దాం. అది కూడా పాత ఆసుపత్రిలోనే. కొత్తది ఇప్పుడు తీసుకోవడం లేదు. కొత్తది వాళ్లకు హ్యాండోవర్ చేసిన తరువాత, పాతది మనం తీసుకుని దాన్ని డెవలప్ చేద్దాము.

MR.CHAIRMAN: Now, the House is adjourned to meet again tomorrow at 10.00 a.m.

(Then, the House adjourned at 01.28 p.m. to meet again at 10.00 a.m. on Tuesday, the 2nd September, 2014.)

***